ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 212, పేజీలు : 10+4 వెల : 6.50

ఫ్యాక్టరీలో విషవాయువులు: ఐదుగురి మృతి

కర్ణాటకలో 'గృహలక్ష్మి' అమలు

5లో

# బ్లూమూన్.. సూపర్ మూన్



## ఆకాశంలో మరో అద్భుతం
## ఒకేరోజు కనిపించిన అపురూప దృశ్యం
## మళ్లీ పద్నాలుగేళ్ల తరువాతే..

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఇప్పటి వరకు సూపర్ మూన్, బ్లడ్ మూన్, స్ట్రాబెరీ మూన్‌ల పేరిట నిండు పౌర్ణమి రోజున చంద్రుడు భిన్నంగా కనిపించడం గత ఏడాది పలుమార్లు చూశాం. కానీ బుధవారం నాటి అధిక శ్రావణమాస పౌర్ణమి రోజున బ్లూ మూన్‌తో పాటు సూపర్ బ్లూ మూన్ రూపంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా, పెద్దదిగా కనువిందు చేశాడు. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చేసింది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీపమానంగా వెలుగులు చిమ్ముతూ కానవచ్చాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు, కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాతం పెద్ద దిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. ఈ నెలలో రెండు పౌర్ణమిలు వచ్చాయి. మొదటిది ఆగస్టు ఒకటవ తేదీన రాగా రెండవది బుధవారం నాడు సంభవించింది. భారత కాలమానం ప్రకారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో బ్లూమూన్ తేజోమయంగా కనిపించింది. ఇది గురువారం ఉదయం వరకు కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా బధవారం నాటి బ్లూ మూన్ దీనికి భిన్నంగా దాదాపు పది గంటల పాటు వుండడం విశేషం. ఇంత ఎక్కువ ≫2


రక్షాబంధన్ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న ఓ చిన్నారి



## రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ
### ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నవరత్నాలు-పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా ఇప్పటికే 5 లక్షలఇళ్ల నిర్మాణం పూర్తయినట్టు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాలపై స్పందించారు. ఈ మేరకు అనతి కాలంలోనే గొప్ప లక్ష్యాన్ని చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. మరోవైపు పేదల ఇళ్ళ నిర్మాణం ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన టిడిపికి అతి కొద్ది సమయంలోనే సాధించిన ఈ పురోగతి పెద్దగుణపాఠం అవుతుందన్నారు.

**జగన్ పాలనలో 207 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు:** జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని, నెలకు రూ.3.300 కోట్లు జీతాల కోసం ఖర్చు చేస్తున్నారని ≫2

## లక్షిత కుటుంబానికి మరో 15 లక్షలివ్వండి
### ఇనుపకంచెపై టిటిడి, ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నడక మార్గంలో చిరుత దాడిలో ఇటీవల మృతి చెందిన లక్షిత కుటుంబానికి మరో రూ.15లక్షలు అదనంగా ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తిరుపతి నడక దారిలో ఆరేళ్ళ బాలిక లక్షిత చిరుతదాడిలో మృతి చెందింది. అంతకు కొద్ది రోజుల ముందు ఒక బాలున్ని గాయపర్చింది. తరచు చిరుతలు నడక దారిలో ప్రత్యక్షమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల నడక మార్గంలో ఇనుప కంచెను నిర్మించే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదేశించాలని తద్వారా భక్తులకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. చిరుత దాడిలో మృతి చెందిన లక్షిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించే విధంగా ఆదేశించాలని పిటిషనర్ కోరారు. కంచె నిర్మాణం చేయడం వలన భక్తులకు చిరుతల నుంచి రక్షణ లభిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. బుధవారం ఈ కేసును విచారించిన హైకోర్టు టిటిడి. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంలో టిటిడి లక్షిత కుటుంబానికి ఇప్పటికే రూ.15లక్షలు నష్ట పరిహారం చెల్లించిందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు వివరించారు. అయినప్పటికి మరో రూ.15 లక్షలు చెల్లించే విషయంలో ఆలోచించాలని హైకోర్టు ప్రభుత్వానికి(అటవీశాఖ) సూచించింది. చిరుత దాడిలో లక్షిత మరణించిన నేపథ్యంలో ఇప్పటి వరకునడకదారి పక్కగావున్నఅటవీ ప్రాంతంలో అధికారులు మూడుచిరుతలను పట్టుకున్నారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

## • రాష్ట్రమంతటా అందుబాటులోకి చిరుధాన్యాల శుద్ధి కేంద్రాలు • ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజి • ధర స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకుంటాం: సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలు ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగు దారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు. కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరికరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్, సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు. ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మనలక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల



గదుల నిర్మాణం, ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు, మార్కెటింగ్, గిటుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే ≫2

## మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం
### -సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల సంక్షేమమే లక్ష్యంగా, వారి రక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని, ఇందుకు ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెమ్మలందరికీ ఆయన ట్వీటరు వేదిక, సీఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ద్వారా రాఖీ పౌర్ణమి శుభాభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. తన పట్ల వారు చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడినని అన్నారు. రక్షాబంధన్ మన సంప్రదాయంలోని అత్యున్నత సంస్కారానికి నిదర్శనమన్నారు. మనిషికిమనిషి మధ్య పరస్పర సోదరభావం ఎంతో ఆనందమన్నారు. ప్రధానంగా రక్షాబందన్ అన్నచెల్లుళ్ళు, అక్కదమ్ముళ్ల నడుమ ఉన్న ఆప్యాతలకు ప్రతీక అన్నారు. రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు, మహిళల సంక్షేమమ లక్ష్యంగా, వారి రక్షణే కీలకంగా పాలన సాగిస్తున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటానని మాట ఇస్తున్నట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వ దిశ, అభయ్‌లతో ≫2

# ముందుచూపుతోనే 'మహాశక్తి'


బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబుకు రాఖీ కడుతున్న తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

## ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చడమే ధ్యేయం
## 'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు
## 'ఆడబిడ్డ నిధి' కింద ఒక్కో మహిళకు నెలకు రూ.1500
## రాఖీపౌర్ణమి వేడుకలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ సంస్కృతి చాలా విశిష్టమైందని, ఉన్నతమైందని ఇంతమంది మధ్య రాఖీ పండుగ జరుపుకోవటం తనకుదక్కిన అదృష్టంగా భావిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో చంద్రబాబుకు తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాఖీ కట్టారు. ఈసందర్భంగా చంద్రబాబు రాష్ట్ర ప్రజానీకానికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. పిల్లల కోసమే బ్రతికే ప్రజలు మన భారతీయులు అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల గురించి వారి భవిష్యత్ గురించి ఆలోచిస్తారని అన్నారు. తల్లి భోజనం చేయకపోయినా పిల్లలకు ముందు పెట్టాలని భావిస్తారని చెప్పారు.. అందుకే నేడు అమెరికాలో కూడ మన సంస్కృతిని ఇపుడు అంతా మెచ్చుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన 'మహాశక్తి' అనేది దూర ≫2



## సెప్టెంబర్ 18నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు
### 18న పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం జగన్
### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వతేదీ నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరగనుండగా 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఐదవరోజురాత్రి ఏడుకొండలవాడికి జరిగే గరుడవాహనసేవకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబర్ 18నే తిరుమలకు విచ్చేస్తున్నారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో దేవదేవునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అర్చామూర్తిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల దేవునికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులు పాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం.

సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేస్తారు. ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనా ≫2

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్



## వారం రోజుల 'ప్రజ్ఞాన్' విజయ యాత్ర
## ఇక మిగిలింది ఏడురోజులే!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత ప్రపంచ రికార్డుకు కారణమైన చంద్రయాన్-3 పరిశోధనలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇప్పటికే కొన్ని కీలక పరిశోధనలు చేశాయి. తాజాగా తనను మోసుకెళ్లిన విక్రమ్ ల్యాండర్ ఫొటోను ప్రజ్ఞాన్ రోవర్ తీసి భూకేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్తలకు చేర్చింది. బుధవారం ఉదయం 7.35 గంటలకు రోవర్‌లోని నావిగేషన్ కెమెరా ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. రోవర్‌లోని కెమెరాలను బెంగళూరులో ఉన్న ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ ల్యాబ్‌లో తయారు చేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. రోవర్‌లోని ఈ కెమెరాలు ఇప్పటికే అక్కడి గోతులను గుర్తించి ప్రజ్ఞాన్ రోవర్‌కు ≫2

## సిఎం జగన్ విదేశ పర్యటనపై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని కోరుతూ సిబిఐ కోర్టులో సిఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిసాయి. సెప్టెంబర్2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 28వ తేదిన సిబిఐ కోర్టులో సిఎం జగన్ పిటిషన్ వేసారు. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేసేందుకు గత విచారణలో సిబిఐ సమయం కోరింది. దీంతో జగన్ పిటిషన్ విచారణను నేటికి వాయిదా వేసింది. ఇవాళ వాదనలను సిబిఐ కోర్టుకు విన్పించింది. జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును కోరింది. వాదనలు విన్న సిబిఐ కోర్టు ధర్మాసనం ఈ కేసులో సిఎం జగన్ పర్యటనకు అనుమతిపై నిర్ణయాన్ని ఈ నెల 31కి వాయిదా వేసింది. ఇదే సందర్భంలో యూనివర్శిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే,.యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిబిఐ కోర్టులో వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి పిటిషన్ వేసారు, ఈ కేసు విచారణను సిబిఐ కోర్టు రేపటికి వాయిదా వేసింది.



బుధవారం న్యూఢిల్లీలో రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# మోడీ నాయకత్వంపై భిన్నస్వరాలు

## భారత్‌పట్ల 46% సానుకూల స్పందన

## అమెరికా 'ప్యూ' సెంటర్ సర్వే నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 30:** భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్ననేపథ్యంలోప్రధాని మోడీ నాయకత్వంపై 23 దేశాలప్రజలనుంచి సేకరించిన అభిప్రాయాలతో సర్వేనిర్వహించిన అమెరికా సంస్థ వెల్లడించిన అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వస్తే ప్రధానిమోడీపై భిన్నస్వరాలు వినిపించాయి. అమెరికా మేధోమధన సంస్థ ప్యూ నిర్వహించిన సర్వేలో మోడీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనావేసారు. ఫిబ్రవరి నుంచి మే నెలమధ్య జరిగినీసర్వేలో పలు ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడి అయ్యాయి. 23 దేశాలవారు ఈసర్వేలో పాల్గొన్నారు. సర్వేలోపాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వ్యక్తంచేసారు. మరో 34 శాతం మంది తమకు భారత్‌పై ప్రతికూల అభిప్రాయం ఉందన్నారు. ఇక తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్నప్రధాని మోడీపై 12 దేశాల్లోనిప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తమకు మోడీ నాయకత్వంపై నమ్మకం ఉందని 37శాతం మంది పేర్కొంటే 40శాతం మంది మాత్రం పెదవివిరిచారు. ఈ సర్వేలోఇజ్రాయిల్ దేశవస్తులు అత్యధికంగా భారత్‌పట్ల సానుకూలంగా స్పందించారు. ఆదేశంలోని 71శాతం మంది మనదేశంపై అనుకూలంగా ఉన్నారు.

ఇక కెన్యా, నైజీరియా, బ్రిటన్‌దేశాల్లోని ప్రతి పదిమందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉంది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం భారత్‌పరంగా కొంత విమర్శనాత్మక వైఖరితో ఉన్నారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగంమంది పేర్కొన్నారు. నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాల్లోకూడా భారత్‌పై వ్యతిరేకత వచ్చింది. మోడీ నాయకత్వంపైనా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లోప్రజలు మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తంచేసారు. కెన్యాలో మోడీ అనుకూలురు ఏకంగా 60శాతం మంది ఉన్నారు. మరోవైపు మెక్సికో,బ్రెజిల్ దేశాల్లో సగం మందిమోడీ నాయకత్వంపై పెదవి విరిచారు.అర్జెంటీనా,దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా,అమెరికాలోకూడా మోడీ నాయకత్వంపై ఒక మోస్తరుగా విశ్వాసలేమిని వ్యక్తంచేసారు. ఐరోపా దేశాల్లో భారత్‌పై వ్యతిరేకత పెరిగింది. ఈ సర్వేలో పాల్గొన్న ఐదు ఐరోపా దేశాల్లోనూ పది పర్సంటేజి పాయింట్లమేర భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం తగ్గింది. ఫ్రాన్స్‌లో అత్యల్పంగా 39శాతం మందే ఇండియాపై సానుకూల వైఖరితో ఉన్నారు. 2008నాటి సర్వేలోఫ్రాన్స్ దేశస్తుల్లో 70శాతంమంది భారత్‌కు అనుకూలంగా ఉన్నట్లుసర్వే గుర్తుచేసింది. అమెరికా మేధోమధన సంస్థ ప్యూరీసెర్చి సెంటర్‌నిర్వహించిన ఈసర్వేలోమొత్తం 24 దేశాలలోని 30,861 మంది పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తంచేసారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ౖరైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించిఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.కష్టమోస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

లపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకార భూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు,తిరిగి అక్టోబర్ 14 నుండి 23వతేదీ వరకు కన్నుల పండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చక స్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్స వాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజా రోహణం, ధ్వజావరోహణం ఉండవు. సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26వతేదీ చక్రస్నానం, ధ్వజావరో హణం ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి నూతన పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారధ్యంలో దేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

## డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో మరికొందరు పోలీసుల దోస్తీ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సైబరాబాద్ సైబర్ క్రైం ఎస్ఐగా వున్న రాజేంద్ర నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ నుంచి 1.750 గ్రాముల మాదకద్రవ్యాన్ని కాజేసి దా నిని బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు యత్నించి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు పట్టుబడడం సంచలనం రేపడం తెలిసిందే. రాజేంద్ర తరహా లో మరికొందరు పోలీసు అధికారులు డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో దోస్తీ చేస్తూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారికి సహకరిస్తూ దండిగా సంపాదిస్తున్నారని టి.నాబ్ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై టి.నాబ్ అధికారులు భిన్న కోణాల్లో విచారించసాగారు. దీంతో పాటు మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ ఎస్ఐ రాజేంద్ర బృంద ంలో వున్న కానిస్టేబుళ్ల వ్యవహారశైలిపైనా టి.నాబ్ అధికారులు ఆరా తీయసాగారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎస్ఐ రాజేంద్ర బృందంలో ఒకరిద్దరు జవాన్లకు డ్రగ్స్ స్మగ్లర్లతో సంబంధాలున్నాయని టి.నాబ్ అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సెల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించసాగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందాలు ఈనాటిది కాదు. రెండు దశాబ్దాలుగా మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు హైదరాబాద్‌లో జరుగుతుండడం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది విదేశీ, స్వదేశీ నేరగాళ్లు ఇందులో పట్టుబడ్డా మొదటి నుంచి ఈ వ్యాపరంలో రింగ్ లీడర్లుగా, కింగ్ పిన్‌లుగా వుంటున్నది మాత్రం నైజీరియన్లే కావడం గమనార్హం.



సిఎం జగన్‌కు రాఖీ కడుతున్న మంత్రి విడదల రజనీ

# మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

సహా పలు కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.దిశ యాప్ ప్రతి మహిళా డౌన్‌లోడ్ చేసుకునే రీతిలో చర్యలు తీసుకోవాలన్నారు, మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో నిలద్రొక్కుకునేందుకు మనం చేపడుతున్న కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాలన్నారు.తనను తమ ఇంటి బిడ్డగా గుర్తించి ఆదరిస్తున్న ప్రతి అక్కకు చెల్లికి,అమ్మకు.,అవ్వలకు తాను రుణపడి వుంటానన్నారు.ఎటువంటి సమయంలో జగనన్న తమకు తోడుగా ఉంటారనే విశ్వసనీయత వారందరిలో ఉందన్నారు.ఇందుకు అనుగుణంగానే తాను స్పందిస్తానన్నారు.సీఎం జగన్‌కు రాఖీ సందర్భంగా ఆయనకు వివిధ ప్రాంతాల్లో సీఎం జగన్‌కు మహిళా మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టారు.విజయవాడ సీఎం జగన్ జగ్గంపేట వెళు తున్న తరుణంలో ఆయనకు వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ,విజయవాడ మేయర్ భాగ్య లక్ష్మి, జగ్గంపేట వద్ద హోంమంత్రి తానేటి వనితలు రాఖీలు కట్టారు, పలువురు మహిళా నేతలు., ఐఏఎస్ అధికారిణిలు,స్థానిక సంస్థ ప్రతినిధులు సీఎం జగన్‌కు రాఖీలు కట్టారు.మంత్రి ఆర్కే రోజా,మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మలు సీఎం జగన్ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

విజయసాయిరెడ్డి తెలిపారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామనిచెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కేవలం 34వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, జీతాలకోసం నెలకు రూ.1100 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్టు తెలిపారు.

**గ్యాస్ ధర తగ్గింపును స్వాగతిస్తున్న వైఎస్సార్సీపి**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున ఊరట కల్గిస్తుందని పేదల సంక్షేమం కోరుతూ తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్సీ స్వాగతిస్తోందని అన్నారు. సిలిండర్ ధర తగ్గడం ద్వారా మిగిలిన ఆ ధనం వేరే అవసరాలకు వినియోగపడుతుందన్నారు.

**ఆందోళన కలిగించే స్థాయిలో సైబర్‌నేరాలు:**

దేశంలో సైబర్‌నేరాలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతున్నాయని ప్రజలు పెద్దఎత్తున సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. మోసాలకు గురై కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోగొట్టుకుంటున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలతో కలిసి సైబర్ నేరగాళ్లను పట్టుకుని జైల్లో పెట్టాలని అన్నారు. అన్ని సెక్యూరిటీ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలూ కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే సైబర్‌నేరాలను అరికట్టవచ్చన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో సైబర్‌నేరాలు షాక్‌కు గురిచేస్తున్నాయని గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సైబర్ నేరాలు 200 శాతంపైబడి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. 2022 జనవరి 1 నుంచి జూన్ 30 వరకు ఢిల్లీ పోలీసులు 7,500 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుకుంటే అదే ఆరు నెలల కాలానికి ఈ సంవత్సరం ఏకంగా 24,000 ఫిర్యాదుల అందుకున్నారని చెప్పారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 986213
2nd Prize Rs.7000/- 16115
3rd Prize Rs.3500/-
04875 21819 29290 30513 34621
38988 42898 56895 84195 89628
4th Prize Rs.200/-
0188 1577 2373 2625 2810 6746 7625
9035 9357 9772
5th Prize Rs.100/-
0667 1384 1473 1476 2697 4364 6667
7432 8929 9684
6th Prize Rs.50/-
0008 1415 2739 4201 6064 7495 9232
0048 1538 2975 4347 6346 7674 9266
0084 1543 2979 4536 6399 7710 9397
0425 1609 3056 4613 6400 7834 9422
0447 1672 3059 4657 6439 8245 9701
0596 1828 3193 4746 6469 8280 9783
0630 1845 3249 4992 6512 8336 9846
0739 1965 3338 5026 6639 8354 9849
0745 2014 3371 5074 6861 8576 9967
0797 2111 3381 5220 6896 8690 9969
0933 2217 3490 5254 7070 8693
0943 2218 3533 5548 7189 8808
1046 2243 3537 5588 7295 8924
1047 2476 3687 5983 7309 9191
1157 2538 3888 6012 7316 9229

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 629600
2nd Prize Rs.7000/- 87255
3rd Prize Rs.3500/-
04708 07600 10749 18675 31737
41262 60958 85014 87709 95329
4th Prize Rs.200/-
0372 0645 1707 2889 3368 4043 5845
6676 6981 9943
5th Prize Rs.100/-
1179 2451 3633 4548 7095 8018 8410
8435 8765 9394
6th Prize Rs.50/-
0094 1275 2960 5255 6595 7886 9362
0105 1323 3178 5579 6677 7969 9404
0187 1443 3443 5594 6714 8081 9424
0219 1450 3786 5628 6827 8199 9432
0281 1552 3899 5773 6939 8438 9684
0406 1814 3930 5994 6987 8459 9746
0416 1972 3965 6230 7031 8462 9795
0434 2019 4214 6249 7042 8480 9847
0484 2042 4312 6257 7370 8645 9901
0704 2113 4350 6276 7380 8934 9987
0793 2203 4443 6277 7400 8965
0805 2214 4482 6283 7419 9025
0944 2377 4741 6308 7683 9159
1039 2402 4821 6401 7752 9186
1144 2542 5167 6503 7883 9280

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795150
2nd Prize Rs.7000/- 93851
3rd Prize Rs.3500/-
00180 04625 10354 30778 32358
57653 60449 82215 87931 92728
4th Prize Rs.200/-
2623 2825 4753 4878 4968 5297 6028
7171 7985 8205
5th Prize Rs.100/-
1469 1905 2188 2520 2909 3252 6040
6684 7884 9014
6th Prize Rs.50/-
0198 1838 4005 4850 6689 8408 9436
0348 1898 4044 4940 6833 8411 9454
0602 2236 4047 4986 6850 8435 9486
0616 2402 4258 4990 6862 8546 9641
0805 2453 4260 5071 6878 8553 9658
0941 2546 4326 5074 6881 8661 9786
0959 2575 4328 5230 6995 8685 9792
0978 2602 4413 5320 7039 8785 9809
1266 2697 4429 5612 7071 8846 9821
1268 2941 4497 5667 7137 8849 9874
1279 3186 4586 5713 7192 8926
1444 3366 4605 5819 7254 8974
1522 3417 4656 5821 7385 9030
1573 3925 4732 5970 7907 9259
1616 3991 4778 6230 8047 9412

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 779409
2nd Prize Rs.7000/- 48304
3rd Prize Rs.3500/-
07014 42612 43161 46598 49557
61528 64299 66679 77444 95285
4th Prize Rs.200/-
0793 1604 2203 2956 3157 5452 5610
6520 6979 7094
5th Prize Rs.100/-
3155 4031 4630 5112 5133 8347 8568
8640 8668 9270
6th Prize Rs.50/-
0067 1555 3009 4003 4976 6895 8755
0181 1740 3058 4105 5175 7079 8935
0193 1760 3063 4118 5295 7183 9033
0267 1903 3093 4277 5325 7201 9435
0328 2004 3313 4284 5327 7397 9611
0350 2337 3518 4302 5357 7589 9650
0362 2628 3554 4316 5805 7846 9701
0655 2675 3584 4321 6035 7886 9799
0862 2693 3685 4379 6083 8127 9852
1098 2718 3767 4708 6111 8199 9907
1098 2768 3828 4766 6127 8253
1110 2785 3855 4788 6482 8273
1313 2869 3919 4849 6493 8551
1394 2889 3920 4866 6571 8694
1512 3002 3943 4923 6699 8697

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 376817
2nd Prize Rs.7000/- 55625
3rd Prize Rs.3500/-
10122 35857 51583 57318 62495
64202 68976 71897 75834 90593
4th Prize Rs.200/-
2318 4611 5064 5171 6032 6573 8543
9511 9573 9596
5th Prize Rs.100/-
0630 0974 4880 4911 5751 6307 6687
7236 8923 9288
6th Prize Rs.50/-
0022 1672 2823 4294 5923 7204 9101
0087 1774 2875 4361 5943 7544 9325
0244 1877 3138 4484 5999 7790 9327
0339 1905 3278 4644 6037 7868 9378
0380 2028 3395 4764 6192 8243 9492
0407 2139 3461 4788 6251 8257 9612
0694 2292 3560 5038 6609 8264 9639
0778 2327 3734 5045 6717 8507 9689
0819 2330 3907 5397 6735 8524 9798
0838 2374 4046 5404 6835 8555 9902
1139 2512 4096 5532 6847 8645
1348 2563 4127 5628 6925 8754
1423 2595 4172 5721 6958 8867
1434 2616 4198 5757 6971 8896
1652 2680 4230 5812 7022 9067

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 417581
2nd Prize Rs.7000/- 84202
3rd Prize Rs.3500/-
02850 03963 14058 16409 36074
53956 60097 70246 73918 92088
4th Prize Rs.200/-
1274 1837 2423 4256 4422 6736 6854
7280 8451 9115
5th Prize Rs.100/-
1111 3642 4246 4787 4996 6531 7842
8581 9412 9857
6th Prize Rs.50/-
0049 2109 3695 4939 5961 7290 8974
0300 2365 3714 5024 5976 7433 9013
0301 2486 3874 5234 5986 7791 9105
0677 2508 4032 5236 5987 7838 9198
0835 2638 4035 5376 6119 8066 9233
0976 2776 4102 5439 6235 8169 9310
1153 2788 4127 5548 6290 8230 9465
1171 2966 4309 5611 6307 8259 9515
1208 2997 4424 5711 6441 8284 9833
1583 3143 4474 5738 6588 8301 9942
1753 3333 4622 5769 6655 8316
1848 3343 4823 5789 7067 8613
1976 3517 4851 5854 7119 8666
2010 3589 4880 5922 7130 8735
2071 3672 4900 5924 7230 8902

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 311431
2nd Prize Rs.7000/- 14282
3rd Prize Rs.3500/-
01689 15265 21995 48195 52388
59179 77401 80492 87331 97924
4th Prize Rs.200/-
2269 3080 3349 4848 6343 7131 7884
8317 8449 9986
5th Prize Rs.100/-
0500 1278 2332 4395 4765 5301 7296
8254 9642 9885
6th Prize Rs.50/-
0111 1328 2358 3824 5447 6982 8908
0123 1457 2461 3930 5508 7104 9028
0163 1495 2562 4147 5534 7196 9074
0243 1597 2629 4334 5544 7202 9277
0650 1643 2945 4339 5573 7313 9725
0717 1736 3022 4469 5628 7419 9755
0720 1804 3099 4522 5651 7540 9827
0791 1806 3139 4712 5743 7769 9859
0805 1840 3176 4916 5779 7864 9877
0860 1945 3318 4959 5857 8019 9956
0886 2091 3491 4969 6050 8035
1023 2135 3562 5057 6252 8106
1064 2169 3610 5113 6309 8558
1161 2181 3705 5312 6515 8560
1305 2200 3781 5423 6866 8862

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 396212
2nd Prize Rs.7000/- 23765
3rd Prize Rs.3500/-
26786 30907 57172 68643 77733
79637 82470 84391 85082 95358
4th Prize Rs.200/-
1338 2846 3290 3700 4926 6079 6785
7095 7109 9303
5th Prize Rs.100/-
0208 0699 2156 2287 2512 4801 5821
8512 8611 9759
6th Prize Rs.50/-
0006 2031 3548 5049 6272 7304 8795
0255 2051 3655 5076 6350 7355 8833
0294 2052 3689 5131 6361 7518 8953
0337 2165 3692 5143 6381 7555 9115
0445 2222 3890 5267 6481 7614 9240
0681 2425 4027 5341 6646 7840 9357
0705 2477 4109 5404 6724 7851 9601
0820 2491 4240 5716 6749 7901 9696
1032 2554 4326 5723 6792 7961 9858
1360 2711 4382 5872 6870 8306 9949
1450 2742 4462 5943 7057 8402
1472 2896 4557 6126 7177 8407
1574 3087 4586 6145 7210 8539
1651 3110 4708 6203 7231 8659
1767 3157 5038 6265 7248 8758

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 724106
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
06464 14191 20115 20214 37790
44399 49348 58451 60988 62878
4th Prize Rs.200/-
0764 0865 1256 1804 1831 3242 5421
6368 7890 9133
5th Prize Rs.100/-
0595 1002 1771 2313 3230 3795 4334
6980 7779 9010
6th Prize Rs.50/-
0193 2105 3182 4658 6089 6935 9008
0252 2191 3475 4734 6227 7066 9236
0416 2260 3522 4824 6236 7175 9281
0419 2284 3533 4826 6283 7363 9290
0523 2381 3564 4893 6289 7496 9316
0540 2451 3673 4900 6466 7562 9389
0566 2493 3880 5116 6486 7684 9536
0584 2511 3979 5159 6566 7846 9581
0872 2626 4095 5272 6592 7923 9917
1109 2787 4157 5415 6673 8139 9996
1192 2857 4195 5534 6709 8219
1245 2863 4208 5619 6765 8377
1444 2930 4325 5652 6824 8625
2008 3053 4375 5685 6834 8793
2087 3105 4411 5710 6858 8849

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 738438
2nd Prize Rs.7000/- 67509
3rd Prize Rs.3500/-
04431 18252 28978 32554 41145
49174 88799 90252 90644 95100
4th Prize Rs.200/-
2260 3316 3363 4342 6364 6744 7697
7922 8728 8912
5th Prize Rs.100/-
0845 4116 5027 5987 6058 7382 7443
7863 7930 9367
6th Prize Rs.50/-
0029 1368 3030 4326 6401 7528 9190
0045 1397 3082 4425 6404 7568 9391
0343 1469 3119 4514 6435 7856 9431
0530 1521 3359 4520 6556 7881 9446
0544 1576 3435 4757 6688 7889 9503
0604 1598 3469 4862 6725 7993 9622
0621 1627 3475 5008 6909 8290 9749
0702 1630 3516 5251 6969 8388 9859
0729 1708 3688 5253 7069 8401 9923
0857 2416 3778 5390 7074 8547 9955
0981 2443 3800 5863 7087 8590
1035 2511 3899 5934 7281 8630
1269 2595 4134 5941 7293 9007
1315 2820 4139 5967 7363 9033
1323 2859 4213 6282 7373 9053

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 475101
2nd Prize Rs.7000/- 86222
3rd Prize Rs.3500/-
18927 29114 31248 42517 53701
64318 64407 75641 86817 97313
4th Prize Rs.200/-
0690 1323 2386 2737 3181 3364 4621
5976 7073 8648
5th Prize Rs.100/-
0164 3267 3283 3527 6173 6644 7054
9688 9818 9892
6th Prize Rs.50/-
0051 1761 3386 5574 6754 7752 8948
0150 1898 3400 5876 6825 7753 9223
0356 1952 3617 5956 6837 7809 9370
0748 2000 4021 6134 6916 7842 9482
0759 2191 4309 6187 6922 8173 9624
0784 2342 4374 6243 7065 8384 9631
0830 2384 4711 6296 7080 8412 9634
1213 2696 4740 6324 7099 8441 9788
1215 2820 4955 6390 7213 8464 9799
1221 2950 5085 6400 7232 8507 9983
1246 3091 5208 6420 7409 8535
1428 3202 5219 6493 7432 8685
1454 3231 5238 6603 7457 8789
1472 3278 5284 6616 7563 8922
1504 3291 5326 6725 7640 8944

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 241765
2nd Prize Rs.7000/- 52991
3rd Prize Rs.3500/-
17615 28498 39104 39417 52352
74307 85331 85905 96180 96430
4th Prize Rs.200/-
0193 2721 3524 4249 5276 5556 7839
8217 9552 9787
5th Prize Rs.100/-
1298 2255 2466 2983 4549 6708 8423
8843 9532 9706
6th Prize Rs.50/-
0128 2010 3582 4764 6104 7359 9071
0178 2056 3594 4773 6170 7476 9368
0225 2194 3693 4826 6240 7556 9456
0284 2397 3698 4911 6338 7561 9492
0300 2622 3800 5001 6483 7604 9629
0328 2632 3835 5059 6500 7633 9645
0391 2747 3863 5270 6588 7804 9858
0573 2868 3893 5289 6658 7974 9954
0612 3122 3946 5335 6767 8464 9976
0854 3135 4297 5373 6866 8479 9981
0989 3190 4317 5452 6879 8728
1026 3264 4335 5466 7182 8837
1432 3308 4441 5487 7198 8889
1779 3372 4618 5764 7251 8992
1815 3580 4752 6025 7302 9031

# ముందుచూపుతోనే 'మహాశక్తి'

దృష్టితో ఇచ్చిన కార్యక్రమం అని అన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తించి కార్యక్రమాలు తెచ్చేపార్టీ అన్నారు. 1986లోనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కలిస్తూ చట్టం చేశారని గుర్తుచేశారు.. మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ఆడపిల్ల పుడితే బాలికా సంరక్షణ పథకం కింద నాడు పుట్టగానే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు. దీంతో ఆడపిల్లలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రాజకీయాల్లో మహిళల పాత్ర ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల కోసం టిడిపి పోరాడుతోందని తెలిపారు. మహిళ మగవారితో సమానంగా పోటీ పడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 33శాతం రిజర్వేషన్లు పెట్టామని, దీంతో మహిళలు ఎంతో లబ్ధిపొందారన్నారు. వరకట్నం అనే సమస్య పోయిందన్నారు. ఒకప్రభుత్వ పాలసీ ద్వారా ఆడబిడ్డల జీవితాలు మార్చామని, అదే టిడిపి ముందుచూపు అని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్ల విధానం తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వమే అని అన్నారు. మహిళల ఆర్థికస్వాతంత్ర్యం కోసం డ్వాక్రా సంఘాలు పెట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడే బడికి వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చామన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించిన పార్టీ టిడిపి అన్నారు.. దీపం పథకంద్వారా గ్యాస్ కనెక్షన్లు, మహిళల కోసం 10 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామని తెలిపారు. సామూహిక సీమంతాలు పెట్టిన పార్టీ టిడిపి అని, ఒక అన్నగా నాడు సీమంతాలు పెట్టామన్నారు. అదేవిధంగా 'పెళ్లికానుక'ను ఆడబిడ్డకు అందించామన్నారు. తల్లికివందనం పేరిట పిల్లలతో తల్లికాళ్లు కడిగించామని మన సంస్కృతి సంప్రదాయాల కోసం ఇవన్నీ చేశామని చంద్రబాబు తెలిపారు. మహిళలు అందరూ పైకి రావాలని తాము వీటిని నిర్వహించామన్నారు. ఇపుడు మహాశక్తి పథకంలో 'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామన్నారు.. పిల్లల భవిష్యత్, జానాభా నిర్వహణకోసం ఈపథకానికి రూపకల్పన చేసినట్టు తెలిపారు. భూమి, డబ్బు కాదు.. మనిషి అనేవాళ్లు ఆస్తిగా ఉండాలన్నారు. అదే నా ఆలోచన అన్నారు. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో మహిళకు రూ.1500 నెలకు ఇస్తామన్నారు. పి4 విధానంలో పేదల జీవితాలు మార్చవచ్చన్నారు.. నాడు పి3 విధానంతోఅనేక మార్పులు వచ్చాయన్నారు.ఇపుడు ఆ స్ఫూర్తితోనే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ విధానం ప్రకటించామన్నారు. దీంతోపేదల జీవితాల్లో పెనుమార్పులు తీసుకురావచ్చన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించామని, అవసరం అయితే ఇంకోటి అదనంగా ఉచితంగా ఇద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ నిచ్చినట్టు తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం ఇస్తే తాను ఆత్మస్థైర్యం ఇచ్చానన్నారు. దీంతోనే మహిళలు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గట్టిసంకల్పంతో అనుకుంటే ఏదైనా పనిఅవుతుందని, తెలుగుదేశం గెలవాలి అని గట్టి సంకల్పం చేయండని కోరారు. మహిళల జీవితాలు మార్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. తెలుగు ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చటమే నా లక్ష్యమని మీ ఆశీర్వాదం ఇవ్వండని కోరుతూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# సూపర్ మూన్

కాలంపాటు చంద్రుడు బ్లూమూన్‌గా వుండడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25 శాతం సూపర్ మూన్‌లు వుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే బ్లూ మూన్స్‌గా వుంటాయి. ఇందులో ఒకటి లేదా రెండు శాతమే బ్లూ మూన్‌తో పాటు సూపర్ మూన్‌లు వుంటాయి. బుధవారం నాటి బ్లూ మూన్ కం సూపర్ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. బుధవారం నాడు ఆవిష్కృతమైన బ్లూ మూన్ కం సూపర్ మూన్ 14 ఏళ్ల తరువాత అంటే 2037 జనవరి, మార్చి నెలల్లో పౌర్ణమి వేళ మళ్లీ సంభవించనున్నాయి. కాగా బ్లూమూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించినా కొంతమేర నీలంరంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండున్నర సంవత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్లూ మూన్ రోజున సాధారం కంటే చంద్రుడు 14 శాతం పెద్దదిగా 30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తాడని ఇదంతా ఖగోళంలోఏర్పడే మామూలు పరిణామాలేనని వారంటున్నారు.

# ల్యాండర్ ఫోటో తీసిన రోవర్

ప్రమాదాన్ని తప్పించాయి. అంతేకాకుండా అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించి విక్రమ్ ల్యాండర్ ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం పంపించి శభాష్ అనిపించుకుంది. చంద్రయాన్-3 ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టింది. ఆ ప్రాంతంలో కాలుమోపిన తొలి ఉపగ్రహం ఇదే. జూలై 14న శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన ఈ చంద్రయాన్ 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసి చందమామ దక్షిణ ధ్రువాన్ని చేరుకుంది. అనంతరం నాలుగు గంటల వ్యవధిలో ఆరు చక్రాలతో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చి నెమ్మదిగా జాబిల్లి ఉపరితలానికి చేరుకుంది. అటుఇటూ తిరుగుతూ చంద్రుడిపై పరిశోధనలు ప్రారంభించింది. అక్కడి మట్టి స్వభావం, వాతావరణం, ఖనిజాలు వంటి విలువైన సమాచారాన్ని వెంటవెంటనే శాస్త్రవేత్తలకు అందించింది. ఇదిలావుంటే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి అప్పుడే వారంరోజులు పూర్తయింది. ఇందుకుగాను మరో వారంరోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన రోజుల్లో విక్రమ్, ప్రజ్ఞాన్‌లు కలిసి మరింత పరిశోధనలు చేస్తారన్నది ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా మారింది. వారంరోజుల తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై సూర్య కిరణాలు ప్రసరించే అవకాశం లేదు. అప్పటికి ఇక మూన్‌డే అంటే మన కాలాన్ని బట్టి 14 రోజులు ముగిసిపోతుంది.

## వారం - వర్జ్యం

31-8-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
పూర్ణిమ ఉ.07-38
త.పాడ్యమి తె.05-12; శతభిషం రా.07-58
వర్జ్యం తె.01-56 ల 03-25
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వివాదాలు సమసిపోతాయి.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** స్వల్ప ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**వృశ్చికం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మీనం:** ప్రతికూలతలుంటాయి. ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ధన లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



బుధవారం ప్రమాణం చేసిన టిటిడి బోర్డు కొత్త సభ్యులు

# టిటిడి బోర్డు సభ్యులు
# ఆరుగురు ప్రమాణం

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షలమంది భక్తులు దేవదేవుని దర్శనానికి తిరుమలకు వస్తున్నారని, వారందరికీ మెరుగైన సేవలందించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతమని పలువురు ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, కరికాల వలవన్ ఎక్స్ అఫిషీయో సభ్యుడిగా దేవుని చెంత సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, లోకనాథం, గోవిందరాజన్ శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు.

## భగవంతుని సేవకునిగా
# భక్తులకు సేవ చేస్తా
### టిటిడి బోర్డు కొత్త సభ్యుడు శిద్దా సుధీర్ కుమార్



బుధవారం టిటిడి బోర్డు కొత్త సభ్యుడిగా ప్రమాణం చేసిన శిద్దా సుధీర్ కుమార్. చిత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు

**తిరుమల,ఆగస్టు30ప్రభాతవార్తప్రతినిధి:** లక్షలాదిమంది భక్తులు గోవిందా అని విశ్వాసంతో కొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం అదృష్టమని, దేవుడిచ్చిన అవకాశాన్ని భక్తులకు సేవచేస్తూ సద్వినియోగంచేసుకుంటానని టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్ తెలిపారు. టిటిడి53వ ధర్మకర్తలమండలి సభ్యుల్లో బుధవారం ఉదయం శిద్దా వీరవెంకట సుధీర్ కుమార్ దేవుని చెంత ప్రమాణస్వీకారం చేశారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆయన బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఈయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటం అందుకున్నారు.

# ఎస్ఐ ఉద్యోగాలకు అక్టోబర్ 14, 15న తుది పరీక్షలు
### ప్రకటించిన ఎపిఎస్ఎల్‌పి ఆర్బీ

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎస్ఐ ఉద్యోగాల తుది రాత పరీక్షల తేదీలను ఎపిఎస్ఎల్‌పిఆర్బీ ఖరారు చేసింది.ప్రస్తుతం ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి సంబంధించి పీఎంటీ/పీఈటీ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్టోబరు 14,15 తేదిల్లో తుది పరీక్షలు నిర్వహించాలని ఎపి పోలీసు నియామక మండలి (ఎపిఎస్‌ఎల్‌పిఆర్బీ) నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఎపిఎస్ఎల్‌పిఆర్బీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షలు విజయవాడ, ఏలూరు, గుంటూరు, కర్నూలులో నిర్వహించనున్నటు ఏపీఎస్ఎల్‌పీఆర్బీ చైర్మన్ అతుల్ సింగ్ వెల్లడించారు.పీఎంటీ/పీఈటీ ఫలితాలు వెల్లడించిన తరువాటత తుది రాత పరీక్ష హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.ఎస్ఐ తుది రాత పరీక్షల్లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లు,డిస్క్రిప్టిట్ విధానంలోను, మరో రెండు పేపర్లు అబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి, అక్టోబరు14న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పేపర్ -1,, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు,ఈ రెండు పేపర్లు డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటాయి.అక్టోబరు 15న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరక పేపర్-3, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-4 పరీక్షలు నిర్వహిస్తారు.,ఈ రెండు పేపర్లు అబెజ్టివ్ విధానంలో ఉంటాయి.

రాష్ట్రంలో మొత్తం 411 ఉద్యోగాలకు గాను ఫిబ్రవరి 19న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. అందులో 57,923 మంది అర్హత సాధించారు. వీరిలో 56,130 మంది అభ్యర్థులు స్టేజ్-2 ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించారు.ఆగస్టు 25 నుంచి విశాఖ, ఏలూరు,గుంటూరు, కర్నూలు నాలుగు కేంద్రాల్లో దేహదారుడ్య(పీఎంటీ/పీఈటీ) పరీక్షలు జరుగుతున్నాయి.

Ref. B1/188/2023. Dt.. 29.08.2013

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం – సి
### ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద) (6/12 నియమం చూడండి)

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా**

క్రింది చూపిన విధముగా ప్రజాప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురవుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామంలోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏజెన్సీ గంగవరం మండలం, జియ్యంపాలెం గ్రామము నందు ఎ.4.44 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏజెన్సీ గంగవరం **షెడ్యూలు:** గ్రామం: జియ్యంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం. / స.డి.నెం. | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ.సెంట్లు | భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | పట్టాదారుని పేరు | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు / కట్టడములు వగైరా వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 7/2 | జి. పుంజ | 4.44 | 4.44 | కారం బాబూరావు దొర (తండ్రి) బాపన్న దొర | స.నెం 7/1, 7/3 | స.నెం 6 | స.నెం 10 | స.నెం 8 | - లేవు - |
| | మొత్తం: | | | 4.44 | | | | | | |

పనిగంటల సమయంలో 15 ఏదేని పనిరోజున పనిగంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి పట్టాలను తీసుకోవడానికి, భూమి క్రిందపొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారియొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తిఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులులోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- ఎస్. సరళవందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# సామాజిక సంక్షోభం విముక్తి పాలసీలు రావాలి
### రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా॥పి.సాయినాథ్



రామన్ మెగసెసే అవార్డీ డా॥పాలగుమ్మి సాయినాథ్ నుంచి పుస్తకాన్ని అందుకుంటున్న హిస్టరీ ఫ్యాకల్టీ డా॥ముక్కంటి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు30, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎన్నో సంక్షోభాలను చూశామని ప్రస్తుతం ఉన్న సామాజిక సంక్షోభం నుంచి విముక్తి పాలసీలు రావాలని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ పాలగుమ్మి సాయినాథ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం ఆయన రచించిన ఆఖరి యోధులు (స్వాతంత్ర్య పోరాట పదాతి సైనికులు) అనే పుస్తకాన్ని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఫ్యాకల్టీతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో సాయినాథ్ మాట్లాడారు. 75ఏళ్ళ స్వతంత్ర్య భారత్ నేడు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటుందన్నారు. అయితే ఈ అమృత్ మహోత్సవ్‌లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ సేవలో ఉన్న వారు, ప్రస్తుతం జీవించి ఉన్న వారికి గుర్తింపు దక్కకపోవడం బాధాకరమన్నారు. వారి గురించి ఒక్క ఫోటోగానీ, వ్యాసంగానీ అమృత్ మహోత్సవ్ వెబ్‌లో లేకపోవడం విచారకరమన్నారు. ఆక్రమంలోనే ఆఖరి యోధులు పేరుతో లివింగ్ ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి పుస్తకం రచించినట్లు పేర్కొన్నారు.

ఈ పుస్తకంలో దేశానికి సేవచేసిన రైతులు, కూలీలు, వంటమనుషులు, కార్పెంటర్స్, మహిళల పాత్రలను పొందుపర్చామ న్నారు. రైతుల సమస్యల మీద, వారి సంక్షేమం కోసం అధ్యన కమిటీని వేసి దేశానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. సాంకేతిక ప్రగతితో పాటు ప్రజల సమ్మిళిత, సంతులిత అభివృద్ధి మాత్రమే నిజమైన మానవ వికాసానికి ప్రతీక అన్నారు.

ప్రపంచ దేశాల చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియచేయాల్సి ఆవశ్యకత ఉందన్నారు. సైద్ధాంతిక ఆరోపణలు, నూతన ప్రతిపాదనలు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా భావితరాలకుచూపాలని సూచించారు. మీడియారంగం గ్రామీణ సమస్యల పరిష్కారంపై, రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తే అనుకున్న లక్ష్యాలు సాధించి సమాజ సంక్షోభం నుంచి విముక్తి కలిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎందుకంటే 2010లో వచ్చిన వ్యవసాయ సంక్షోభం నేడు రూపాంతరం చెందిందని వివరించారు. వ్యవసాయ రంగంలో వినూత్నసంస్కరణలు తీసుకొచ్చిన స్వామినాథన్ కమిటీ నివేధికలనుఅప్పటి యూపిఏ, నేటి ఎన్‌డిఏలు భూస్థాపితం చేశాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు 90శాతం కార్పోరేట్ కబంద హస్తాల్లో ఉన్నాయని వాపోయారు. దీంతో వ్యవసాయం చేసే రైతులు పెట్టుబడితోనే సగం అప్పులపాలైతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవివైఎస్.నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం సంక్షోభంలో లేదని, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నారన్నారు.

వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్రామీణ విశ్వవిద్యాలయం నుంచి గ్లోబల్ యూని వర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో వర్సిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడి విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నాం
### దేవుని సేవలో నటుడు బ్రహ్మానందం



**తిరుమల, ఆగస్టు30 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని ఆశీస్సులతో తన కుమారుడి పెళ్లి బాగా జరిగిందని, స్వామివారికి మొక్కులుతీర్చుకునేందుకు కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని సినీనటుడు బ్రహ్మానందం తెలిపారు. బ్రహ్మానందం కుటుంబంతో కలసి బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన బ్రహ్మానందంను చూడటానికి భక్తులు ఆసక్తికనబరిచారు.



## భక్తులకు సంతృప్తికరంగా
# మూలవిరాట్టు దర్శనం
### అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు: ఛైర్మన్ భూమన

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వ తేదీ నుండి 26వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 23వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు దేవుని వాహనసేవలు, మూలవిరాట్టు దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు స్వీకరించబోమన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారని భూమన తెలిపారు. ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుక్‌లెట్లను బుధవారం మధ్యాహ్నం తిరుమలలో వెంకన్న ఆలయం ముందు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒవీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 18వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహన సేవ జరుగుతుందని, అదేరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఛైర్మన్ వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా సెప్టెంబర్ 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామీవారి వాహనసేవలను దర్శించాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ 'ఎలుగుబంటి' విఫలమేనా!?
## పట్టుబడుతుందా? దారితప్పిందా?

**తిరుమల,ఆగస్టు 30ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వాడా గోవిందా... వేంకటరమణా గోవింద అంటూ భక్తితో దేవునిపై విశ్వాసంతో కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులకు రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు చర్యలు తీసు కుంటున్నారు. ఇటీవల కాలినడక మార్గాల్లో చిరుతపులులు, ఎలుగు బంట్లు సంచారంతో భక్తులు బెంబేలెత్తిపోయారు. అంతేగాక ఏకంగా చిరుత నాలుగేళ్ల కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, ఆరేళ్ళ లక్షిత బాలికపై దాడిచేసి దారుణంగా చంపిన ఘటన విదితమే. ఈ ఘటనలతో అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి ,పోలీసు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చిరుత,బంటి చేపట్టారు. 300కుపైగా ట్రాఫ్ సిసికెమెరాలు, 15వరకు బోన్లు ఏర్పాటుచేసి కదలికలు గమనించారు. వరుసగా చిరుతపులులు నాలుగు వరకు బంధీ అయ్యాయి. దీంతో నడకమార్గంలో చిరుతల భయం లేదనే విషయాన్ని అటవీ శాఖ వెల్లడించింది. అయితే ఇప్పటికే ఎలుగుబంటి సంచారంపై సమాచారం ఉన్నా దాన్ని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బోన్లు ఏర్పాటుచేసింది. కానీ ఎలుగుబంటి బోను వరకు రావడం, తప్పించుకుందని అటవీవర్గాల సమాచారం. మరీచిరుతలు బంధించిన అటవీశాఖ ఎలుగుబంటిని పట్టుకోవడంలో విఫలమయ్యారా?లేక ఎలుగుబంటి బోనుకు చిక్కడంలేదా అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ బోనుల్లో బ్రెడ్‌ముక్కలు, వాటిపై తేనె,బెల్లం ఆహారంగా ఉంచు తున్నారు. బ్రెడ్.తేనె వాసనకు ఎలుగుబంట్లు ఎక్కడ వున్నా బోనుకు చిక్కుతాయని అటవీవర్గాలు భావిస్తున్నారు.

# రేపు డయల్ యువర్ టిటిడి ఇఒ



**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన యాత్రికులు తమకు ఎదురైన ఇబ్బందులు, ఏదేని సమస్యలపై నేరుగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం సెప్టెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు ప్రారంభమువుతుంది. భక్తులు తమ సమస్యలు, సూచనలు,సలహాలను 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి నేరుగా ఇఒతో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-09-23): అక్కయ్యపాలెం జిఎల్; PI90GOL4951712. అమలాపురం; P5T2GOL4888877, 4888792, 4957987, 4992482, 4994651, 5005248, 5023311, 5034824, 5061349. అనంత్‌పూర్; P567GOL4987640, 4992886. చీరాల; P6R9GOL4936800, 4947769, 4985884, 4985736, 5007619. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4923957, 4953013, 4952924, 4952756, 4960939, 5034495, 5049925, 5050090, 5049373, 5049597, 5058877. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4888993, 4887654, 4950244. ఏలూరు; P566GOL4895159, 4976243, 5007225. గుడివాడ; P563GOL4952382, 4959038, 4958869, 4984521, 5023243, 5043012. (14-09-23): గుంటూర్; P443GOL4893767. జంగారెడ్డిగూడెం; PU29GOL4883375, 4894700, 4948112, 4959801, 4965944, 5006450, 5025393, 5031200, 5031444, 5063375. కాకినాడ; P469GOL4959830, 5064171, 5064859, 5064604. కంచర పాలెం జీఎల్; PI54GOL4883819, 4905972, 4984915, 4993816, 5008848, 5009006, 5032933. కొత్తపేట గుంటూర్; P73FGOL5063025. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4952728, 4952490, 4957806, 4995469, 4995592, 4995918, 5044597, 5044425, 5044475, 5044550, 5044318, 5044138, 5044274, 5061581. మదనపల్లె; P6Q8GOL4911261. (15-09-23): కాసీబుగ్గ; P6X9GOL5013603, 5052097. మధురవాడ జీఎల్; PI93GOL4968967, 4969049, 4969121, 4968833, 4969321, 5013478. మార్కాపూర్; PW03GOL5035395, 5062814, 5062204, 5062429. మర్రిపాలెం జీఎల్; PI94GOL4919241, 4982989. నరసారావుపేట; P6W7GOL4920922, 4921048, 4975853, 4982934. నెల్లూర్; P468GOL4904083, 4984320, 4995780, 4995720, 5024254, 5024337, 5045277, 5041949, 5040523. నెల్లూరు జీఎల్; P19IGOL4889652, 4918960, 4919186, 5028264, 5027848, 5028024, 5028388. కొత్త గాజువాక జిఎల్; PI53GOL4906785, 5007803, 5007265, 5031453, 5043006. పాత గాజువాక జిఎల్; PB47GOL4919643, 4930520, 4960959, 4957527, 4957435, 4975292, 5003429, 5005700. ఒంగోలె; P564GOL4911090, 4939688, 4966394, 4966772, 4976798, 4976941, 4984692, 5017476. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL4986366, 4986611, 4986792, 4996346, 4996518, 5004337, 5017975, 5018077, 5017889, 5052548, 5052417, 5062790, 5065417. తాడిపత్రి; P6F5GOL5050554. తణుకు; P6I4GOL4930939, 5017401, 5017552. తెనాలి; P5L0GOL5065758. తిరుపతి; P442GOL5066809, 5064498. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL4929373, 4937045, 4979265, 4979413, 4988075, 5032324, 5043806, 5062325, 5062086. తిరుపతి లీలామహల్ జీఎల్; PNB1GOL5007891. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL4987158, 4996862, 5044851. విజయవాడ; P409GOL5053163. విజయవాడ అడిషనల్; PA76GOL4921517, 4929473, 4929575. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL4965693, 5063767, 5063724. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL4883230, 4928149, 4953216, 4953644, 4952842, 4952555, 4959194, 4959098, 5035442, 5034646, 5064087, 5064226. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL4922881, 4922705, 4922363. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5064945. వైఝాగ్ P408GOL4913644, 4967786, 4977466, 4984224, 4984146, 4984046, 5014248, 5035954, 5048564. వైఝాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4896055, 4896112, 4895894, 4936426, 4947011, 4970508, 4970401, 4970330, 4970135, 4986388, 4983315, 4983389, 4983993, 4984094, 4988114, 5006733, 5007880, 5007814, 5007608, 5022981, 5049280. విఝియనగరం; P470GOL4884221, 4895691, 4912256, 4951310, 4948925, 4957168, 4986189, 4985937, 5005704, 5018797, 5014539, 5026764, 5043918, 5044081, 5049329, 5062315. (16-09-23): పెందుర్తి జిఎల్; PI92GOL4886561, 4896454, 4901784, 4913258, 4913382, 4921289, 4919634, 4931112, 4931554, 4935976, 4937146, 4936126, 4946791, 4956858, 4983086, 4991986, 5003488, 5025562, 5021919, 5022160, 5022975, 5031519, 5048863, 5061356. రెల్వే కోడూరు; PW04GOL4940342, 4939692, 4940260, 4939963, 4940153, 4940433, 4946844, 4952251, 5026851, 5048754, 5048729. రాజమండ్రి; P467GOL4906587, 4911360, 4976027, 4983722, 4983815, 4992938, 5004693, 5004578. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4886569, 4910475, 5024526, 5034775, 5045172. రాయచోటి; P6Y3GOL4897491, 4903871, 4905163, 4911565, 4910371, 4949258, 4959489, 4969226, 4976172, 4992498, 5006754, 5023498, 5048881, 5048935, 5063137. శ్రీకాకుళం; P525GOL4930187, 4985640, 5007333, 5004681. శృంగవరపు కోట; P25WGOL4905380, 4905512, 4979629, 4986478, 5061058. సూళ్లూరుపేట; PT47GOL4948486, 4958727, 5030949, 5049413, 5050475, 5050558.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మనిషి మృగంలా ప్రవర్తిస్తే
మృగం కంటే హీనుడవుతాడు.

- రవీంద్రనాథ్ ఠాగూర్

# పెచ్చుమీరుతున్న మృగాళ్ల అకృత్యాలు

మహిళలు నడిరేయి నిర్భయంగా తిరిగి రాగలిగినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు పరిగణించాలని మహాత్ముడు పదే పదే వ్యాఖ్యానించేవారు. దానిని పరిగణనలోకి తీసుకుంటే పవిత్ర భారతావనికి ఇంకా స్వాతంత్ర్యం రానట్లేనని మనందరం భావించాలి. అఖండ భారతావనిలో కీచకపర్వానికి అంతులేకుండాపోతున్నది. అర్ధరాత్రేకాదు పట్టపగలు, సాయంత్రం ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ అందులోనూ జనంమధ్యలో కూడా ఆడపిల్లలకు రక్షణ లేదనేది తెలియందికాదు. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కఠినంగా శిక్షస్తామని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ కీచకపర్వాలు ఆగడంలేదు. నిన్న హైదరాబాద్ నగరంలో ఓ మహిళ సామూహిక అత్యాచారానికి గురైన విషయం వెలుగు చూసింది. కూతురిపై అలిగి వెళ్లిన మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేయడంతోపాటు ముఖంపై బండరాయితో గుర్తుపట్టలేని విధంగా కొట్టి ప్రాణం తీశారు. ఇంట్లో నుంచి వెళ్లిన మూడు రోజుల తర్వాత నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో ఆమెకుళ్లిన శవం గుర్తుపట్టలేని స్థితిలో కన్పించింది. ఓ చిన్న విషయంలో తల్లీకూతుర్ల మధ్య వివాదం రావడంతో తల్లి కోపంగా ఇంటినుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో కూతురు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో నిన్న మంగళవారం ఉదయం పోలీసులు మృతదేహాన్ని కనుగొన్నారు. గంజాయి మత్తుకు బానిసలైనవారేవరో ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. గతవారంలో జరిగిన మరొక సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. హైదరాబాద్ లాల్‌బజార్‌కు చెందిన ఒక మైనర్ బాలికను తల్లిదండ్రులు చనిపోవడంతో ఆలనాపాలనా చూసేవారులేకపోవడంతో ఆ బాలికను, ఆమె ఇద్దరు సోదరులను వారం రోజుల కిందట మీర్‌పేట్ పరిధిలోని నందనవనంలో ఉన్నవారి సమీప బంధువుల ఇంటికి తీసుకొచ్చారు. బాలిక దిల్‌సుఖ్‌నగర్‌లో ఒక వస్త్రదుకాణంలో పనికి కుదిరింది. గంజాయికి అలవాటుపడిన నిందితుడు కోరిక తీర్చాలంటూ బాలికను వేధించేవాడు. ఆ బాలిక తీవ్రంగా మందలించడంతో కక్ష పెంచుకున్న ఆ కిరాతకుడు తన ఆరుగురు మిత్రులతో కలిసి ఈ నెల 21వ తేదీన పట్టపగలు బాలిక ఉంటున్న నివాసానికి చేరుకున్నారు. ఇంట్లో పెద్దలు ఎవరూ లేని సమయం చూసి నిందితులందరూ ఒక్కసారిగా కత్తులతో లోపలికి చొరబడ్డారు. బాలిక సోదరులను కత్తులతో భయపెట్టి బాలికను మరొక గదిలోకి తీసుకువెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యంత కిరాతకంగా అత్యాచారం చేశారు. కొద్దిసేపటికి తేరుకున్న ఆ బాలిక సోదరుడికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి అందులో ఆరుగురిని అరెస్టుచేయగా మరొకరు పరారీలో ఉన్నాడు. దీనిపై రాష్ట్ర గవర్నర్ తీవ్రంగా స్పందించారు. నలభైఎనిమిది గంటల్లో ఈ సంఘటనపై నివేదిక అందించాలని ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిని గవర్నర్ ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఉదంతం తీవ్ర సంచలనం రేపింది. ఆ కేసు ఇంకాదర్యాప్తు దశలోనే ఉంది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయ కేసు అనంతరం పటిష్టమైన చట్టం తీసుకురావడంతో ఈ నేరాలకు కొంతమేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని ఆశించారు. ఆ తర్వాత ఒకటికాదు, రెండుకాదు వేల సంఖ్యలో ఇలాంటి నేరాలు జరుగుతున్నాయి. జాతీయ నేరవిభాగాల గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత 2020లో ఇరవైఎనిమిదివేలకు పైగా కేసులు చోటు చేసుకున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో సామూహిక అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఈ అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో మరొకపక్క ఎంతో కృషి జరుగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేక చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు చేపడుతున్నాయి. అయినా ఇప్పటికీ సమాజంలో లక్షలాది మంది మహిళలు, బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షీటీమ్స్ లాంటివి పెట్టి కొన్ని ఫలితాలు సాధించినా తెలుగు రాష్ట్రాల్లో ఈ వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. అటుపెద్దలకు చెప్పుకోలేక, ఇటు ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి పెరుగుతుందనేందుకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందినా, విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నా, ఈ విషసంస్కృతికూడా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాలమత్తులో జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో ఇలాంటి నేరాలకు ఒడిగడుతున్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు సమాజంపై కూడా ఉంది. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపుచెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### ఎన్టీఆర్ స్మారక నాణెం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శతజయంతి సంవత్సరం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేయడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగువారి గుండెల్లో పూజ్యనీయులయ్యారు. ఆయన రాజకీయ పార్టీని స్థాపించి తక్కువ కాలంలోనే తిరుగులేని విజయం సాధించి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. రాజకీయం అధికారం కోసం కాదు ప్రజాసేవకోసమే అంటూ పరితపించిన గొప్ప నాయకులు ఎన్టీఆర్. రూ.2 కిలో బియ్యం పేదలకు పక్కాఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, మండలాల వ్యవస్థ తీసుకురావడం మొదలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశనం చేసి మహోన్నతులు ఎన్టీఆర్. ఆయన తెలుగుభాష ఉన్నతికి ఎనలేని సేవలందించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### ఏమిటా విమర్శలు?

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రికెసిఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయడం తప్పన్నట్టుగా కాంగ్రెస్, బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. కెసిఆర్ పిరికివాడంటూ విమర్శిస్తున్నారు. బిజెపికి చెందిన నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్‌గాంధీ రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. వీరికన్న ముందుఎన్టీఆర్ ఏకంగా మూడుస్థానాల నుంచి పోటీ చేశారు. ఇలా ఇంకా ఎంతో మంది నాయకులు రెండు లేదా అంతకన్న ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేశారు. అందుకు వారికేవో కారణాలు ఉండి ఉంటాయి. అలాగే కెసిఆర్‌కి కూడా ఓ కారణం ఉండి ఉంటుంది. సిట్టింగ్ స్థానంలో గెలవలేననే అనుమానంతో మరో చోటుకి పారిపోయాడని కెసిఆర్‌ను ప్రతిపక్షాలు విమర్శించడం అర్థరహితం.

-మిథునం, హైదరాబాద్

### విధుల నుంచి తొలగించాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-కె.నారాయణస్వామి, నల్గొండ జిల్లా

### అతని కంటె ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు. ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయారు. చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ తన పార్టీజనసేనను అతికష్టం మీద ఒక చోట గెలిపించుకుని తాను పోటీ చేసిన రెండు చోట్లా అతి దారుణంగా ఓడిపోయారు. అయితే ఏంటి? 2024 ఎన్నికలలో తన తడాకా చూపిస్తానంటూ బయలుదేరుతున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నారు. జగన్‌ను ఎలాగైనా ఓడించడమే తన లక్ష్యమంటున్నారు పవన్ కళ్యాణ్, తాను అనుకున్నది సాధించగలిగితే పవర్ పాలిటిషియన్ అవుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### హాస్టళ్లలో కూలీలు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిసంక్షేమ హాస్టళ్లలో పనిచేసే వంట మనిషి, వాచ్‌మెన్, స్వీపర్, ఉద్యోగుల నెలనెల జీతాలు తీసుకొని ఇంటి వద్ద ఉంటూ హాస్టళ్లలో వారికి బదులుగా మరొకరిని కూలీలను నియమించడం జరిగింది. వారికి వచ్చే నెలజీతం నుండి కూలీలకు నెలకు ఐదువేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుంది. నెలకు ఒకసారి వచ్చి రిజిస్టర్‌లో సంతకాలుపెడుతున్నారు. అనారోగ్య సమస్యలు అనిచెప్పి పని చేయకుండా దర్జాగా తిరుగుతున్నారు. కనుక హాస్టళ్లలో ఉద్యోగులు తప్పకుండా ఉండి ఎవరి విధులు వారే నిర్వహించాలి. పనిచేయని ఉద్యోగులను డిస్‌మిస్‌చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో ఉద్యోగులు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు. పనిచేయడం లేదు. ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రంనిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020 కూడా బలంగా చెబుతుంది.

-జి.అశోక్‌కుమార్, కరీంనగర్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యాచకరహిత భారత్ సాధ్యమా?

**ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనా స్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్ పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచకవృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి.**

**నేదునూరి కనకయ్య**

సమాజంలో ఆడుక్కోవడం (భిక్షాటన)సాంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో భిక్షాటన కొనసాగుతూనే ఉంది. ఆనాడు ధర్మం కోసం ప్రజారక్షణ కోసం ఉండేది. కానీ నేడు భిక్షమెత్తే విధానాలు మారిపోయాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు 'నోటుకు ఓటు' నినాదంతో భిక్షమెత్తుకోవడం కొత్త రూపురేఖలు మార్చుకుంది. హైదరాబాద్‌లో యాచక వృత్తి సర్వే 1956లో హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి ఏపి రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచకవృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచక రహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం భిక్షాటనపై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే జరిపింది. 1956లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో యాచకవృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేతసర్వే చేసింది. 1956లో భిక్షాటన వృత్తిలో ఉన్నవారి సంఖ్య ఐదువేల మంది ఉండగా 2016 నాటికి ఇరవైఐదువేలకు పెరిగింది. గత60 యేళ్ల హైదరాబాద్ మహానగర మున్సిపాలిటీ పరిధిలో భిక్షాగాళ్ల సంఖ్యలో పెరుగుదల 400శాతం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృద్ధి రేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్‌లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం, వృద్ధాప్యం, పేదరికం, నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి పట్టణాలకు వలస వచ్చి వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థికఒత్తిడి, అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరాబాద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని ఐఇఇ తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్‌హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్‌లో యాచక వృత్తిపై ఆధారపడిన వారు 10466 వరకు ఉన్నారు. వారి వార్షికాదాయం రూ.15కోట్ల వరకు ఉంటుందని వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం, నివాసం, తాగుడు, డ్రగ్స్, సినిమా మొదలైన వాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. భిక్షాటన వృత్తిలో ఉన్న 82 శాతం సమాజంలో బలహీన, వెనుకబడిన వర్గాల నుండి వచ్చినవారే అధిక సంఖ్యలో ఉన్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ దేశంలో భిక్షాటన ఒక వృత్తిగా కొనసాగుతుంది. భిక్షాటన నిషేధిత చట్టాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల భిక్షాటన వృత్తి సామాజిక సమస్యగా పరిణమించింది. భిక్షాటన ఒక మాఫియాగా కొనసాగుతున్నట్లు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు రుజువు చేశాయి. దేశంలో భిక్షాటన పేరుమీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తుమందుఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేని వారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు. వర్ధమాన పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాలు ఉండి తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేనివారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది. దేశంలో చట్టపరమైన నిషేధంఅమలు కాకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమవుతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కలప్రకారం నాలుగు లక్షల మందికిపైగా



యాచకులు ఉన్నారు. వీరిలో పురుషులు 2.21 లక్షలు మహిళలు, 1.91 లక్షలు ఉన్నారని తేలింది. పశ్చిమబెంగాల్‌లో 81వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలోఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసిపిల్లను ఎత్తుకెళ్లి వారిని వికలాంగులనుచేసి దేవాలయాలు, మసీదులు చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. కొన్ని కేసులు కూడా నమోదైనాయి. పట్టణాల్లో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యధేచ్ఛగావిక్రయిస్తున్నారు. డ్రగ్స్ మాదకద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారంచేస్తున్నారు. యాచక మాఫియా నకిలీ ట్రాన్స్‌జండర్‌లతో హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కూడళ్లలో భిక్షమెత్తించిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో ఉన్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో ఉన్న పురపాలక సంఘాలు భిక్షాటనలో ఉన్నవారికి నివాసం, ఉచిత వైద్యం, ఆహారం, ప్రాణరక్షణ మందులు, ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది. భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం స్మైల్ పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో 20వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు. హిజ్రాల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రదమైన జీవితానికి భరోసా, భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాచక వృత్తి నిషేధిత చట్టాలు అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కానీ ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరేకార్యక్రమాల కొరకు నిధులను మళ్లించిన సంఘటనలు చోటుచేసుకోవడం శోచనీయం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులో భిక్షగాళ్లు ఎక్కువ ఉన్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న 101 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగళూరులో 720 మంది భిక్షాటనలో ఉన్నట్లు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ గుర్తించింది. భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు 1098 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటనవృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. భిక్షాటన వృత్తి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలలో పేదరిక నిర్మూలన ఒకటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలు చేసి హరిజన గిరిజన, మహిళా, మైనార్టీ వర్గాల సంక్షేమానికి పాటుపడాలి. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం యాచకులకు వర్తింపచేసి వారికి ఉపాధిఅవకాశాలు కల్పించి పేదరికం నుండి వారికి విముక్తి కల్పించాలి. పట్టణాల్లో, మెట్రోనగరాల్లో యాచకవృత్తిలో ఉన్న వారిని గుర్తించి వారిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనలు దోహదపడే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలలో శిక్షణఇవ్వాలి. యాచకవృత్తిలో ఉన్నబాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాలలకు ఇంటర్మీడియేట్ వరకు విద్యాహక్కు ప్రకారం ఉచిత విద్య అందించాలి. యాచకుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి దోహదపడే వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే వారికి వృత్తి విద్యను అందించి వారిలో ఉపాధి అవకాశాలు పెంపొందించాలి. ప్రభుత్వం, అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నగరాలలో మెట్రో నగరాల్లో పోలీసు అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతానికి యాచకవృత్తి నిషేధం పునరావాసం కోసం ఒక నోడల్ అధికారాని నియమించి యాచకులు బెడదను అరికట్టాలి. యాచకులకు షెల్టర్లనెలకొల్పి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. మురికివాడల్లో నివసించే యాచకుల కొరకు ప్రభుత్వం ఉచిత నివాసం, వైద్యసౌకర్యం, రేషన్ సౌకర్యం కల్పించి వారికి నెలకు సరిపోయే ఆహార వస్తువులు బియ్యంపప్పు ధాన్యాలు సరఫరా చేయాలి. ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనస్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచక వృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి. ●

# మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు!

**కామిడి సతీష్‌రెడ్డి**

ఎన్నికల సీజన్ వచ్చేసింది. ఆయాపార్టీల నాయకులు, యువత ఇప్పటికీ మద్యం జోష్‌లో ఊగుతూ ఉన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ ఉన్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు, ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు, మద్యంమత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రి పూట తాగి సీసాలు పగులగొట్టి, మలమూత్ర విసర్జన చేస్తూ అటు పాఠశాలల వాతావరణం కలుషితం చేస్తున్నారు. గది, కిటికీ అద్దాలు పగులగొట్టడం వస్తువులను దొంగిలించడం కూడా చేస్తున్నారు. బాగా తాగి పరిమితి ఎక్కువై తూలుతున్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్ద, చెరువుల కట్టల మీద తాగడమే కాక సీసాలు పగులకొట్టి ఆ సీసా ముక్కలను చెరువులలో వేయడం, కట్టమీద వేదజల్లడం వల్ల వాకర్స్ ఇబ్బందిపడుతున్నారు. మద్యానికి బానిసైన కొంత మంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తు న్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూం అందుబాటులో ఉన్నా చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొను గోలు చేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటేబాగా తాగేస్తున్నారు. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యంమత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడడం, నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంత మంది దుకాణాల వద్ద అంతర్గత రహదారుల పక్కన చెట్ల కొమ్మలు, పొదల మధ్య, కెనాల్ ప్రాంతాల్లో కాస్త స్థలంచూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యధేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండడంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమ వాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. పోలీసు అధికారుల తనిఖీలులేకపోవడం, పెట్రోలింగ్ వాహనాలు మద్యంషాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం, సంబంధిత అధికారులకు నెలనెలవారిమామూళ్లు ముట్టడం వల్ల వారు దరిదాపుల్లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపుల వద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యంషాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# సమస్యల పరిష్కారంలో కాలయాపనేల?

**మేకిరి దామోదర్**

ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తుండే వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పనితీరుకు అద్దంపట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాబోయే నాలుగు నెలల్లో మన రాష్ట్ర ప్రభుత్వ గడువు, 10 నెలల్లో కేంద్ర ప్రభుత్వ గడువు తీరిపోయి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అపరిష్కృత సమస్యల సాధనకు ఇదే చివరి సమయమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ తరుణంలోనేఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాట పడుతున్నారు. ఆ మేరకు ఉమ్మడి ఐక్య ఉద్యమ కార్యక్రమాన్ని తీసుకొని దశలవారీగా ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యుఎస్‌పిసి పోరాట కార్యక్రమాలు చేస్తున్నది. సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వాల పన్నులు, సెస్సుల బాదుడుకు తోడుగా పెండింగ్‌లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, ఒకటో తారీఖునే వచ్చే వేతనాలు నెల చివరి వరకు రాకపోవడంతో అది ఒక డిమాండ్‌గా చేయాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు పడేలా ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న హక్కు గత కొన్నేళ్లుగా ఏనాడు, ఏ నెలలో పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగులకు వేతనాలే ప్రధాన ఆదాయ వనరు. కావున ఆ పూచీకత్తుతో ఇంటికో, వాహనానికో, వ్యక్తిగత రుణమో, పిల్లల చదువుల కోసమో చేసిన అప్పుల, ఇఎమ్‌ఐలు చెల్లించకపోవడంతో బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోతుంది. బయట అప్పు అడగలేక ఆత్మన్యూనతతో ఉద్యోగ, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా! తెలంగాణ ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ ప్రచార గొప్పలే కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. ఇది వాస్తవం కాదా! ట్రెజరీల్లో ఆమోదం పొందిన వివిధ రకాల బిల్లులు నెలల తరబడి పెండింగులో ఉన్నాయి. అంతేకాదు ఉద్యోగుల జీవితకాలం పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ క్లైములు, పెన్షనర్ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి పిఆర్‌సి గడువు 30 జూన్ 2023తో ముగిసినా, పూర్తి స్థాయిలో ఆ ఒప్పందాలు అమలు జరగలేదు. గత పిఆర్సీలోనే 22 నెలల ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయిన తీరు, మిగిలిన బకాయిలు రాని అనుభవంతోనైనా వెంటనే మధ్యంతర భృతి సాధించుకోవడంతోపాటు పీఆర్సీ కమిటీ వేసేలా ఒత్తిడి తేవాల్సి ఉంది. అధికారంలో ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న తీరు ఈ మధ్య ఎక్కువ అవుతుందని సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన



చెందుతూ, ఉద్యోగ సంఘాల నాయకులపై గుర్రుగా ఉన్నారు. గత కాలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిస్వార్థ సేవ, పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా సంఘాల నాయకులు ఉదాసీన వైఖరి మూలంగా కోల్పోవలసి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సంఘ నాయకులుగా, ఎమ్మెల్సీలుగా బాధ్యతల్లో ఉన్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వాళ్లు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పణంగా పెట్టడం చూస్తుంటే బాధగా ఉందని పెన్షనర్లు, అనుభవజ్ఞులు నిర్ఘాంతపోతున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పాలన కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు పాల్పడినప్పుడు ఉమ్మడి ఉద్యమం చేసి సమ్మెకు పిలుపు నిచ్చి న్యాయమైన హక్కులను సాధించుకున్నారు. సమస్యలను పరిష్కరించుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీకాలంలో వారు అదేవిధంగా వ్యవహరిస్తే అదే తీరుగా ఉమ్మడి ఐక్యకార్యాచరణతో హక్కులను సాధించుకున్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని, మరువలేనిదని నాడు పలికిన ఉద్యమ నాయకులే నేడు పాలకులైన వేళ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చూస్తుంటిమి కదా అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో సాగాల్సిన సమయంలో మీనమేషాలు లెక్కిస్తూ ఉదాసీనంగా ఉన్నారు. ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేళ్లు పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలు అందించిన వారికి నో పెన్షన్ ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పిఆర్సీ, ఐఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా? రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి. పిఆర్సీ కమిటీ వేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడాలి. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. గత ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. బదలీలు, పదోన్నతులు, హెల్త్‌కార్డులు, ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వేళ ఇన్నాళ్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వాలని పేరు ప్రతిష్టలు, అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలి. పాలకులు బేషజాలకు పోకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ధర్నాలు, ర్యాలీలకు పోకుండా చర్చల ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కనీస బాధ్యతను పాలకులకు మరువరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంటే కదా మరి ఎందుకు ఇంకా ఆలస్యం. ●

## పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా
# ఆదిత్య ఎల్1 ఉపగ్రహం ప్రయోగం



షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్‌వి సి-57

### నేడు శాస్త్రవేత్తల కీలక సమావేశాలు
### శనివారం మధ్యాహ్నమే ప్రయోగం
### సూర్య పరిశోధనల లక్ష్యంగా ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఒక వైపు చంద్రయాన్ ప్రయోగ విజయాన్ని ఆస్వాదిస్తూనే మరో వైపు ఆదిత్య ఎల్1 ప్రయోగానికి సిద్ధమైంది. సతీష్ థవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ ఆదిత్య ఎల్1ను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. 1500 కిలోల బరువు ఉన్న సూర్య పరిశోధనల కోసం ఇస్రో రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఉపగ్రహం బరువు కొంచెం ఎక్కువగా ఉన్న కారణంగా ఈ రాకెట్‌ను ఎక్స్ఎల్ తరహాలో రూపొందించారు. సాధారణ పిఎస్ఎల్‌విలలాగే రాకెట్ క్రింది భాగంలో ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు ఉంటాయి. అయితే వీటి పొడవు కొంత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ఎక్స్ఎల్ తరహాలో రూపొందించిన రాకెట్ పొడవు పెరుగుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికి పిఎస్ఎల్‌వి రాకెట్లలో రెండు తప్ప మిగతావన్నీ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేర్చి ఉన్నారు. ఈ సిరీస్‌లో ప్రతిష్టాత్మకమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే రాకెట్ 59వది. గురువారం ఎంఆర్ఆర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ప్రయోగ ఏర్పాట్లు పర్య వేక్షిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందే షార్‌ను చేరుకొని ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని వీక్షించనున్నారు.



పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం

# తమిళనాడుకోసం రోజుకు ఐదువేల క్యూసెక్కుల కావేరి జలాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** కావేరి జలవనరుల యాజమాన్య అథారిటీ కర్ణాటక రాష్ట్రప్రభుత్వానికి తాజా ఉత్తర్వులు జారకీచేసింద.ఇ తమిళనాడులో ఉన్న పంటల సాగుకోసం తక్షణమే ఐదు వేల క్యూబిక్ అడుగుల జలాలను విడుదలచేయాలని ఆదేశించింది. అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే 15 రోజులపాటు ఈనీటిని విడుదలచేయాలని సెప్టెంబరు 12వ తేదీవరకూ ఈ జలాలు తమిళనాడుకు ఎంతో అవసరమని తేల్చింది. న్యూఢిల్లీలో జరిగిన కావేరి జలవనరుల బోర్డు సమావేశం రెండు గంటలపాట ఒసాగింది. తమిళనాడు మినహా ఈ సమావేశంలో జలవనరులశాఖ అదనపు కార్యదర్శి సందీప్‌సక్సేనా ఇతర రాష్ట్రాలప్రతినిధులు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. సుదీర్ఘ చర్చల తర్వాత తమిళనాడు తమకు 24 వేల క్యూసెక్కుల కావేరి జలాలు అవసరమిన కర్ణాటక కేవలం మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామంటున్నదని వాదనలు వినిపించిన సంగతి తెలిసిందేజ. దీనిపై తాజాగా జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో తమిళనాడుకు రోజుకు ఐదువేల క్యూసెక్కుల జలాలను విడుదలచేయాని ఉత్తర్వులు జారీచేసింది. వర్షపాతం తక్కువగా నమోదుకావడం, భారీ వర్షాలు కూడా లేకపోవడం, కర్ణాటకలో ఉన్న రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరఫరా చేయాలని సూచించారు. కర్ణాటక పరిధిలో ఉన్న నాలుగు డ్యామ్‌లలో ఉన్న కావేరి జలాలు ఎంతమేర నీటిని సరఫరాచేయగలవనేఇ అందచనావేయనున్నట్లు తెలిపారు. అయితే జలవనరుల శాఖనిర్వహిస్తున్న డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తుందని చెప్పారు. కావేరి బోర్డు రోజుకు 7200 క్యూసెక్కులు విడబుదలచేయాలని తమిళనాడుకు వచ్చే పదిరోజులపాటు ఈనీరు ఎంతో అవసరమని సూచించింది. అయితే కర్ణాటక మాత్రం నీటిని విడుదలచేయకుండా తన రిజర్వాయర్లలోస్టోరేజిని పెంచుకుంది. సాగునీటికి జలాల వినియోగం వల్ల తమిళనాడు రిజర్వాయర్లలో జలాలు అడుగంటుతున్నాయి. కర్ణాటక తాము మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామని వాదిస్తే కావేరి బోర్డు ఈప్రతిపాదనను తిరస్కరించింది.




# సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో భారత సంతతి మాజీ మంత్రి



**సింగపూర్, ఆగస్టు 30:** భారతీయ సంతతికి చెందిన సింగపూర్ వాసి తార్మాన్ షణ్ముగరత్నం సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో ముందున్నారు. సెప్టెంబరు ఒకటవ తేదీ జరిగే ఎన్నికల్లో ఇద్దరు చైనా సంతతికి చెందిన వాణిజ్యవేత్తలతో పాటు ఇపుడు తమిళసంతతికి చెందిన ముఖ్య కూడా సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచారు. 66 ఏళ్ల తార్మాన్‌తోపాటు 75 ఏళ్ల ఎన్జీ కాక్‌సాంగ్ , మరో 75 ఏళ్ల ప్రతినిధి తాన్‌కిన్ లియాన్‌లు పోటీలో ఉన్నారు. పభుత్వ అధీనంలోని ఇన్వెస్ట్‌మెంట్‌కంపెకనీ చీఫ్‌ఎన్జీ కాక్‌సాంగ్ పనిచేసారు. ముగ్గురు వ్యక్తులమధ్యనే ఈపోటీ ఉంటున్నది. వారి ఎన్నికల ధరావతులు సింగపూర్ డాలర్ల రూపంలో 40,500 చొప్పున డిపాజిట్‌చేసారు. ఈ ముగ్గురు కూడా డిపాజిట్టు కోల్పోని విధంగా అర్హత సాధించుకోగలుగుతారని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుత అధికారంలోని పీపుల్స్ యాక్షన్‌పార్టీ ప్రభుత్వంలో తార్మన్ సీనియర్ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. అధ్యక్ష రేసులోకి వచ్చేందుకే తార్మన్ రాజీనామా,ప్రభుత్వ పదవులన్నింటికీ గత జులైలోనే రాజీనామా చేసారు. ఆ తర్వాతనే అధ్యక్షపదవికి పోటీకి వస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తు మొత్తం సవాళ్లతో కూడున్నదని ఈ పోటీలో తనకున్న అనుభవం, సామర్థ్యాలను అన్నింటినీజోడించి పనిచేస్తానని తార్మన్ చెప్పారు. జాతీయ,అంతర్జాతీయంగా కొన్ని దశాబ్దాల అనుభవం తనకు ఉన్నదని తార్మన్ చెప్పారు. తనకు అవకాశం వస్తే సింగ పూర్‌ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్ధికవేత్తగాను, ప్రజాప్రతినిధిగాను, ఆర్ధికరంగంలోని మానిటరీ అధికార సంస్థకు గాను ఆయన పనిచేసారు. 2001 రాజకీయాల్లోకి వచ్చేముందు కూడా ఆయన ఈ ప్రముఖసంస్థల్లో పనిచేసారు. డిప్యూటీ ప్రధాన మంత్రిగా 2011 నుంచి 2019 వరకూ పని చేసారు. అంతేకాకుండా విద్యాశాఖ, ఆర్ధిక మంత్రిగా కూడా పనిచేసారు. ఎన్జీ తనను తాను అభ్యర్థిగా చైనా భాషలోను, మాలై, తమిళ భాషల్లో పరిచయం చేసుకున్నారు.సింగపూర్ అధ్యక్షపదవికి ప్రాధాన్యత ఎంతో ఉంది. రాజకీయేతర పదవి అయినప్పటికీ అధ్యక్షుడు ప్రభుత్వ కీలకవ్యవహారాల్లో ముఖ్యనిర్ణయాధికారేత్తగా ఉంటారు. కీలక ప్రభుత్వ నియామకాల్లోను, జాతీయ ఆస్తుల పరిరక్షక ప్రతినిధిగాను వ్యవహరిస్తుంటారు.

# కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌కు ఊరట
### సస్పెన్షన్ ఎత్తివేయాలని సభాహక్కుల కమిటీ నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పార్లమెంటు హక్కుల కమిటీ లోక్‌సభా పక్ష కాంగ్రెస్ నేత ఎంపి ఆధిర్‌రంజన్‌చౌదరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని తీర్మానించింది. లోక్‌సభలో కాంగ్రెస్ సభా పక్షనేతగా వ్యవహరిస్తున్న చౌదరి వర్షాకాల సమావేశాల్లో స్పీకర్ సస్పెన్షన్ వేటువేసారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలుచెసారని ఆయన్ను సస్పెండ్‌చేస్తూ ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈ తీర్మానంప్రవేశపెట్టారు. ఆధిర్‌రంజన్ చౌదరి సభా సాంప్రదాయాలను పటించలేదని, సభా హక్కులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదించారు. దీనిపై స్పీకర్ ఆధిర్‌పై సస్పెన్షన్‌వేటు వేస్తూనే సభా హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక అందేంతవరకూ ఆధిర్‌రంజన్‌పై సస్పెన్షన్ కొనసాగుతుందని లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. బిజెపి ఎంపి సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఉన్న సభా హక్కుల కమిటీ ఈమేరకు సస్పెన్షన్ ఎత్తివేయాలని తీర్మానించింది. కమిటీలోని ఇతర బిజెపి సభ్యులు కూడా తీర్మానాన్ని సమర్ధించారు. ఆధిర్ రంజన్‌చౌదరి ప్యానెల్‌ముందు హాజరయి తన వివరణ ఇచ్చారు. తాను ఎవ్వరిని కించపరిచే ఉద్దేశ్యంతో ఆ వ్యాఖ్యలుచేయలేదన్నారు. మోడీజీ మణిపూర్ అంశంపై నీరవ్‌గా ఉన్నారని అన్నాను. నిరవ్ అంటే మౌనంగా ఉన్నారని అర్ధమని, తన ఉద్దేశ్యం మోడీని కించపరచాలని కాదని ఆయన తెలిపారు. తనను సస్పెండ్‌చేయాలని ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. ఆధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికమని పేర్కొంటూ కాంగ్రెస్ ఉభయసభల్లోనే కాకుండా బయట కూడా పెద్ద ఎత్తున నిరసన ప్రకటించింది.



## చైనా మ్యాప్ వివాదం..
# మోడీ చెప్పేవి అబద్ధాలని యేళ్లుగా చెప్తున్నా: రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణ విషయంలో మోడీ చెప్పే మాటలు అబద్ధమని పునరుద్ఘాటించారు. 'లడఖ్‌లో అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెబుతున్నారు. కానీ ఆ మాటలు అబద్ధమని నేను కొన్నేళ్లుగా మొత్తుకుంటున్నాను. చైనా దురాక్రమణ గురించి లఢఖ్ ప్రజలందరికీ తెలుసు. ఈ మ్యాప్ అంశం చాలా తీవ్రమైంది. వారు మన భూభాగాన్ని లాగేసుకున్నారు. ప్రధాని మోడీ దీనిపై ప్రకటన చేయాలి' అని రాహుల్ డిమాండ్ చేశారు. అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా రూపొందించిన మ్యాప్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇది సరిహద్దుల వివాదాలను మరింత రగల్చడమేనని అభిప్రాయపడింది. చైనా ఆధారాల్లేకుండా మ్యాప్‌నురూపొందించిందని స్పష్టంచేసింది. అసంబద్ధమైన వాదనల ద్వారా ఇతరుల భూభాగాలను తమవని చెప్పుకోజాలరు అని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. భారత్ కొన్నిరోజుల జి-20 శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ మ్యాప్‌ను విడుదల చేయడం విశేషం.

# ఒబిసిలకు గుజరాత్ స్థానిక సంస్థల్లో 27% రిజర్వేషన్



**అహ్మదాబాద్, ఆగస్టు 30:** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపరంగా ఒబిసి కులాలకు 27శాతం కేటాయిస్తున్నట్లు గుజరాత్‌ప్రభుత్వంప్రకటించింది. ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన ఔత్సాహిక అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుక్నుట్లు గుజరాత్ ప్రభుత్వంప్రకటించింది. పంచాయతీలు ఇతర సంస్థలు పేసా చట్టంపరిదిలోయధావిధిగా పదిశాతం రిజర్వేషన్లు అందుకుంటారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామీణప్రాంతాల్లో ఈ రిజర్వేషన్ అమలవుతుంది. గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేష్‌పటేల్ ప్రభుత్వ ప్రతినిధిగా రిజర్వేషన్ల వివరాలనుప్రకటించారు. 27శాతం ప్రకటించకముందు ఒబిసి కులాలకు పదిశాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలయ్యేది. ఒబిసి రిజర్వేషన్లప్రక్రియ ఖరారుచేసేందుకు అధికారికంగా ఎలాంటి కమిషన్ ఏర్పాటుకాకపోవడంతో ఒబిసిల్లో నిరసన ఆగ్రహం అసహనం పెరిగింది.

అలాగే ఝవేరి కమిషన్‌నివేదికను కూడా ప్రభుత్వం అమలుచేయలేదు. దీనివల్లనే వేలాదిగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలు గుజరాత్‌లో వాయిదాపడుతూ వచ్చాయి. ఈ రిజర్వేషన్లప్రకటనతో ఇపుడు ఎన్నికలకు మార్గం ఏర్పడుతోంది. రెండు జిల్లా పంచాయత్‌లు, 17 తాలూకా పంచాయత్‌లు 74 నగరపాలికలు, ఆరువేల గ్రామపంచాయతీల ఎన్నికలు ఇప్పటివరకూ పెండింగ్‌లోఉన్నాయని వాటన్నింటికీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం బుధవారం ఈ కీలక నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ఈ రిజర్వేషన్ల అమలువల్ల ఎస్సీఎస్టీ వర్గాలకు అమలవుతున్న రిజర్వేషన్లకు ఎలాంటి విఘాతం కలుగదని అన్నారు. అలాగేఎస్సీఎస్టీ జనాభా అత్యధికంగా ఉన్న గ్రామాల్లో అంటే వారి జనాభా 50శాతం కంటే ఎక్కువ ఉంటే ఒబిసిలకు ఎలాంటిరిజర్వేషన్ రాదు. ఇలాంటి జిల్లాలు తొమ్మిది ఉన్నాయి. 51 తాలూకాలు కూడా ఉన్నట్లు తేలింది.

# ఆరు నెలల్లోనే రెట్టింపయిన పర్యాటకుల సంఖ్య
### దేశ పర్యాటక స్థలాలపై విదేశీయులకు పెరుగుతున్న ఆసక్తి



**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** విదేశీ పర్యాటకుల రాక భారత్‌కు ఈ ఏడాదిలో గణనీయంగాపెరిగింది. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది 106శాతం వృద్ధి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలోనే ఈ విదేశీయుల రాక పెరిగినట్లు గుర్తించారు. పర్యాటకరంగం వృద్ధికోసం భారత్ శాయశక్తులా కృషిచేస్తోంది. దేశీయంగాను, విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింతగా పెంచుకోవాలనిచూస్తోంది. కొవిడ 19 మహమ్మారి కాలంలో పర్యాటకరంగం కుదేలయిన సంగతి తెలిసిందే. ఈఆరునెలల కాలంలోనే భారత్‌కు 43.80లక్షలమంది పర్యాటకులు వచ్చారు. అదుఏ గత ఏడాది తొలి ఆరునెలల్లో 21.24 లక్షలమంది మాత్రమే రాగా ఈసంఖ్య ఈ ఏడాది రెట్టింపయింది. దేశీయ పర్యాటక రంగంలో 2021లో 677 మిలియన్లమంది ఉన్నారు. ఈసారి 1731 మిలియన్లమంది వచ్చినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌పరంగా ఈ ఏడాది1.9 కోట్ల మంది సందర్శకులుగా వచ్చారు. ఇక వారణాసిలోనికాశీవిశ్వనాథుని దేవాలయానికి భారీసంఖ్యలో వచ్చారు. మొదటిదశ కాశీ కారిడార్ పనులను ప్రారంభించారు. ఐదులక్షలచదరపు అడుగుల విస్తీర్ణంలో కారిడార్ తొలి విడత ప్రాజెక్టుపూర్తయింది. ఇప్పటివరకూ ఈఏడాది 2.29కోట్లమంది సందర్శకులు వచ్చినట్లు వెల్లడిఅయింది. అయితే కాశీవిశ్వనాథ్‌కారిడార్ నిర్మాణం ప్రారభించినతర్వాత ఇప్పటివరకూ 10కోట్లమంది భక్తులు వచ్చారని అందరూ విదేశీ పర్యాటకులే ఎక్కువమంది ఉన్నారని సిఇఒ సునీల్‌వర్మ తెలిపారు.

# ఎన్నికల హామీ 'గృహలక్ష్మి' అమలు.. కర్ణాటకలో 1.1 కోట్ల మందికి లబ్ధి

**మైసూరు, ఆగస్టు 30:** కర్ణాటకలో అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ప్రతి కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళకు రూ.2వేల రూపాయలు నెలసరి సాయం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. గృహలక్ష్మి పథకం కింద ఈ నెలవారీ ఆర్ధికసాయం పథకాన్ని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీలు పాల్గొని ప్రారంభించారు. ఈ పథకం వల్ల కర్ణాటకలోని 1.1 కోట్లమంది మహిళలకు లబ్దిచేకూరుతుందని సిఎం సిద్ధరామయ్య ఈసందర్భంగాప్రకటించారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పెద్దలు, సిఎంతోపాటు డిప్యూటిసిఎం డికె శివకుమార్‌కూడా పాల్గొన్నారు. మైసూరులోని మహారాజా కళాశాల మైదానంలో వేలాదిమంది హాజరయిన ఈకార్యక్రమంలో గృహలక్ష్మిపథకంప్రారంభించారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఐదు హామీల్లో ఇప్పటికే మూడు అమలుచేసామని, శక్తి, గృహజ్యోతి, అన్నభాగ్య పథకాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, గృహలక్ష్మిని నాగులోపథకం కింద అమలుచేస్తున్నట్లుసిఎం సిద్ధరామయ్య వెల్లడించారు. గృహలక్ష్మి పథకానికిగాను రాష్ట్రప్రభుత్వం ఈ ఆర్ధిక సంవత్సరంలో 17,500 కోట్లు కేటాయించింది. ఇక ఐదో హామీ గా యువనిధిని కూడాప్రకటిస్తామని, ఇందుకోసం ఈపథకంలో డిగ్రీ నిరుద్యోగులకు మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 నెలసరి ఆర్ధికసాయం అందిస్తామన్నారు. ఒక విద్యాసంవత్సరంలో పరీక్షలు పూర్తిచేసి ఉద్యోగం లభించని విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఆరునెలలు పూర్తి అయినా ఉపాధిలేని వారికే ఈపథకం అందుతుందని కర్ణాటక ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ స్కీం అమలుచేస్తే ఎన్నికల్లో ప్రకటించిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ నెరవేర్చినట్లవుతుంది.





# బైడెన్‌కు మతి భ్రమించింది..
# ట్రంప్ కీలక వ్యాఖ్యలు!

**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు పూర్తిగా మతి భ్రమించిందని ట్రంప్ విమర్శించారు. మీడియా కథనాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్‌కు మతి భ్రమించిందని, ఆయన చర్యల కారణంగా భవిష్యత్తులో మూడో ప్రపంచ యుద్ధం సంభవించినా ఆశ్చర్యం లేదంటూ వ్యాఖ్యానించారు. 'దేశానికి రక్షణ కవచంలా ఉండే సరిహద్దుల విషయంలో బైడెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల దేశం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఎజె), ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అంశంలోనూ, అదేవిధంగా ఆయుధాల సమీకరణలో బైడెన్ చర్యలు దేశ భవిష్యత్తుకు హాని కలిగిస్తాయి. బైడెన్ అనాలోచిత నిర్ణయాలు, చర్యలు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చు. ఆయన మానసిక పరిస్థితి ద్వారా విపత్తు సంభవించవచ్చు' అంటూ బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గత కొన్నాళ్లుగా ట్రంప్‌ను హ్యాష్ మనీ, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులు చుట్టుముట్టిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి 20 నిమిషాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫోటో కూడా తీశారు. అనంతరం పూచికత్తుపై విడుదలయ్యారు. అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన నిలిచారు.

## శిక్ష నిలిపివేసినా ఇమ్రాన్‌కు దక్కని ఊరట..
# మరో కేసులో జైలుకే వచ్చి విచారించిన జడ్జి



**ఇస్లామాబాద్, ఆగస్టు 30:** తోషాఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను అక్కడి హైకోర్టు నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని భావించినప్పటికీ మాజీ ప్రధానికి మాత్రం ఊరట లభించలేదు. అధికారిక రహస్యాలను బహిరంగ పరిచారన్న ఆరోపణలపై నమోదైన మరో కేసుకు సంబంధించి జైల్లోనే విచారణ జరిపిన ప్రత్యేక న్యాయమూర్తి ఇమ్రాన్‌కు సెప్టెంబరు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దీంతో ఇమ్రాన్ జైలుకే పరిమి తమయ్యారు. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు. తోషాఖానా కేసులో హైకోర్టు శిక్షను నిలిపివేయడం మరో కేసులో ఆయన విచారణ ఎదుర్కోవాల్సి రావడంతో ఇమ్రాన్‌ను బయటకు తరలిస్తే భద్రతా సమస్యలు ఏర్పడతాయని అంతర్గత వ్యవహారాల శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సైఫర్ కేసుపై జైల్లోనే విచారణ జరపాలని పాక్ న్యాయశాఖ నిర్ణయించింది. దీంతో న్యాయమూర్తి అబ్దుల్ హసన్నత్ జుల్కర్నియన్ అటక్ జైలుకే వచ్చి విచారణ జరిపారు. అనంతరం ఇమ్రాన్‌కు సెప్టెంబరు 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మరోవైపు తోషాఖానా అవినీతి కేసులో ఆయనకు జిల్లాకోర్టు ఈ నెల 5న విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు సస్పెండ్ చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ఖాన్‌ను విడుదలచేయాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ అధినేత కు ఉపశమనం దొరికిందని పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ భావించినప్పటికీ, వారి ఆశలు

# రష్యా నుంచి కాలు బయటపెట్టనున్న పుతిన్..
## అరెస్టు వారెంట్ తర్వాత తొలిసారి!

**మాస్కో, ఆగస్టు 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎట్టకేలకు విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ యేడాది అక్టోబరులో ఆయన చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. బీజింగ్‌లో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు తెలిసింది. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేయనున్న తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. ఈ యేడాది అక్టోబరులో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పుతిన్‌ను ఆహ్వానించారు. ఇందుకు రష్యా అధ్యక్షుడు అంగీకరించినట్లు కూడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పుతిన్ చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. గత యేడాదికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులో నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కన్పిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో అప్పటి నుంచి ఆయన రష్యా అంతర్జాతీయ సరిహద్దులు దాటలేదు. అరెస్టు ముప్పు నేపథ్యంలో ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకాలేదు. ఇక సెప్టెంబరులో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే జి-20 దేశాధినేతల సమావేశానికి హాజరుకాబోనని ఇప్పటికే వెల్లడించారు. ఐసిసి నిబంధనలను భారత్ అమలు చేయాల్సిన అవసరం లేనప్పటికీ, పుతిన్ ఆ సదస్సుకు వచ్చేందుకు విముఖత చూపించారు. అలాంటిది ఇప్పుడు అక్టోబరులో చైనా వెళ్లేందుకు సిద్ధమవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన నాటి నుంచి పుతిన్ అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియెట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా ఇప్పటి వరకు మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఇక కీవ్‌పై యుద్ధానికి కొద్ది రోజుల ముందు గతేడాది ఫిబ్రవరిలో పుతిన్ చైనాలో పర్యటించారు.



## ఫ్యాక్టరీ విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

**మోరేనా(ఎంపి), ఆగస్టు 30:** మధ్యప్రదేశ్‌లోని మోరేనా జిల్లాలో విషవాయువు పీల్చడం వల్ల ఐదుగురు కార్మికులు చనిపోయారు. ఒకఫ్యాక్టరీలోని ట్యాంకునుంచి ఈ వాయువు వెలువడిందని, బుధవారం ఉదయం 11 గంటలకు ఈసంఘటన చోటుచేసుకన్నట్లు తేలింది. ఇద్దరు కార్మికులు ఈ ట్యాంకుపైకి ఎక్కి తనిఖీ చేసేందుకుప్రయత్నించారని, వారికి విషవాయువు సోకడం వల్ల మృతి చెందినట్లు మోరేనా ఎస్డీఎం భూపేంద్రసింగ్‌కు స్వాహ్ తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ లోనే ఉన్న మరో ముగ్గురు కార్మికులు కూడా ఈ విషవాయువు పీల్చడం వల్ల మృతిచెందారని తేలింది. వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించామని, అప్పటికే వారు చనిపోయినట్లు సివిల్‌సర్జన్‌గజేంద్రసింగ్ తోమర్ చెప్పారని ఎస్డీఎం తెలిపారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి విచారణకు ఆదేశించామని, దర్యాప్తుకోసం కేసు నమోదుచేస్తున్నట్లు కూడా తెలిపారు.

# పుణేలో ఘోర అగ్నిప్రమాదం: నలుగురు కుటుంబసభ్యులు మృతి

**పుణె, ఆగస్టు 30:** ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాపులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మహారాష్ట్రలోని పుణె జిల్లాలోని పింప్రి చించ్‌వాడ్ పట్టణంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పంప్రి చించ్వాడ్‌లోని చిఖ్లీ ప్రాంతంలోని పూర్ణా నగర్‌లోని పూజా హైట్స్ భవనంలో ఉన్న దుకాణంలో ఉదయం 5:30 గంటలకు ఈ సంఘటన జరిగింది. దీంతో భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న హార్డ్‌వేర్ షాప్ మెజ్జనైన్‌పై నిద్రిస్తున్న ఇద్దరు మైనర్లు సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మంటలను ఆర్పి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని చిమ్నారం చౌదరి (48), నమ్రతా చిమ్నారం చౌదరి (40), భవేష్ చౌదరి (15), సచిన్ చౌదరి (13)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ప్రమాదం షార్ట్-సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.



డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు వినతిపత్రం సమర్పిస్తున్న కేబుల్ ఆపరేటర్లు

## అంతరాయం లేకుండా ఎపి ఫైబర్ సేవలు : డిప్యూటీ సిఎం కొట్టు

**తాడేపల్లిగూడెం,ఆగస్టు30,ప్రభాతవార్త:** ఏపీ ఫైబర్ నెట్ సేవలు అంతరాయాన్ని నివారించాలని కోరుతూ పలువురు కేబుల్ ఆపరేటర్లు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణను కలిసి విన్నవించారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమరి ్పంచారు. సుమారు గత ఆరు నెలలుగా ఏ.పి.ఫైబర్ సేవలు ప్రతీ రోజు పది గంటలు ఆగిపోయి అంతరాయం కలుగుతోందని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనివలన తమ వినియోగదారులు మరో నెట్‌వర్క్ కు మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏ.పి.ఫైబర్ అంతరాయం వలన తమ కనెక్షన్లు తగ్గిపోతున్నాయని ఆందోళన చెందారు. దీనిపై ఏ.పిఫైబర్ టెక్నికల్ టీమ్ కు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదని తెలియజేసారు. ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ స్పందించి కేబుల్ ఆపరేటర్ల సమక్షంలోనే ఏ.పి.ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూధన్ రెడ్డితో ఫోనులో మాట్లాడి ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు డి.బుజ్జినాయుడు, పి.దుర్గారావు, ఆర్.శివకృష్ణ, కె.మురళి, జి.కె.వి.సుధాకర్, పి.వి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దస్తావేజులేఖరులు

## ఆన్‌లైన్ ప్రిటింగ్ రిజిస్ట్రేషన్ పత్రాలు వృధా

### దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

**పుంగనూరు,ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త ఆలోచన అంటూ ప్రైమ్ 2.0 విధానాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని,ఈవిధానం ద్వారా వచ్చే ప్రింట్‌లన్నీ ఒకేలా ఉండడంతో దీనిని బ్యాంకులు,కోర్టులు అంగీకరిం చవని,దీని వల్ల ప్రజల ఆస్తులకు భద్రత,రక్షణ ఉండబోదని దస్తావేజులేఖరుల సంఘ రాష్ట్రనాయకులు, పుంగనూరు సబ్‌డివిజన్ నాయకులు కాసలనాటి రామమూర్తి,పూల త్యాగరాజులు పేర్కొన్నారు.బుధవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్ సమ్మెకు దిగారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్షుడు కాసలనాటి రామమూర్తి,కోశాధికారి పూల త్యాగరాజులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బుధ, గురు వారాలు రెండురోజుల పాటూ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద దస్తావేజులేఖరులు పెన్‌డౌన్ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వము పూర్తిగా అసం బద్ధమూ, ఆచరణీయం కాని ప్రైమ్ 2.0 విధానం ద్వారా ఆన్‌లైన్ ప్రింటింగ్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఈయితే ఈ విధానంలో ఆస్తుల కొనుగోలు దారులకు ఆన్‌లైన్‌ద్వారా తీసిచ్చే ప్రింట్‌నే ఒరిజినల్‌గా భావించాల్సి వస్తుందన్నారు. నేటి సాంకేతిక పరిస్థితుల కాలంలో అనేక మోసాలకు పాల్పడుతున్న నేరస్తులు ఇటువంటి విధానం ద్వారా సులభంగా అనేక నకిలీ పత్రాలు రూపొందించగలరని,దీనివల్ల ప్రజా ఆస్తులకు దారుణమైన ఆపద వాటిల్లబోతోందని వారు ఆందోళన చెందారు. తరతరాలుగా వస్తున్న దస్తావేజు వ్రాయడం అనేపద్ధతి వల్ల ఇప్పటివరకు ప్రజాస్తులకు ఎటువంటి ఆపద,నష్టమూ వాటిల్లలేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇదివరకే ఇటువంటి సాహసమొకటి చేసిందని,దాని పర్యవసనంగా అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని కూడా వారు గుర్తుచేశారు. దీంతో పాటూ ఆన్‌లైన్ ప్రింటింగ్ విధానం వల్ల రాబోయే కాలంలో నకిలీబెడద తీవ్రతరమౌతుందన్నారు. ఈమేరకు నిరసన పత్రాన్ని వారు స్థానిక సబ్‌రిరిస్ట్రార్ బాలాజీకు అందచేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.దస్తావేజు లేఖరుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరుతూ పిఎంకే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్‌కు వినతిపత్రం అందచేశారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి

## నిరంతరం వాసవి వనిత క్లబ్‌ల సేవలు

### ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి

**తాడేపల్లిగూడెం,ఆగస్టు30,ప్రభాతవార్త:** వాసవి వనిత క్లబ్‌లు సేవా పరంపర నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఒక రోజు పర్యటన నిమిత్తం వచ్చిన ఆమె పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో ఆమె మాట్లాడారు. 32 జిల్లాల్లో వాసవి వనిత క్లబ్ విస్తరించి ఉందని, సేవా కార్యక్రమాలు అమలులో ఈ జిల్లా అగ్రభాగాన ఉందన్నారు. సమాజంలో నిరుపేదలకు ఆదుకునేందుకు వాసవి వనిత క్లబ్‌లు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. తాడేపల్లిగూడెం వాసవి వనిత క్లబ్ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ముందంజలో నిలిచిందన్నారు. జోన్ ఛైర్‌పర్సన్ నున్న శ్రీనాగలక్ష్మి మాట్లాడుతూ 62సంవత్సరాల చరిత్రలో మొదటిసారి ఒక మహిళ అంతర్జాతీయ అధ్యక్షురాలు కావడం చాలా ఆనందదాయకమన్నారు. తాడేపల్లిగూడెం వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఆల పాటి అచ్యుతలక్ష్మి మాట్లాడుతూ తాము ఈ సంవత్సరం ఇన్ని కార్యక్రమాలు చేయడానికి సహ కరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి నాగసూరి మురళీమోహనరావు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ గాదంశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మండవల్లి చెన్న నాగేంద్రరావు, పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్, ఆలయ కార్యదర్శులు ఆలపాటి చిన్నా, కె.శ్యామ్, కోశాదికారి నున్న బాల త్రిపుర సుందరరావు ప్రభృతులు హాజరయ్యారు.

## కళాకారులకు,సాంకేతిక నిపుణులకు గుర్తింపు కార్డులు

### ఎపిఎఫ్‌డీసీ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి

సెప్టెంబరు 19 నాటికి నంది నాటకాలకు

తుది ప్రదర్శనలు ఎంపిక

సభ్యత్వాలు,ఐడీ కార్డుల కోసం కమీషన్లుండవు

అల్లు అర్జున్ మంచివాడు,అవార్డు రావడం

అభినందనీయం



**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కళాకారులకు అండగా ఉంటామని,వారందరికి గుర్తింపు కార్డులు,పలు సదుపాయాలు కల్పిస్తామని ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి వెల్లడించారు.ఇందుకోసం వారి నుంచి సభ్యత్వ రుసుముగాని కమీషన్ తీసుకోమని స్పష్టం చేసారు.నంది నాటక అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉత్తమ కళాకారులను ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.118 దరఖాస్తుల్లో 39ని తుది ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు.తుది ప్రదర్శనకు సెప్టెంబరు 19 కల్లా కళాబృందాలను ఎంపిక చేస్తామన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఐదు విభాగాల్లో నంది అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావులేకుండా ఉత్తమ కళాకారును ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.బుధవారం పోసాని మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో కళాకారులకు, టెక్నిషియన్లుకు అందరికి అండగా నిలిచే దిశలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా సినిమా,బుల్లితెర కళాకారులకు,సాంకేతిక నిపుణులకు ఐడీ కార్డులు ఇస్తామన్నారు.దాని వల్ల బయటవారికి ఆర్టిస్టుల ఎంపిక సులభతరమవుతుందన్నారు., సినిమా రంగంలో మా అసోషియేషన్ ఉందని కానీ, అక్కడ సభ్యత్వం కావాలంటే డబ్బులివ్వాలనా న్నారు.ఇతర అసోషియేషన్‌లోను డబ్బులు తీసుకుంటారన్నారు.కానీ ఇక్కడ ఒక్క రుపాయి కుడా కమీషన్ తీసుకోమన్నారు.జూనియర్ ఆర్టిస్టులు ఎంతో కష్టపడుతున్నా వారి డబ్బు సగం ఏజెంటే తింటున్నాడన్నారు.వారికి రూ.400 ఇస్తే అందులో ఎజెంట్ కమీషన్ తీసుకుంటున్నాడు, కాబట్టి ఏజెంట్లు మధ్యవర్తిత్వమే వద్దు అన్నాడు,డైరెక్టర్ ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తే కళాకారుల వివరాలన్ని వస్తాయన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా సినిమాలు చేయాలన్నారు.వారికి ఇంకా ఎటువంటి రాయితీలు ఇవ్వాలన్నదే ఆలోచిస్తున్నామన్నారు.అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడి అవార్డు రావడంపై ఆయన స్పందిస్తూ బన్నీ చాలా మంచివాడన్నారు.నన్ను ఎంతో అభిమానిస్తాడన్నారు. ఓసారి నాకు రూ.5లక్షలు ఇచ్చాడన్నారు.నాకెందుకిచ్చావని అడిగితే మీరు డబ్బు వృధా చేయరన్నారు. చాలా మంది ఆపరేషన్ చేయించారు.అది నాకు తెలుసు,మీరు మంచివనికై ఉపయోగిస్తారు.అందుకే ఇచ్చానన్నారు.ఆ డబ్బును ఆర్థిక స్తోమత లేని చదువు ఆపేసిన ముగ్గురు విద్యార్థులకు,చెరో లక్షన్నర ఇచ్చాన న్నారు. దాన్ని చదువు కోసం వాడమని చెప్పాను. మిగిలిన రూ.50వేలను మళ్ళీ ముగ్గురికి పంచేసి కొత్త బట్టలు కొనుక్కోమన్నాను.ఈ డబ్బులిచ్చింది అల్లు అర్జున్,ఆయనకు కృతజ్ఞతలు చెప్పమని లైవ్‌లో పిల్లలతో థ్యాంక్స్ చెప్పించినట్లు పోసాని తెలిపారు.నంది నాటకాలకు సంబంధించిన ఆయన ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి జ్యూరీ సభ్యులతో సమావేశమై ప్రాథమిక పరిశీలనకు సభ్యులు అనుసరించాల్సి తీరును వివరించారు.పద్యనాటక విభాగానికి సంబంధించిన న్యాయ నిర్ణేతలు తమ పర్యటనను సెప్టెంబరు 8న, కర్నూలు నుండి ప్రారంభించి 18వ తేదీతో విశాఖలో ముగిస్తామన్నారు.సాంఘిక నాటకం,యువజన నాటిక విభాగం న్యాయనిర్ణేతలు సెప్టెంబర్ 10న పిఠాపురంలో ప్రారంభమై,18వ తేదీతో కర్నూలులో తమ పర్యటనను ముగిస్తారన్నారు. కర్నూలులో తమ పర్యటనను ముగిస్తారన్నారు. అదే విధంగా సాంఘిక నాటికలు, బాలల నాటికల న్యాయ నిర్ణేతలు సెప్టెంబరు 7న అనంతపురంలో ప్రారంభమై 18వ తేదిన విశాఖపట్టణంలో తమ పర్యటన ముగిస్తారన్నారు. తుది ప్రదర్శనకు అర్హమైన కళా బృందాలను సెప్టెంబరు 19న ప్రకటిస్తామన్నారు. నాటకరంగ తెలుగు రచనలకు సంబంధించి ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ(చీరాల),ఆచార్య ఎన్‌వి కృష్ణారావు(గుంటూరు), న్యాయ నిర్ణేతలుగానియమించామన్నారు. పద్యనాటక విభాగానికి కురుటి సత్యనాయుడు(విశాఖ),ఎమ్.కుమార్‌బాబు(తెనాలి),మెతకపల్లి సూర్యనారాయ యాదవ్(ఏలూరు),సాంఘిక నాటకం,యువజన నాటికకు ఆకుల మల్లేశ్వ రరావు(తిరుపతి), పి.శివప్రసాద్(విశాఖపట్టణం), ఎస్ఆర్ఎస్ ప్రసాద్( పొద్దుటూరు), సాంఘికబాలల నాటికవిభాగానికి డాక్టర్ కెజి వేణు(విశాఖ),డా.దాసిరి నల్లన్న(తిరు పతి), పి.సుమ(సుబ్రహ్మణ్యంఒంగోలు),న్యాయనిర్ణేతలుగా నియమించడం జరిగిందన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కరోనా కన్నా కరువు ప్రమాదకరమని అనంతపురం ఉమ్మడి జిల్లాలో పూర్తి స్థాయి వర్షాభావ పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. కరువు నివారణకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం అనంతపురంలోని ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువును జయించే ప్రణాళికలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో కొద్ది మొత్తం సాగుచేసిన వేరుశనగ, ఆముదం పంటను రక్షించుకునే చర్యలపై చర్చించారు. గతంలో జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు మళ్లీ దాపురించాయని వాటిని ఎలా ఎదుర్కోవాలో విభిన్న ప్రణాళికలు రచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. పంటకు నీరు అందించే ప్రణాళికు చేపట్టాలన్నారు. ఎలినినో ప్రభావంతో దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర ్పడిన కారణంగా అనంతపురం జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, జిల్లాలో 84 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. సీనియర్ శాస్త్రవేత్త వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జిల్లా రైతులకు వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని వేరుశనగ పంటను తగ్గించి చిరుధాన్యాలను సాగుచేయాలని సూచించామని అయినప్పటికి చాలా మంది రైతులు వేరుశనగ వైపే వెళుతున్నారన్నారు. వాతావరణ పరిస్థితులను మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి డ్రాప్లర్ రాడర్‌ను జిల్లాలో ఏర్పాటు చేయగలిగితే ఖచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించగలిగేందుకు అవకాశం వుంటుందన్నారు. ఉరవకొండ ప్రాంతానికి చెందిన మహిళా రైతు గంగమ్మ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తాము సాగుచేసిన పంట పూర్తిగా నష్టపోయామని ప్రభుత్వాలు కనీసం ఇప్పటికైనా రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పశువుల మేతకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రక్షక తడుల



రైతుల సమస్యలను వివరిస్తున్న మహిళా రైతు గంగమ్మ సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాస్త్రవేత్త సహదేవరెడ్డి

వైపు కానీ రెయిన్‌గన్‌ల గురించి కానీ ఆలోచించడం లేదని ఆవేదన వ్య క్తం చేశారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ద్వారా జిల్లాలోని ఐదు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ కిందకు తీసుకుని దాదాపు 6 ఎకరాల పంట కాపాడగలిగామని ఏఎఫ్ఎ కళాశాల సిబ్బంది తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి గేయానంద్, సిపిఎం నాయకుల రాంభూపాల్, రామిరెడ్డి, టిడిపి నాయకులు సరిపూటి రమణ, బిజెపి నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, రైతు సంఘం నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరభద్రారెడ్డి, సురేంద్రారెడ్డి, జనవిజ్ఞానవేదిక డాక్టర్ ప్రసూన, రిటైర్డ్ తహశీల్దార్ శిలా జయరామప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో భార్యభర్తలు మృతి, మరొకరి పరిస్థితి విషమం

### ఏనుగును బంధించడానికి కుప్పం నుండి కుంకీలు రాక

**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో బుధవారం ఓ ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. మండలంలోని 190 రామాపురం దళితవాడకు చెందిన భార్యభర్తలు వెంకటేష్(52), సెల్వి(48)లపై ఒంటరి ఏనుగు దాడి చేసి వారిని హతమార్చింది. అంతకుముందు ఈ ఏనుగు బసవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కార్తిక్(30)పై మామిడితోటలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడిన కార్తీక్ పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా వుంది. కార్తీక్ ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అటవీ ప్రాంతం నుండి గుడిపాల మండలంలోని గ్రామాల్లోకి ప్రవేశించిన ఈ ఒంటరి ఏనుగు బుధవారం తెల్లవారుజాము నుండి రాత్రి వరకు ఇటు అధికారులు, అటు ప్రజలను ముప్పతిప్పలు పెడుతోంది. ఈ ఏనుగును ఎలాగైనా నివాస ప్రాంతాల నుండి అడవిలోకి తీసుకెళ్ళడానికి అటవీశాఖ అధికారులు, పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలితం ఇవ్వడం లేదు. ఒంటరి ఏనుగు అడవిలోకి వెళ్ళకుంటే కుప్పం నుండి శిక్షణ పొందిన ఏనుగులు(కుంకీ)లను తీసుకువచ్చి పట్టివేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళెం అటవీ ప్రాంత పరిసరాల్లో బుధవారం తెల్లవారుజాము రెండు ఏనుగులు హల్‌చల్ చేశాయి. ఈ రెండు ఏనుగుల్లో ఒక ఏనుగు మళ్ళీ అటవీ ప్రాంతంలోకి వెళ్ళిపోగా దారి తప్పిన రెండవ ఏనుగు ఒంటరి అయ్యింది. ఈ ఒంటరి ఏనుగు గుడిపాల మండలంలోకి ప్రవేశించింది. తెల్లవారుజాము 5.30 గంటల ప్రాంతంలో బసవపల్లి గ్రామ పరిసరాల్లోని మామిడి తోటలో ఒంటరి ఏనుగు వుండటం అదే గ్రామంకు చెందిన కార్తీక్ చూసి స్నేహితులను పిలుచుకొని వెళ్ళాడు. ఈ క్రమంలో ఏనుగు కార్తీక్‌పై దాడి చేసి తొండంతో విసిరి కొట్టింది. ఇది చూసి కార్తీక్ స్నేహితులు అక్కడి నుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయి ఈ విషయంను గ్రామస్తులకు చెప్పారు. గ్రామస్తులు అటవీ, పోలీసు శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు ఉదయం 6.30 గంటలకల్లా సంఘటనా స్థలం చేరుకొన్నారు. ఏనుగును ఎలాగైనా అటవీ ప్రాంతంలోకి తరిమివేయాలని భావించి అటవీశాఖ, పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్న క్రమంలో ఏనుగు కట్టకిందపల్లె మీదుగా వెళ్తుండగా దాని దారి మళ్ళించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏనుగు 190 రామాపురం దళితవాడుకు చెందిన భార్యభర్తలు వెంకటేష్, సెల్విలు తమ వ్యవసాయ పొలంలో కలుపు తీస్తుండగా వారిపై దాడి చేసి ఏనుగు వారిని కిరాతకంగా కాళ్ళతో తొక్కి, తొండంతో కొట్టి కిరాతకంగా చంపివేసింది. అప్పటికే కోపోద్రిక్తంగా వున్న ఒంటరి ఏనుగు పరిసరాల్లో కన్పించిన రెండు పశువులపై దాడి చేసి చంపివేసింది. ఏనుగు చంపివేసిన మృతదేహాలను వెంకటేష్ కుటుంబ బం ధువులు చిత్తూరు-వేలూరు రహదారిపై తీసుకెళ్ళి న్యాయం కోసం ధర్నా చేశారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి, డిఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డిలు మృతదేహాలతో బంధువులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మృతి చెందిన ఒకొక్కరికి ప్రభుత్వం రూ.5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి మృతి చెందిన ఇద్దరికి తన సొంత నిధులు రూ.2లక్షలు చెల్లించారు. ఏనుగు గ్రామాల్లోకి వెళ్ళకుండా డిఎఫ్‌ఓ చైతన్యకు మార్‌రెడ్డి, ఫారెస్ట్‌కన్జర్‌వేటర్ నాగేశ్వరరావు, వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశం కర్‌రెడ్డి, వెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ స్వప్న, తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ రాజశేఖర్ తదితరులు చర్యలు తీసుకొంటున్నారు.



## ఇంజినీరింగ్ విభాగం పని తీరు మార్చుకోవాలి: పనుల్లో వేగం పెంచాలి: ఛైర్మెన్ సమీక్ష

**శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి,స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుదలగా ఉన్నారు.కానీ శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారుల తీరు బాధాకరంగా ఉందని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.బుధవారం పరిపాలనా భవనంలోని చాంబర్‌లో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా పలు అబివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.పనుల్లో వేగం పెంచాలన్నారు.దేవస్థానంకు నిధులకు కొరత లేదు.మరి ఎందుకు పనులు నత్తనడకన సాగుతున్నాయి? అని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అధికారులు తమ తీరు నుమార్చుకోవాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో నిత్యం ఎందుకు పరిశీలించటం లేదని ప్రశ్నించారు.

**వర్షాలు వస్తున్నాయి?వరదరాజస్వామి ఆలయ నిర్మాణం రాయి తెప్పించండి:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టత్మకంగా పురాతన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాలు రూ.10కోట్లతో చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన పనులకు సంబంధించి రాళ్ళను కుప్పం నుంచి తెప్పిస్తున్నారు. ఇక్కడ ఆలయం 15లేయర్స్‌తో చేపట్టడం జరిగింది. అయితే నాల్గవ లేయర్ పనులు జరుగుతున్నాయని అక్టోబర్ నుంచి వర్షాలుమొదలౌతున్నాయి.కుప్పం నుంచి రాయిని తెప్పించి స్కిట్ కళాశాల వద్ద లేదా లోబావిలో ఏర్పాటు నిల్వ చేసుకోవాలని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. ఇక ముత్యాలమ్మగుడి వద్ద రూ.40లక్షలతో పునర్నిర్మాణం చేపట్టుటకు టెండర్లు పిలిచారు. పనులు ఎప్పుడు చేపడతారు? ఎప్పుడు పనులు చేపడతారని ప్రశ్నించారు.నవంబర్‌లో కొత్త ఆలయం నిర్మించి గంగమ్మజాతరను నిర్వహించాలని యోచిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

**సన్నిధి వీధి పనులు చేపట్టండి:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా దిగువ సన్నిధివీధిలో నిర్మిస్తున్న రూ.40లక్షలతో కాలువ నిర్మాణం పనులను సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు కాలువ నిర్మాణం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. త్వరలోనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టుటకు అంచనాలు తయారు చేస్తున్నామని వివరించారు. అక్కడ సిమెంటు రోడ్డును నిర్మించాలని ఛైర్మెన్ ఇంజనీరింగ్ అదికారులను సూచించగా మొదట తారురోడ్డు నిర్మిద్దామని సలహా ఇచ్చారు.ఇప్పటికే కాలువ నిర్మాణం పూర్తి అయ్యిందని విద్యుత్ పోల్స్‌ను తొలగిస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.కాగా నిర్మాణంలో ఉన్న లోబావి రోడ్డు పనులను సత్వరంగా పూర్తి చేయాలని ఛైర్మెన్ శ్రీనివాసులు సూచించారు.సమీక్షల్లో ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇలు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

## యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజామద్దతుకు తార్కాణం

### లోకేష్ యువగళం' 200 రోజుల సందర్భంగా అచ్చెన్నాయుడు వ్యాఖ్య

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అకుంఠిత దీక్షతో తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ చేపట్టిన' యువగళ' పాదయాత్రం 200 రోజులకు చేరుకుని ఆయన లోకప్రియనేత అయ్యారని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్పందించారు. లోకేష్ పాదయాత్ర ఊహించిన దానికంటే విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు.. వినూత్న రీతుల్లో ప్రజలతో ఆయన మమేకం అవుతున్నారని పేర్కొనానరు. ఈ యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజా మద్దతుకు తార్కాణమని అన్నారు. యాత్ర విజయంపై అనుమానాలు పటాపంచలయ్యాయని, స్వయం ప్రకాశిత నాయకుడిగా లోకేష్ ఆవిర్భవించారన్నారు. తెదేపా భావినాయకత్వం ప్రశ్నకు దొరికి సమాధానమే లోకేష్ అని వ్యాఖ్యానించారు.దాదాపు పదేళ్ల క్రితం రాజకీయ అడుగులు వేసి, ఒకసారి మాత్రమే ఎమ్మెల్సీగా ఉండి తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుమారిడిగా గుర్తింపు ఉన్నా, లోకేష్ నేడు స్వయం ప్రకాశితుడై భాసిస్తున్నారన్నారు. 400 రోజుల్లో 4వేల కిలోమీటర్ల దూరం నడిచి ప్రజలతో మమేకమై వారు పడుతున్న కష్టనష్టాలను సమగ్రంగా అవగాహన చేసుకోవటానికి యువగళం పాదయాత్ర చేస్తానని గత ఏడాది చివరిలో లోకేష్ ప్రకటించినట్లు అందరూ ఆశ్చర్యపోయారన్నారు. అధికార పార్టీవారు అయితే ఆయన పాదయాత్ర విఫలం కావాలని కూడకోరుకున్నారని అన్నారు. పెద్ద అంచనాలు లేకుండా ప్రారంభమైన లోకేష్ యువగళం యాత్ర మొదటి కొద్దిరోజుల్లోనే తన ప్రభావాన్ని చూపించిందన్నారు. జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన ఆయన పాదయాత్ర ఇవాల్టికి 200 రోజులుపూర్తిచేసుకుం దన్నారు.ప్రజాధరణను పెంచుకుంటూ ఒకప్రభంజనంలా మారి సాగుతోందన్నారు.

### నేడు రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ యాత్రలు: టిడిపి పిలుపు

**అమరావతి, ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్' యువగళం' పాదయాత్ర నేటికి 200 రోజులు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 3 కి.మీ మేర సంఘీభావ పాదయాత్రలు నిర్వహించాలని తెదేపా పిలుపు నిచ్చింది.200 రోజులుగా సాగుతున్న పాదయాత్ర ఇప్పటికి 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710 కిమీ పూర్తిచేసుకుందని పార్టీ పేర్కొంది.

## బిజెపీ,టీడీపీ కలవాలని అనుకుంటే ఎవరు ఆపుతారు?

### వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల



**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ,బిజెపిని కలవాలని అనుకుంటే ఎవ్వరు ఆపుతారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.ఎన్టీఆర్ రూ.100 నాణం విడుదల సాకుతో రాష్ట్రపతి భవన్‌లో బిజెపి నాయకురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి, చంద్రబాబులు రాజకీ యాలు చేసారన్నారు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపిని, టీడీపీని కల్పడానికి పురంద్రేశ్వరి కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.ఆమె నిజరూ పం ఇప్పుడు బయటపడుతుందన్నారు.ఆమె ప్రవర్తనకు ఎన్టీఆర్ ఆత్మఘోషిస్తుందన్నారు.లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ లక్షలమంది అధికారికంగా పెళ్ళి చేసుకున్నారు. లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ ధర ్మపత్నిగా ప్రజలు ఒప్పుకున్నారన్నారు. ఎన్టీఆర్ నాణం విడుదల సందర్భంగా ఆమెను పిలవకుండా ఎన్టీఆర్ ఆత్మక్షోభకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేసారన్నారు.చంద్రబాబు సొంత గుర్తింపు లేదన్నారు. ఎన్టీఆర్ పేరు,పార్టీ వాడుకున్నారని విమర్శించారు.చంద్రబాబు బఫూన్‌కి ఎక్కువ, జోకర్‌కి తక్కువ అంటూ సెటైర్లు వేసారు.చంద్రబాబు గేట్లు తెరిస్తే వైకాంగ్రెస్ పార్టీ ఉండదని చంద్రబాబు పరాచికరాలు ఆడుతున్నారన్నారు. పవన్ కల్యాణ్,బిజెపీ పొత్తు ఉహగానాలు లేకుంటే లోకేష్ పాదయాత్ర క్యాడర్ రారన్నారు. చంద్రబాబుకు దేని మీద నమ్మకం లేదన్నారు. చంద్రబాబుకి దేని మీదా నమ్మకంలేదన్నారు. ఢిల్లీవెళ్ళి చంద్రబాబు జేపీ నడ్డాతో ఒంగి.ఒంగి నంగి గా మాట్లాడన్నారన్నారు.చంద్రబాబుతిట్టి,గంటలో కాళ్ళు పట్టుకోగలడన్నార న్నారు. మోడీ కుటుంబాన్ని కుడా చంద్రబాబు గతంలో తిట్టారని సజ్జల గుర్తు చేసారు.

## ఎమ్మెల్యే జ్యోతుల కుమార్తె వివాహానికి సీఎం జగన్

### - ఇర్రిపాకలో వధూవరులను ఆశీర్వదించిన జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జగ్గంపేట, ఆగష్టు30, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే స్వగృహం ఇర్రిపాకకు సిఎం జగన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు దంపతులు సీఎం జగన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ జగన్ నూతన వధూవరులను ఆశీర్వదించి కొద్దిసేపు ముచ్చటించారు. సీఎం జగన్‌కి మహిళా సోదరులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అధికారికంగా బుధవారం ఉదయం 11:20కి రావాల్సి ఉండగా 12గంటలకు ఇర్రిపాక చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, కాకినాడ ఎంపి వంగా గీత, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఎపి బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తదితరులు

## మెడికల్ అడ్మిషన్లలో రిజర్వేషన్‌వర్గాల విద్యార్థులకు న్యాయం చేయండి

### మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ వినతి

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరుతూ బుధవారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్లకు మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఎపి బిసి సంక్షేమం అధ్యక్షుడు కేసన శంకరరావు వినతిపత్రం అందజేశారు. తక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్‌లో, ఎక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరీలో ఎంబిబిఎస్ సీట్లను కేటాయించటాన్ని అరికట్టాలని కోరారు..రాష్ట్రంలో మెడికల్ అడ్మిషన్లలో పారదర్శకత కోసం హైకోర్టు సూచన మేరకు 2020లో రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సభ్యుల హైపర్ కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి ఎపి ప్రభుత్వం జివో నెం 151న జారీ చేసిందన్నారు. ఆ జీవోను అనుసరించి వన్‌టైం ఆల్ ఆప్షన్స్ అనే విధానం అమలులోకి తెచ్చిందన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు ఎంబిబిఎస్ అడ్మిషన్స్ రెండో రౌండ్ నుంచి ఈ జీవోను సక్రమంగా అమలు చేయకపోవటం వల్ల ప్రతిఏటా రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థులు 100 మెడికల్ సీట్లను నష్టపోతున్నారని తెలిపారు. జీవో 550, జీవో 111లను అనుసరించి ఓపెన్ కాంపిటీషన్ సీట్లను తొలుత భర్తీచేయాలని కోరారు.ప్రస్తుతం రెండవ రౌండ్ మెడికల్ అడ్మిషన్స్‌లో అన్ని జీవోలను సక్రమంగాఅమలుచేసి అన్నివర్గాల విద్యార్థులకు న్యాయంచేయాలని కోరారు. కార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీకిచెందిన బిసి రాష్ట్రనాయకుడు కొలుకొండ శివాజీ తదితరులున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

గురువారం, 31 ఆగస్టు 2023


# అందరికీ అత్యంత ఆప్తుడు మా గాజువాక ఎమ్మెల్యే



## అత్యంత నిరాడంబరుడు తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

అందరికీ అత్యంత అప్తుడు అత్యంత నిరాడంబరుడు మా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అని గాజువాక ప్రజలు ఆయనను కొనియాడారు. ఆణిముత్యం లాంటి ఎమ్మెల్యే మాకు దొరకడం చాలా అదృష్టం పోస్టులు పదవులు అనేది మిగతా 11లో

# జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన ఆడారి


11లో

# నగర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదర సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీక, సౌభ్రాతృత్వానికి ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి అని ఈ సందర్భంగా అక్కచెల్లెల్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

## రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

జగదాంబ, ఆగస్టు 30, ప్రభాతవార్త

నవరత్నాలు-పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే 5 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తయినట్టు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాలపై స్పందించారు. ఈమేరకు అనతి కాలంలోనే గొప్ప లక్ష్యాన్ని చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. మరోవైపు పేదల ఇళ్ళ నిర్మాణం ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన టిడిపికి అతి కొద్ది సమయంలోనే సాధించిన ఈ పురోగతి పెద్దగుణపాఠం అవుతుందన్నారు.

**జగన్ పాలనలో 207 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు:**

జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలో రికార్డుస్థాయిలో 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని, నెలకు రూ.3.300 కోట్లు జీతాల కోసం ఖర్చు చేస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామనిచెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ళపాలనలో కేవలం 34 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, జీతాలకోసం నెలకు రూ.1100 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్టు తెలిపారు.

**గ్యాస్ ధర తగ్గింపును స్వాగతిస్తున్న వైఎస్సార్సీపి**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం మధ్య తరగతి ప్రజలకు పెద్దఎత్తున ఊరట కల్గిస్తుందని పేదల సంక్షేమం కోరుతూ తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్సీపి స్వాగతిస్తోందని అన్నారు. సిలిండర్ ధర తగ్గడం ద్వారా మిగిలిన ఆ ధనం మిగతా 11లో



# విశాఖ రైల్వే సంబంధిత సమస్యలపై బిజెపి ఎంపీ జీవీఎల్ రైల్వే డిఆర్‌ఎంతో భేటీ




విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

సాధారణ బోగీల పెంపు దువ్వాడలో వందే భారత్, దురాంతో ఎక్స్ప్రెస్ రైళ్ల స్టాప్‌లను విశాఖపట్నం రైల్వే సంబంధింత వివిధ సమస్యలపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖ రైల్వే డిఆర్‌ఎంతో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైళ్ల స్టాప్‌లను దువ్వాడ, వందేభారత్ దురాంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్‌లు వుండాలని జీవీఎల్ కోరారు. బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంట్ నుంచి జడ్‌ఆర్‌యుసిసి సభ్యునిగా నియమింపబడిన అనంతరం నూతన డిఆర్‌ఎం మిగతా 11లో



చైర్మన్ ఆఫ్ ది పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఆన్ ట్రాన్స్పోర్ట్ టూరిజం అండ్ కల్చరల్‌గా నియమితులైన వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డిని తాడేపల్లిలోని వారి క్యాంప్ ఆఫీస్ వద్ద కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ (విశాఖపట్నం ప్రభాతవార్త)

# రీతి సాహా కేసులో దర్యాప్తు ముమ్మరం

## హాస్టల్ యాజమాన్యం, బైజూస్-ఆకాష్ సంస్థల పాత్రపై దర్యాప్తు


10లో

# మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో నిందితుడికి ఏడాది జైలు

వార్త 10లో...

# మహిళా పక్షపాతి పార్టీ టిడిపి

## తెలుగుదేశం పార్లమెంట్ ఇంచార్జి ఏం శ్రీభరత్



11లో

# స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐ మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

- పారదర్శకంగా పోలీసు నియామ పరీక్షల నిర్వహణ - విశాఖపట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ - కైలాసగిరి ఏఆర్ పోలీస్ మైదానంలో మహిళా అభ్యర్థులకు...


10లో



# వివిధ రకాల అసోసియేషన్లు సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహణ

## రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు



విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీమ్‌షిప్ ఏజెంట్స్ అసోసియేషన్ విశాఖపట్నం కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ విశాఖపట్నం స్టీవ్‌డోర్స్ అసోసియేషన్ ఎపి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, విసిసిఐ సంయుక్త సమావేశం బుధవారం విసిసిఐ ప్రాంగణంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావుతో కలిసి జరిగింది. లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడానికి, పోర్ట్‌ను కామటేటివ్‌గా మార్చడానికి, ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతా ప్రాతిపదికన కింద సమస్యలను చేపట్టాల్సిందిగా షిప్పింగ్ వర్గం ఎంపీని అభ్యర్థించింది. వారి కొన్ని ముఖ్య అంశాలు ల్యాండ్ పాలసీ షిప్పింగ్ మంత్రిత్వ శాఖ భూమి విధానాన్ని మంత్రిత్వ శాఖభూమి విధానాన్ని సమీక్షించాలి. భూమి మార్కెట్ విలువ నుంచి డీలింకింగ్ ఏడాదికి 2శాతం నిర్ణీత శాతం అద్దె పెరుగుదల ఏకరీతి, లీజు ఒప్పందాలలో అనిశ్చితని నివారించడానికి అద్దె యొక్క క్వినెక్వనియల్ రివిజన్‌ను తొలగించడం, లీజు వ్యవధిని 30 సంవత్సరలాు నుంచి 50 సంవత్సరలు పొడిగింపు, డ్రెడ్జింగ్ ఇన్నర్ హార్బర్‌లో క్యాప్ సైజ్ ఓడలను నిర్వహించడానికి విశాఖ ఓడరేవులో ఛానల్ డ్రెడ్జింగ్ వైడెనింగ్ చేపట్టాలి, బల్కకస్టోరేజ్ ఫెసిలిటీ కోసం కవర్డ్ స్టోరేజ్ విపిఏ చేపట్టాలి నేషనల్ లాజిస్టిక్ పాలసికి అనుగుణంగా 24/7 పోర్ట్ కనెక్టివిటీ కింద ప్రాజెక్టులను ప్రాధాన్యత ప్రాతిపదికన వేగవంతం చేయాలని అభ్యర్థించారు. కాన్వెంట్ జంక్షన్ నుంచిషీలానగర్ వరకు, శీలానగర్ నుంచి సబ్బవరం వరకు రైల్వే రేక్ లభ్యత మెరుగుపడాలి తక్కువ దూరానికి తగ్గింపు రేటును రోల్ బ్యాక్ చెయ్యాలి ట్రక్కులు ట్రైలర్‌ల కోసం పార్కింగ్ స్థలాలు కేటాయించాలి ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని కోరారు.

# జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

## ముఖ్యఅతిథిగా రొంగలి జగన్నాథం




విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షులు రొంగలి జగన్నాథం హాజరయ్యారు. ఈ సర్వసభ్య సమావేశంలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించారు. ప్రస్తుతమున్న కార్యవర్గం గడువు ముగియడంతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం కొరకు 11మంది సీనియర్ సభ్యులతో కూడిన కమిటీ వేసి వారికి కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడానికి సర్వ హక్కులను ఇస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సభను ఉద్దేశించి ముఖ్యఅతిథి రొంగలి జగన్నాథం మాట్లాడుతూ త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎన్నికల కమిటీ అందరికీ అమోద్యమైన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక జరుపుతామని సభాముఖముగా తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ కన్వీనర్ గొంప చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి రంధి సాధురావు, దాదాపు 300 మంది సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌కు గ్యారంటీ బాబు షూరిటీ మేనిఫెస్టో కార్యక్రమాన్ని విస్తృతస్థాయిలో ప్రచారం చేయండి

## మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు



పాయకరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు షూరిటీ మేనిఫెస్టోని విస్తృతస్థాయిలో ప్రజలందరికీ తెలిసే విధంగా వచ్చేనెల సెప్టెంబర్ నుండి గ్రామాలలో ప్రచారం చేయాలని టిడిపి పేట మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు తెలియచేసారు. బుధవారం పార్టీకార్యాలయంలో ఈ సంధర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో జరిగిన కార్యక్రమంలో పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీఅధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమకరార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ప్రస్తుత వైఎస్సార్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. టిడిపి పార్టీప్రతిష్టకు ప్రతిఒక్కరూ విధిగా కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీనూరాజు, బొంది కాశీవిశ్వనాద్, యాళ్ళ వరహాలబాబు, కీర్తిసీతారాం, పల్లావిలియంకేరి, చిరు కూరిపేర్రాజు, దేవవరపు వెంకట్రావు, చింతలపు ప్రదీప్, కొండబాబు, శివ, సత్తిబాబు, మలిపెద్ది వెంకటరమణ, సూరిబాబు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, పెదిరెడ్డి వెంకటరమణ, జూరెడ్డిప్రసాద్, ఆది, శ్రీను, వంకాశివ, మంజులూరిదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జంతుశాస్త్ర విభాగంలో మైలపల్లి గుర్రమ్మకు డాక్టరేట్

## గుర్రమ్మ అందరికీ ఆదర్శం.. ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్

పాయకరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త

పాయకరావుపేట కళాశాలలో బైపిసి విద్యార్థినిగా విద్యనభ్యశించి రాణించి ఇక్కడే ఒప్పంద అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న మైలపల్లిగుర్రమ్మ(గుణ)కు జంతుశాస్త్ర విభాగంలో చేపప్రత్యుత్పత్తిపై విస్తృత పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పొందడం కళాశాలకు ఎంతో గర్వకారణంగా ప్రిన్సిఫాల్ ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాపొందిన సంధర్భంగా మైలపల్లి గుర్రమ్మను ఫ్రిన్సిఫాల్ ప్రేమ్‌కుమార్ అలాగే అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫ్రిన్సిఫాల్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా డాక్టరేట్ పొందిన గుర్రమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో కృషిచేయాలని ఆమెను కొరారు. గుర్రమ్మ మరిన్ని విజయాలను పొందాలని ఈసంధర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జెసదయ్య, భౌతిక శాస్త్రఅధ్యాపకులు ఆర్‌దేవన్న. పౌరశాస్త్ర అధ్యాపకులు యు సింహాచలం, అర్థశాస్త్ర అధ్యాపకులు వి సునంద, తెలుగు అధ్యాపకులు విద్యశ్రీవాణి, ఆంగ్లఅధ్యాపకులు ఎమ్‌వి సత్యనారాయణ, ఇఇటి అధ్యాపకులు వి పవన్‌సందీప్, సీనియర్ అసిస్టెంట్ పుష్పవతి, జూనియర్ అసిస్టెంట్ ఇ రాజేశ్వరి, రికార్డు అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌చేతికి రాఖీకట్టిన పెదపాటి అమ్మాజీ

## అమ్మాజీని ఆశీర్వదించిన జగన్

పాయకరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త



ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్పర్సన్ పాయకరావుపేట వైఎస్సార్‌పార్టీ నాయకులు పెదపాటి మేఘరంజన్ సతీమణి పెదపాటి అమ్మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బుధవారం రాఖీపౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టారు. జగన్‌చేతికి రాఖీ కట్టిన అమ్మాజీ సోదరప్రేమతో ఆప్యాయంగా అన్నాఅంటూ అనడంతో వెంటనే జగన్ అమ్మాజీని ఆశీర్వదించారు. ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్పర్సన్ పెదపాటి అమ్మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుటుంబంతో సన్నిహితంగా ఉంటారు. ఇటీవల పెదపాటి మేఘరంజర్ అమ్మాజీ దంపతుల కుమార్తె వివాహానికి పాయకరావుపేటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు వచ్చిన సంగతి తెలిసిందే.

# 650 ఎకరాల్లో వరి సాగు ఇ..క్రాప్ నమోదు



## మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్ నాయుడు

రాజవొమ్మంగి, అగస్టు 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 703 మంది రైతులు 650 ఎకరాల్లో సాగు చేసిన వరి పంటను ఇక్రాప్‌లో నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు బుధవారంతెలిపారు. సకాలంలో వర్షాలు లేకపోవడం వలన 5,649 ఎకరాలల్లో వరి సాగు చేయాల్సి ఉండగా 3,700 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయని ఏఓ అన్నారు. ప్రస్తుతం మండలంలో అన్ని పంటల సాగు కలుపుకుని 1,616.6 ఎకరాలు ఇక్రాప్ నమోదు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రదీఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన కార్యక్రమం

రాజవొమ్మంగి, అగస్టు 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం యంపిపి పాఠశాలలో చెరుకుంపాలెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొంకు ఎజ్రాశాస్త్రి అధ్యక్షతన విద్యార్థులకు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధనపై కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం బుధవారం జరిగింది. ఈసందర్భంగా ఉర్లాకులపాడు గ్రామ యంపిపి పాఠశాల ఉపాధ్యాయులు ఇ.తులసి విద్యార్థులకు పరిసరాల విజ్ఞానంపై బోధించారు. బోధనలో విద్యార్థుల అవగాహనను పరిశీలించారు. వెలగలపాలెం పాఠశాల ఉపాధ్యాయులు వి.రవిరాజు విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశాలను బోధించారు. ఎస్..1 ప్రగతి, టీచ్‌టూల్ ప్రగతిపై చర్చ, సాలసిడి, ఆన్‌లైన్ శిక్షణ సమావేశం ముగిసింది. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొంకు ఎజ్రాశాస్త్రి, సిఆర్పీ చవల సతీష్, కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులు అందరూ హాజరైనారు.

# ఉపాధ్యాయులకు బోధనపై ఆన్‌లైన్ శిక్షణ



రాజవొమ్మంగి, అగస్టు 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం రాజవొమ్మంగి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దినకర్ అధ్యక్షతన జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో విద్యాబోధనపై ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు విద్యాబోధనలో మెలకువలతో అన్నిస్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దటం, టీచర్ లెర్నింగ్ మెటీరియల్‌తో బోధన, గ్రేడింగ్ రిజిస్టర్లు అప్‌డేట్ చేయడం, వర్క్‌బుక్‌లో పరిశీలించడం వంటి అంశాలపై కొనసాగింది. విద్యార్థులకు సులభతరంగా అర్థ పాఠ్యాంశాలను ఏపిఆర్ ఉపాధ్యాయులు రత్నకుమార్ బోధించారు. సిబిఏ (ఓమ్మార్ బేసిడ్) పరీక్షల నిర్వహణపై కమీషనర్ నుండి ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో యంఇఓ..2 తాము సూరయ్యరెడ్డి, ప్రధానోపాధ్యాయులు దినకర్, సిఆర్పీ డి.శ్రీనివాస్, కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# స్టాల్‌పాయింట్‌కు ఇసుక వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలి

నక్కపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త



నక్కపల్లి ఇసుకస్టాక్‌పాయింట్‌కు ఇసుక వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. నక్కపల్లిలో గల ప్రభుత్వ ఇసుకస్టాక్ పాయింట్‌నందు ఇసుక అయిపోయి సుమారుగా 40 రోజులు అవుతుందని దీనికారణంగా ఇసుకలేక జగనన్న గృహనిర్మాణదారులు స్వంతగృహాలు నిర్మాణదారులు అలాగే ప్రభుత్వకార్యాలయాల నిర్మాణాలు ఆగిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించి ప్రజల గృహనిర్మాణ అవసరాలు గుర్తించి వెంటనే నక్కపల్లి ఇసుకస్టాక్ పాయింట్‌కు ఇసుక వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా ఇచ్చిన వినతిపత్రం ద్వారా తహసిల్దార్‌ను విజ్ఞప్తిచేసారు. ఈకార్యక్రమంలో సిపిఐఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజు, సిపిఎం నాయకులు ఎంసత్యనారాయణ, సిపిఐఎం మండలకార్యదర్శి ఎంరాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సారా స్థావరాలపై దాడులు.. భారీగా పులుపు ధ్వంసం

కొయ్యూరు, ఆగస్టు30, ప్రభాతవార్త



బుధవారం కొయ్యూరు పోలీసులు నాటుసారా తయారీకేంద్రాలపై మెరుపుదాడులు నిర్వహించి, భారీఎత్తున పులుపు ధ్వంసం చేసారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పోతవరం గ్రామసమీపంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు నేతృత్వంలో పోలీసులు దాడులునిర్వహించి, 3,200లీటర్ల బెల్లంపులుపు ధ్వంసంచేసారు. ముందస్తు సమాచారంమేరకు ఎస్ఐసిబ్బందితో కలిసి తాము దాడులు నిర్వహించినట్లు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు. కాగా నాటుసారా తయారుచేస్తున్న ఆరాకుల గ్రామానికిచెందిన ఉబ్బిసుమన్, అతని భార్య కొండమ్మను గుర్తించామని, త్వరలోనే అరెస్టుచేస్తామని ఎస్ఐ వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మండలంలో నాటుసారా నిర్మూలనకు పకడ్బందీచర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ వివరించారు. నాటుసారా క్రయ,విక్రయాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు.

# పదోన్నతిపై వెళ్తున్న సిఐకి ఘన సన్మానం



రాజవొమ్మంగి, అగస్టు 30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తూ సిఐగా పదోన్నతి పొందిన తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌కు బుధవారం రాత్రి మండలంలో గల ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీ లాల్ అద్యక్షతన రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో కార్యక్రమం జరిగింది. ఈమండలంలో జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పనిచేసి ఇదే మండలానికి సిఐగా రావడం జరిగిందని బాజీలాల్ అన్నారు. యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ మూడేళ్ళ పాటు ప్రజల్లో ఒకరిగా కలిసిమెలిసి శాంతిభద్రతల పరిరక్షణకు గోపి నరేంద్రప్రసాద్ విశిష్టసేవలను అందించారన్నారు. ఈమండలంలో పనిచేసి వారికి ఉన్నత పదవులు వరిస్తున్నాయని వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. యువత చెడు మార్గాలు వైపు వెళ్ళకుండా క్రీడలకు సిఐ గోపినరేంద్రప్రసాద్ ప్రోత్సాహించడం జరిగిందని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. సిఐగా పదోన్నతిపై వెళ్తున్న గోపి నరేంద్రప్రసాద్ మండలంలో రెండు పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐగా పనిచేయడం జరిగిందని, విధులతో బాటు సేవా కార్యక్ర మాలను ఆయన చేసారని మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ వెల్లడించారు. ఆదివాసీ జెఏసి నేత వంతు బాలకృష్ణ మాట్లాడుతూ సమస్యల పట్ల గోపి నరేంద్రప్రసాద్ వెంటనే స్పందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నేతలు మాట్లాడారు. గోపి నరేంద్రప్రసాద్ సిఐగా పదోన్నతి పొందటానికి వారి బార్య కృషి ఉన్నదని ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు అన్నారు. అనంతరం సిఐ గోపి నరేంద్రప్రసాద్, దంపతులను పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. రాజవొమ్మంగి ప్రెస్‌క్లబ్ తరుపున సిఐ దంపతులను సన్మానించారు. ఈమండలంలో ఎస్ఐగా పనిచేసి సిఐగా పదోన్నతిపై వెళ్లడం ఒక అనుభూతి అని సన్మానగ్రహీత గోపి నరేంద్రప్రసాద్ అన్నారు. సిఐ షేక్ బాజీలాల్, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాదరావు, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, మండల వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, వజ్రపు అప్పారావు, గిరిజన సంఘ నాయకులు సింగిరెడ్డి అచ్చారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, వైసిపి నేతలు చీడిపల్లి అప్పారావు, నాగులపల్లి కుశరాజు, సప్పా ప్రసాద్, బంటుపల్లి చంద్రరావు, చీడిపల్లి శాంతకుమారి, చింతలపూడి వెంకటరమణ, శింగిరెడ్డి రవి, అంకం రవి, ఎమ్మార్పీయస్ నాయకులు మోర్త బుజ్జి, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, అడిషినల్ ఎస్ఐలు జాన్‌కుమార్, రాజు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం : 30 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు

రాజవొమ్మంగి, అగస్టు 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో బుధవారం లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారి డా.రవీంద్ర ఆద్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. గర్భవతులు, బాలింతలు, బిపి, సుగర్, వివిద వ్యాధులతో ఉన్న 45 మందికి డా.రవీంద్ర వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. యంపిపి స్కూల్‌లో హెచ్.ఎం చదల సత్యనారాయణ అద్యక్షతన 30 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్యపరీక్షలను చేసారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని డా.రవీంద్ర అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపాధ్యాయులు సుంకర వెంకటరమణ, యం.యల్.హెచ్.పి సుష్మ, హెచ్.వి.చిన్నయ్యమ్మ, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, అంగన్‌వాడీవర్కరు కె.ఆదిలక్ష్మి, ఆశవర్కర్లు బచ్చలి సత్యవతి, చలుమర్తి రాఘవ, సుమ్మర్ల వెంకటలక్ష్మి, కుంజం వెంకటలక్ష్మి, కుంజం దేవి, డిఇఓ శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు.

# పెళ్లికుమార్తెకు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న కిషోర్



మాకవరపాలెం, ఆగస్టు 30 ప్రభాతవార్త

గ్రామంలో ఏఇంటి ఆడపడుచుకు పెళ్లినా పేరంటమైనా చివరకు అచెల్లి ఓఇంటిదై ఓబిడ్డకు జన్మనించినా అన్నగా నేనున్నానంటూ వారికి చేయూత నిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న కిషోర్‌పాత్రోను దీవించని మనిషిలేరు అశీరదించని మనసులేదు.మాకవరపాలెం మండలంలోని బీమబోయినపాలెం సర్పంచ్‌గా కొనసాగుతున్న రుత్తల నందకిషోర్‌పాత్రో పంచాయితీలో ప్రతీ ఇంటికి తాను పెద్దగా నిలుస్తూ వారి కష్టసుఖాల్లో తాను ఉన్నానంటూ ఇదోతితంగా తనవంగా సహాయం అందిస్తున్నారు.బి.బి.పాలెం పంచాయితీకి ఎందరో సర్పంచ్‌గా పనిచేసినప్పటికి వారిలో ఏఒక్కరికి లేనంత దాతృత్వం కిషోర్‌పాత్రోలో చూస్తున్న ప్రజలు మరిముఖ్యంగా మహిళలు అయన పేరు ఉచ్చరిస్తే చాలు ఆనందంతో పెళ్లబిక్కుతారు. ఇంతకు కిషోర్‌పాత్రో ప్రజలకు కిషోర్ చేస్తున్న సేవలను గుర్తిచేసుకుంటే పంచాయితీ సర్పంచ్‌గా ఎన్ని కయిన నాటినుంచి బి.బి.పాలెంతో పాటు శివారు గ్రామమైన చింతలూరులో అడపిల్లకు వివాహమైనప్పడు బాలింతకు ఉన్నప్పుడు అరోగ్యఇబ్బందులు కలిగిన వెంటనే స్పందించి వారికి ముందుగా రూ,5వేలు అర్థిక సహాయం అందిస్తారు. తరువాత వారి అవసరాన్ని బట్టి ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఎందరకో అర్థిక సహాయం అందించలో కిషోర్‌పాత్రో వెనుకంజ వేయలేదని గ్రామస్తులే ముక్తకంఠంతో చెబుతున్నారు. బుధవారం వివాహామైన నీలం సాయి అనే యువతకు కిషోర్ గ్రామంలోని పెద్దలు యువకులతో కలిసి వెళ్లి రూ,5వేలు అందజేసారు. కార్యక్రమంలో బి.బి.పాలెం మాజీ సర్పంచ్ తలుపులయ్య గ్రామపెద్దలు యువలకులు పాల్గోన్నారు.

# అపనన్న సమయంలో అదునేందుకే వైఎస్సార్ బీమా

మాకవరపాలెం అగస్టు 30 ప్రభాతవార్త



అపన్నసమయంలో కుటుంబాన్ని అదుకోవడంలో వైస్‌అర్ బీమా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మిఅన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని తామరం గ్రామంలో ఇటీవల విధ్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన మనబాల గంగరాజు కుటుంబానికి బీమా సొమ్మును అందజేసారు. ఈసందర్భంగా తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు గొంతినహరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల కుటుంబాలకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వారికి అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ప్రమాదం శాత్తు కుటుంబ యజమానికి చనిపోతే అకుటుంబాన్ని అదుకోవాలన్న ఉద్దేశంతో వైఎసార్ బీమాతో అదుకునేలా చర్యలు చేపట్టినట్లు హరిబాబు తెలిపారు. దీనిలో భాగంగా తామరం గ్రామంలో ఇటీవల విధ్యుత్ ప్రమాదంలో మృతిచెందిన మనబాల గంగరాజుకు అదే రోజు దహనఖర్చులు క్రింద రూ,10వేలు అందజేయడం జరిగిందన్నారు.మంజూరయిన 5లక్షలబీమా సోమ్ములో మిగిలిన నాలుగులక్షల 90వేలు చెక్కును గంగరాజు భార్య మనబాల మంగ బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగిందని హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో తామరం పంచాయితీ ఉపసర్పంచ్ ప్రసాద్ వైసిపి గ్రామకమిటి అద్యక్షులు నారాయణరావు తదితరులు పాల్గోన్నారు.

# సచివాలయ సేవలను వినియోగించుకోండి

చోడవరం, ఆగస్టు 30, ప్రభాతవార్త



గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని అనకాపల్లి ఎంపీ సత్యవతి కోరారు. బుధవారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో కలిసి మండలంలోని జుత్తాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బీవీ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి అన్ని సేవలను ఆయా గ్రామాల్లోని సచివాలయాలలో అందించేందుకు సిబ్బందిని నియమించి పక్కా భవనాలు నిర్మించి అన్ని సేవలను ప్రజలు అక్కడే పొందేలా చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామంలో 40 లక్షలతో నూతనంగా సచివాలయం నిర్మించారని దీంతో సిబ్బందిని వసతి సమస్య తీరనుందని ఆమె తెలిపారు. అంతకముందు గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే లకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యేడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసులమ్మ, వైస్ఎంపీపీ బుద్దా గంగరాజు, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ రాపేటి త్రినాధ్, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, డివిర్ సర్పంచ్‌లు మళ్ల శ్రీను, మొల్లి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 200 రోజులకు చేరిన 'గడపగడప'

## నేడు మారుమూల భారీ బైక్‌ర్యాలీ.. ఎంపిపి, జెడ్పీటిసి



కొయ్యూరు, ఆగస్టు30, ప్రభాతవార్త

పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి నియోజకవర్గంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంచేపట్టి ఈనెల30తో 199రోజులు పూర్తిచేసుకుని, ఈనెల31తో 200వరోజులో అడుగుపెడుతుందని, ఈ సంధర్భంగా ఈనెల31న మండలంలోని మారుమూల బూద రాళ్లపంచాయితీలో భారీబైక్‌ర్యాలీ తలపెటినట్టు ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, మండలవైసిపి అధ్యక్షుడు జల్లి బాబులు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఇంతవరకు గడప గడప కార్యక్రమాలు నిర్వహించిన ప్రతిగ్రామంలోనూ అపూర్వఆదరణ లభించిందన్నారు. ఇంతపట్టు దలగా మారుమూల గ్రామాల్లోసైతం, బారీవర్షాలనుసైతం లెక్కచేయలేకుండా పర్యటించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిలో గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న పట్టుదల,తపన కనబడుతోందన్నారు. ఇటువంటి ప్రజాప్రతినిధి ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా అభివర్ణించారు. 200వరోజు మారుమూల గ్రామాల్లో నిర్వహించ తలపెట్టడం ఆమె పట్టుదలకు ఒక ఉదాహరణ అన్నారు. కాగా గురువారం చేపట్టనున్న భారీబైక్ ర్యాలీకి అన్నివర్గాల ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొనాలని వారు కోరారు.

# అత్యధిక సమస్యలు 'గడపగడప'తో పరిష్కారం

## 'కొమ్మిక'సచివాలయభవనం,రూ.2కోట్లతో రోడ్డుపనులు

## ప్రారంభం -మండలంలో సుడిగాలిపర్యటనచేసిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి





కొయ్యూరు, ఆగస్టు30, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అయిదుమండలాల్లోని వివిధగ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో అత్యధికసమస్యలను పరిష్కరించినట్టు పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపినేతలు, మండలాధికారులతో కలిసి సుడిగాలిపర్యటన చేసిన ఆమె చోద్యం నుండి కంతారం పిహెచ్‌సి వరకు రూ.2కోట్ల నాబార్డునిధులతో నిర్మించనున్న బిటిరోడ్డు పనులను ప్రారంభించారు. అటుపై కొమ్మికలో నూతనసచివాలయ భవనాన్ని, రైతుభరోసాకేంద్రాన్ని ప్రారంభించారు. అటుపై మర్రివాడ గ్రామసచివాలయపరిధిలో రెండోరోజు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుడ్లపల్లి, పిడతమామిడి, మర్రివాడ గ్రామాల్లో గడపగడపకువెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి,సంక్షేమపథకాలను గడపగడపవద్ద వివరించారు. ఈ సుడిగాలి పర్యటన సంధర్భంగా వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడు తూ-ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడమే వైసిపిప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్డుసౌకర్యంలేని, అవసరత కలిగిన ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మించేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. అలాగే గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలనలో వినూత్నమార్పు వచ్చిందన్నారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చేందుకు సిఎంజగన్ తీసుకున్న ఈ వినూత్న ఆలోచనే వాలంటీర్ వ్యవస్థ అన్నారు. రైతుభరోసా కేంద్రాలవల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.గడపగడపతోనే ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి నూకరాజు, వైస్ఎంపిపిలు అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కశింకోటలో శ్రీకృష్ణుని విగ్రహం ప్రతిష్ఠాపన

కశింకోట ఆగష్టు 30, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా బుధవారం శ్రీయశోదకృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో కశింకోటలోని కోనేరుగట్టు వద్ద గల శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణుని విగ్రహం ప్రతిశించారు.స్థానిక దేవరవీధి నుంచి కశింకోట పురవీధుల గూండా శ్రీకృష్ణుని విగ్రహం ఊరేగింపుగామేళతాళాలతో తీసుకొచ్చి శ్రీకృష్ణుని మందిరంలో ప్రతిష్టించారు.అనంతరం అర్చకుడు నాగేశ్వరరావు ఆద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ ప్రతినిధులు పాల్గోన్నారు.

# కశింకోటలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం



కశింకోట, ఆగష్టు 30, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట మేజరు పంచాయితీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని గ్రామంలో పర్యటించారు. ఈ సంధర్బంగా గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పులవురు మంత్రి అమర్‌నాథ్ దృష్టికి సమస్యలు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,సర్పంచ్ మంత్రి జయరజని,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతిశ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

# అల్లూరి జిల్లా ఖాజీగా హసతర్ ఖాన్

## ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో పదవీ బాధ్యలు స్వీకరణ

అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన ఖాజీ గా హసరత్ ఖాన్ నియమింపబడ్డారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో హసరత్ ఖాన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జామత్ కమిటీ మాట్లడుతూ అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండలం కు ఖాజీ రావడం ఆనందంగా ఉందని, ఇందుకు కృషి చేసిన అరకు శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. వైసిపి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో నియోజకవర్గం అభివద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపుకు ముస్లిం సోదరులందరూ కృషి చేయాలన్నారు. నూతంగా పదవీ బాధ్యలు స్వీకరించిన హసరత్ ఖాన్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే ముస్లింకు పెద్ద పీఠ వేస్తున్న వైసిపి రాబోయే విజయానికి తమ వంతు కృషి జరుపుతామని చెప్పారు. అరకలోయ కు ఖాజీ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు తమందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ గతంలో లేనటువంటి సంక్షేమం వైసిపి ప్రభుత్వం లో ఉందన్నారు. అలాగే ముస్లిం సంక్షేమం కు తమ ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందని చెప్పారు. డిప్యూటి సిఎం పదవి ని సైతం ఇవ్వడం జరిగిందని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. కాగా ఈ కార్యక్రమం జామత్ మసీద్ కమిటి అధ్యక్షులు గూలమ్ హైదర్ ఆలీఖాన్ ఆద్వర్యంలో జరగగా, ఉపాధ్యక్షులు ఎస్‌కె యాసిన్, ఎస్ కె రహీమ్, ఎస్‌కె ఖాన్, ఎస్‌కె అమీద్, ఎస్‌కె బాషా, ఎస్‌కె అజారుద్దీన్, వార్డు సభ్యులు కడలి శివ, ఎస్‌డి మొహిధీన్, రహిమ్ తుల్లా, ఎస్‌కె రహమాన్, ఎస్‌కె ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూలుకు జిల్లా క్రీడా ఎక్సలెంట్ అవార్డు



అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

అరకులోయ స్పోర్ట్స్ స్కూలు కు జిల్లా క్రీడా ఎక్సలెంట్ అవార్డు లభించింది. జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకుని క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అరకులోయ స్పోర్ట్స్ స్కూలుకు జిల్లా ఎక్సలెంట్ అవార్డు లభించినట్లు ప్రతికా ప్రకటన ద్వారా నిర్వాహకులు తెలియజేసారు. అలాగే అల్లూరి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బ్యాడ్మింటిన్ (బాలురు) విభాగంలో వి అజిత్ కుమార్, పి గౌతమ్ లు ప్రథమ స్థానం, కె ఆదిత్య, వి వరుణ్ లు ద్వితీయ స్థానం సాదించినట్లు తెలిపారు. కాగా జిల్లా స్థాయిలో అత్యుత్తమ క్రీడా ఎక్సలెంట్ అవార్డును స్థానిక స్పోర్ట్స్ స్కూలు ప్రిన్సిపాల్ పియస్ఎన్ మూర్తి, కోచ్ లు కె రాజుబాబు, డి కొండల స్వామి, ఎల్ సూరిబాబు, వై శ్రీనివాసు అందుకున్నారు.

# 6న తాంగులగుడ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి పూజా మహోత్సవం

అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండలంలోని తాంగుల గుడ గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వచ్చే నెల 6 వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు బుధవారం విలేకరులతో కమటీ నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో పూజా మహోత్సవం ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్వస్తి శ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సంవత్సరం శ్రావణమాస బహుళ అష్టమి బుధవారం నాడు ఈ వేడుకను అంగరంగ వైభవంగా జరపనున్నట్లు చెప్పారు. 6 న ఉదయం 5 గంటల నుండి భక్తుల గోత్రనామములతో పూజలు అలాగే ఉదయం 10 గంటల నుండి గోపూజ మరియు ఉట్లోత్సవము, బాలగోకులం నదోత్సవం కార్యక్రమాలను ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, ఆయా కార్యక్రమాల్లో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటి కోరింది.

# వాలంటీర్‌ల ఎంపిక ప్రక్రియ

పాయకరావుపేట, ఆగష్టు 30 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ గ్రామపంచాయితీ సచివాలయం-5లో ఇద్దరు వాలంటీర్‌ల ఖాళీలకు సంభందించిన నియామకం ప్రక్రియలో భాగంగా బుధవారం ఎండీఓ సాంభశివరావు ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ 2 ఖాళీలకు నిర్వహించిన ఈనియామకంనకు సంభందించి వాలంటీర్ పోస్టులకు అర్హతపొందిన లక్ష్మి, శివాజీ వీరిద్దరినీ నియామకం నిభందనలను అనుసరించి ఎంపిక చేసారు. ఈకార్యక్రమంలో ఎంఈవో గాంధీ, ఇవోపిఆర్‌డి సత్యనారాయణ, పట్టణమేజర్‌పంచాయితీ ఇవో చంద్రశేఖర్ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## సత్యెమ్మతల్లిని దర్శించుకొన్న టీడీపీ బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త



అనకాపల్లి గవరపాలెం సత్తెమ్మ తల్లి పండుగ సందర్భంగా అమ్మవారిని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర బుధవారం దర్శించుకొని శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ అమ్మవారి పండుగను ఎటువంటి ఆటంకాలు లేకుండా అందర్నీ కలుపుకొని పండుగను విజయవంతం చేయాలని అమ్మవారి ఆశీస్సులు అనకాపల్లి ప్రజలకి ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు సురేంద్ర ని ఘనంగా సత్కరించారు.

## అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం మర్రిపాలెం ఉడా లేఔట్‌లోని వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మకుమారీస్ నియోజకవర్గం మహిళా కార్యకర్తలు ఆర్పీలు ఆడారి ఆనంద్‌కుమార్ కు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన అన్నా చెల్లల అనుబంధానికి ప్రతీక అని అభిప్రాయపడ్డారు. మీ కష్టసుఖాల్లో ఒక అన్నగా ఎప్పుడు తోడుంటారని ఆయన వారితో అన్నారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఒక అన్నగా వారిని దీవించారు.

## కృష్ణాప్రభుత్వ కాలేజీలో రామన్ వర్ణపటశాస్త్రం, అనువర్తనాల అంశాలపై సదస్సు

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త



డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశాఖ నందు రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు అధ్యక్షతన అన్నా విశ్వవిద్యాలయం సైంటిస్ట్ డా. కె వి జి కృష్ణమూర్తి వారిచే రామన్ వర్ణపట శాస్త్రం, దాని అనువర్తనాలు అనే అంశాంపై ప్రత్యేక ఉపన్యాశము నిర్వహించబడింది. ఈ అంశంపై డాక్టర్ కె వి జి కృష్ణమూర్తి విద్యార్థులకు సమగ్ర మైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించేవిధంగా తన ఉపన్యాసాన్ని కొనసాగించారు ఈ కార్యక్రమానికి ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు ఆల్మని అసోసియేషన్ కోఆర్డినేటర్ జి అరుణ్‌కుమార్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె రేఖ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో భౌతిక రసాయన శాస్త్ర ఉపన్యాసకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు సురేంద్ర స్వగృహంలో బ్రహ్మకుమారీస్ రక్షాబంధన్



విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

అనకాపల్లి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మళ్ల సురేంద్ర స్వగృహంలో బ్రహ్మకుమారిస్ రక్షాబంధన్ సందర్భంగా సురేంద్రకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సురేంద్ర రాఖీ అంటే రక్షన బంధం ఒకరి క్షేమాన్ని మరొకరు కోరుకుంటూ రక్షాబంధన్ వేడుకలను సంతోషంగా జరుపుకుంటున్న వారందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

### టీడీపీ ఇన్చార్జి చిక్కాల విజయబాబు

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చిక్కాల విజయబాబు అన్నారు.



మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు వరకు ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీపై ఉత్తర నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు పై ఉత్తర నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు శిక్షనా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయబాబు మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నాకలకు సంబంధించి తెలుగుదేశ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్ట్యా వారి సంక్షేమానికి గ్యారంటీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజలకి అవగాహనకలిగే విధంగా కార్యకర్తలు పనిచేసే తద్వారా తెలుగుదేశం పార్టీ దిశగా మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ద్విభాషా ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 29న ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం విభాగామైన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ద్విభాషా ఇంగ్లీషు తెలుగు నిఘంటువు కొత్త ఎడిష్ ను ఆవిష్కరిస్తున్నట్లు ఆక్స్ ఫర్డ్ ప్రెస్ ఇండియా హెడ్ సుమంత్ దత్తా అన్నారు. కొత్త ఎడిషన్‌లో 3వేల కొత్త పదాలను చేర్చి ఆక్స్‌ఫర్డ్ కాంపాక్ట్‌ను అందుబాటులోకి తీచ్చిందన్నారు ఇంగ్లీషు -ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ 27వేల కు పైగా పదాలు పదబంధాలు,సామెతలు లాంటి వాటిని తెలుగులో వాటి విరణాత్మక అనువాదాలను కలిగి ఉందన్నారు. ఆంగ్లంలో తెలుసుకోవలసిన అత్యంత ముఖ్యమైన పదాలు అయిన 2వేల కీలకపదాలను కలిగి ఉందన్నారు. ఓయూసీ ప్రస్తుతం 12భారతీయ భాషలలో నిఘంటువులను ప్రచురిస్తోందని చెప్పారు. అస్సామీ , బెంగాలి, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ పంజాబీ, ఒడియా తమిళం, తెలుగు, ఉర్దూ, హిందీ ఉన్నాయి అన్నారు.


VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, PILLA YELLAYYA S/o PILLA SATHI RAJU, R/o 17-13A-118/1, Kodipan dala Veedhi, Relli Veedhi, Vizag changing my name from Pilla Yellayya to Pilla Yellaji S/o Pilla Sathiraju henceforth being called as PILLA YELLAJI for all purposes.

(Ro.No.24128)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# అనకాపల్లి రహదారులకు మహర్దశ

### -రూ.16 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు -దసరా నాటికి పూర్తి కానున్న రోడ్ల నిర్మాణం

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

చాలాకాలంగా అనకాపల్లి ప్రజలు ఎదురు చూస్తున్న రహదారుల విస్తరణ, నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమై దసరా నాటికి పనులు పూర్తవుతాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాకు ప్రధాన కేంద్రమైన అనకాపల్లి పట్టణంలో ప్రధాన రహదారుల సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 16కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఈ నిధులతో అనకాపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులను అత్యంత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. పట్టణంలోని నుంకరమెట్ట జంక్షన్ నుంచి శారదా నది బ్రిడ్జి వరకు, అలాగే నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి గుండాల జంక్షన్ వరకు, రింగ్ రోడ్ నుంచి అండర్ బ్రిడ్జి వరకు అలాగే రైల్వే స్టేషన్ నుంచి కోట్ని వీధి వరకు రహదారులను పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు కాగా విలీన ప్రాంతంలో కలిసిన రాజుపాలెం, వల్లూరు ఎరుకవానిపాలెం ప్రాంతాలకు సంబంధించి సూర్యనారాయణ స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి ని నాలుగు కిలోమీటర్ల మేర రెండున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లికి సమీపాన ఉన్న కొత్తూరు లో ఎర్ర చెరువును ప్రముఖ ఫార్మ కంపెనీ లారస్ సంస్థ సహకారంతో మూడు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పార్కు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు చుట్టూ ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులన్నీ దసరా నాటికి పూర్తి చేసే దిశగా ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లి పట్టనం లోని పలు రహదారులకు సెంట్రల్ లైటింగ ఏర్పాటు చేసి అనకాపల్లి పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసికువస్తామని చెప్పారు. పట్టణ సుందరీకరణకు తాను గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చు దిశగా పై రోడ్ల నిర్మాణ పనులు జరగనున్నాయని మంత్రి తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఏపీ ఇన్ల్యాండ్ వాటర వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ఎంపీపీ గొర్ల సూరిబాబు అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు జానిక రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావానికి ప్రతీక....రక్షా బంధన్ బ్రహ్మాకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

### నగర ప్రజలకు మేయర్ గొలగాని శుభాకాంక్షలు



విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

రక్షాబంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తాయని నగర మేయర్ గొలగారి హరివెంకటకుమారి అన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ తమ సోదరుల రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందన్నారు. బ్రాహ్మకుమార్స్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశాఖ నగర ప్రజలకు మేయర్ రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు నిర్వాహకురాలు బి కె రామేశ్వరి మాట్లాడుతూ రక్షా బంధన్ రోజునే జంజాల పూర్ణిమగా కూడా పిలుస్తారని చరిత్రలో ఈ పర్వదినానికి ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. అందరూ బాగుండాలని ప్రతీ సోదరి తమ సోదరులకు రాఖీలు కట్టి వారికి మిఠాయిలు తినిపిస్తారన్నారు. గౌరవ అఖిధిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పురాణాల్లో సైతం రాఖీ పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉందన్నారు పూర్వం రాజులు యుద్దానికి వెళ్లేటప్పుడు తమ భర్తలు క్షేమంగా తిరిగి రావాలని అప్పట్లో వారి సతీమణిలు రాఖీలు కట్టి పంపేవారని చరిత్ర చెబుతుందన్నారు. సందర్భంగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధి బి కె రామేశ్వరి మేయర్‌తో పాటు పలువురు అతిధులుకు, జర్నలిస్టులకు రక్షాబంధన్ కట్టి మిఠాయిలు తినిపించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాస్, ఏపనీ వపర్ డిప్లొమో ఇంజనీరస రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఆర్ నాగరాజు పట్నాయక్‌తో పాటు పలువురు బ్రాహ్మకుమారీస్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశాఖ డెయిరి సరికొత్త బేకరీ ప్రొడక్ట్ ఉస్మానియా బిస్కెట్స్ ఆవిష్కరించిన ఆడారి



విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

పాల ఉత్పత్తులలో, అమ్మకాల్లో అగ్రగామిగా ఉన్న విశాఖ డెయిరి వారి నుంచి సామాన్యుడికి అందుబాటులో ఉంటూ విశాఖ డైరీ పాలతో టీ చేసుకుని ఆ టీతో పాటు స్నాక్స్‌గా అతి రుచికరమైన ఆరోగ్య వంతమైన ఆరోగ్యవంతమైన ఉస్మానియా బిస్కెట్స్ స్వీకరించి ఈ నూతన అనుభూతిని వినియోగదారుల పరిపూర్ణ సంతృప్తి చెందే విధంగా బేకరీ కొత్త ప్రొడక్ట్‌ను ఆడారి ఆనంద్‌కుమార్ చైర్మన్ విశాఖ డెయిరీ వారు అవిష్కరించారు. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఎన్నొ కొత్త రకాలైన ఆరోగ్యవంతమైనపాల ఉత్పత్తులను ప్రవేశపెట్టి వినియోగదారులకు సామాన్యులకకు మంచి సరసమైన ధరల్లో అందుబాటులో ఉంచుతూ మీ యొక్క ఆదర అభిమానాలను మా సంస్థపై చూపించి రైతుల సంస్థను ప్రొత్సహించే విధంగా విశాఖ డైరీ వా ్యపార అభివృద్ధికి తోడ్పడతారని కోరుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయయన మాట్లాడుతూ ఈ బిస్కెట్స్ స్నాక్స్ గాను అన్ని వయస్సులు వారికి తినడానికి వీలుగా ఉంటుందని ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్వీ రమణ, సీనియర్ జిఎం విజయరావు, జనరల్ మేనేజర్లు వెంకట్, శ్రీనివాసరాజు(మార్కెటింగ్0 డిజిఎం (ఫీల్డ్ ఆపరేషన్స్) పాండ్యరాజన్, మేనేజర్లు హరిబాబు, సురేష్, ఎం ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ క్రాప్ నమోదు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సాగులను పెంచాలని సూచించారు జిల్లాలో జగనన్న పాలవెల్లువ పథకం కింద ఇంకా ప్రారంభం కాని 112 పాల సేకరణ కేంద్రాలను త్వరగా ప్రారంభించేందుకు కృషి చేయాలని డిఆర్డ్ఏపి డిసి ఓలను ఆదేశించారు. డొమెస్టిక్ చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని చెప్పారు. పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగిన కౌలు రైతులు అందరికీ రుణాలు అందించడటానికి బ్యాంకులతో సమీక్షించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్‌జాహ్నవి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వ్యవసాయ శాక జెడి మోహన్‌రావు సెరికల్చర్ ఏడి వర్మ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జయంతి , మార్కెటింగ్ శాఖ ఏడి రవికిరణ్, ఫిషరీస్ అధికారి ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, వ్యవసాయ సలహా సంఘం సభ్యులు ఆర్ గంగు నాయుడు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏయూ రిజిస్ట్రార్‌కు రక్షాబంధన్



విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో బికె సౌజన్య, బికె రామప్రసాద్ ల ఆధ్వర్యంలో రక్షాబంధన్ సందర్భంగా బ్రాహ్మకుమారిస్ ఆధ్వర్యంలో అక్కయ్యలు ఏయూ రిజిస్ట్రార్ కి తిలకం పెట్టి, రాఖీ కట్టి ఆశ్వీరదించారు. అనంతరం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని రక్షణా ఇచ్చి ఆశీర్వాదాలు ఆయనకి సర్వవేళలా సర్వావ్యస్థల యందు ఉండాలని కోరారు.

## స్థిరమైన అభివృద్ధికి మెరుగైన ఆరోగ్యంపై జిమ్‌సర్‌లో సదస్సు

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే మెరుగైన ఆరోగ్య కార్యక్రమాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చిస్ (జిమ్‌సర్) అసుపత్రి సామాజిక వైద్య విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి డాక్టర ఎన్ జి నాగమణి తెలిపారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ సంయుక్తంగా గీతం వేధకగా ఈసదస్సు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈసదస్సులో బాలల ఆరోగ్యం కౌమార్య ఆరోగ్యం పోషకాహారం మానిసిక ఆరోగ్యం పర్యావరణం గిరిజన ఆరోగ్యం వివిధ ఆరోగ్య పథకాల ఆవిర్భావం అంటువ్యాధులు వైద్య ఆరోగ్య నిర్వహణ పద్ధతులపై నిపుణులు ప్రసంగిస్తారని తెలిపారు.

---

**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

అసిల్‌మెట్ట బ్రాంచ్, తిరుమల ఆర్కేడ్, గ్రౌండ్ ఫ్లోర్, అసిల్‌మెట్ట, విశాఖపట్నం - 530003. ఫోన్.0891-2575588/2575589, E Mail: 105610@pnb.co.in.

## డిమాండ్ నోటీసు

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.18-07-2023

**శ్రీమతి సరోజ & శ్రీ లక్ష్మీ నారాయణ,** ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-1, శక్తి ప్యారడైజ్, డోర్ నెం.44-34-66/9, నందగిరి నగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530013.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: మీరు హౌసింగ్ లోన్ (ఖాతా నెం.10566011000882) మా అసిల్‌మెట్ట బ్రాంచ్, విశాఖపట్నం నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, అసిల్‌మెట్ట బ్రాంచ్, విశాఖపట్నం (పూర్వపు యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం) నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు తేది.01.12.2009న (మంజూరు తేది) పొందియున్నారు.

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 30-06-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | హౌస్ | రూ. 10,00,000/- | రూ. 9,47,381.86 పై |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను **తేది.31.10.2022న** నిరర్ధక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.30-06-2023** నాటికి బకాయి మొత్తము **రూ.9,47,381.86 పై** (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఏడు వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + **తేది.01.07.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

విశాఖపట్నం-530016, అక్కయ్యపాలెం, దొండపర్తి గ్రామం, నందగిరి నగర్, పట్టా నెం.867, శక్తి ప్యారడైస్, రెండవ అంతస్తు నందు డోర్ నెం.44-34-66/9తో గల ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1 ఆస్తి.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.9,47,381.86 పై** (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఏడు వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్దంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**
* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.**

ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్దంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 30-08-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

---

**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**ఎమ్‌విపి కాలనీ-2 బ్రాంచ్ - 10461**

డి.నెం.304, ఎ ఎస్ రాజా జూ. ఉమెన్స్ కాలేజీ ఎదురుగా, సెక్టార్-10, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం ఎపి-530017, ఫోన్: 0891-2546781. ఇ-మెయిల్: ubin0810461@unionbankofindia.bank

## డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1). **శ్రీమతి. ఉరుకూటి లక్ష్మి, భర్త: శ్రీ. యు అప్పారావు,** డి.నెం.53-30-17/4, కెఆర్ఎమ్ కాలనీ, విశాఖపట్నం-530017.
(2). **శ్రీ. ఉరుకూటి అప్పారావు, తండ్రి: ఉరుకూటి సింహాచలం,** డి.నెం.53-30-17/4, కెఆర్ఎమ్ కాలనీ, విశాఖపట్నం-530017.
(3). **కోన సింహాచలం,** తండ్రి: కె. అప్పన్న, డి.నెం.19-7-9, మునలినాయుడుపాలెం, ఆర్‌హెచ్ కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-530017

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ఎమ్‌విపి కాలనీ-2 బ్రాంచ్** నందలి **శ్రీమతి. ఉరుకూటి లక్ష్మి & శ్రీ. ఉరుకూటి అప్పారావు** అనే పేరు గల లోన్‌ఖాతా తేది **28.07.2023** న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.07.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 9,70,527.13 (అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బై వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు పదమూడు పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోను | రూ. 10,00,000.00 | రూ. 9,70,527.13 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 9,70,527.13 (అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బై వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు పదమూడు పైసలు)** మరియు తేది 01.08.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**(డాక్యుమెంట్ నెం.4148/2001, ఆస్తి యజమాని: ఉరుకూటి లక్ష్మి)**: విశాఖపట్నం, జివిఎమ్‌సి, మద్దిలపాలెం, కెఆర్ఎమ్ కాలనీ ఏరియా, సర్వే నెం.6/2A1 భాగం, శ్రీమతి. ఉరుకూటి లక్ష్మి పేరున గల 68.33 చ॥గ॥ లేదా 52.676 చ॥మీ॥ స్థలంతో అందులోని డి.నెం. 53-30-17/4 గల ఇల్లు. మొత్తం ఆస్తికు హద్దులు: తూర్పు: డి ప్రసాదరావు యొక్క ఇల్లు, దక్షిణం: నాగిరెడ్డి సన్యాసి వెంకటరావు యొక్క ఇల్లు, పడమర: డి.సత్యనారాయణ యొక్క ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి దారి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 03.08.2023, సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలం: విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం

---

**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**ఆనందపురం బ్రాంచ్ - 07251**

ఆనందపురం మెయిన్ రోడ్డు, ఆనందపురం గ్రామం మరియు మండలం, విశాఖపట్నం జిల్లా ఎపి-531163, ఫోన్: 08933-222153. ఇ-మెయిల్: ubin0807257@unionbankofindia.bank

## డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1). **శ్రీమతి. చామర్తి శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరి,** డి.నెం.8-12, సూర్య సంది రెసిడెన్సి, ఫ్లాట్ నెం: T/1, నాయుడుతోట, విశాఖపట్నం జిల్లా-530047. (2). **శ్రీమతి. చామర్తి సూర్య లక్ష్మి,** డి.నెం.4-35/1, లక్ష్మిపురం, వేపగుంట, విశాఖపట్నం జిల్లా-530047.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ఆనందపురం బ్రాంచ్** నందలి **శ్రీమతి. చామర్తి శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరి** అనే పేరు గల లోన్‌ఖాతా తేది **05.08.2023** న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 07.08.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 6,05,017.71 (అక్షరాల ఆరు లక్షల ఐదు వేల పదిహేడు రూపాయలు మరియు డెబ్బై ఒకటి పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోను | రూ. 10,00,000.00 | రూ. 6,05,017.71 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 6,05,017.71 (అక్షరాల ఆరు లక్షల ఐదు వేల పదిహేడు రూపాయలు మరియు డెబ్బై ఒకటి పైసలు)** మరియు తేది 08.08.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, అచ్యుతాపురం మండలం మరియు పంచాయతీ, దుప్పిటూరు గ్రామం, సర్వే నెం. 40-1 నందు 1874.56 చ॥గ॥ మొత్తం విస్తీర్ణంలో 1312.2 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 31.24 చ॥గ॥ లేదా 26.12 చ॥మీ॥. మొత్తం స్థలానికి హద్దులు: తూర్పు: వెండర్స్‌కు చెందిన భూమి, దక్షిణం: లాలం చిన కొండడు యొక్క భూమి, పడమర: కాలువ, తరువాత 100 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: లాలం చిన కొండడు యొక్క భూమి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 09.08.2023, సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలం: విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం

## ముగిసిన గవిరెడ్డి పాదయాత్ర

### నెలరోజుల్లో తాచేరుకు నిధులు మంజూరు చేయించాలని డిమాండ్



మాడుగుల, ఆగస్టు 30, ప్రభాతవార్త

నిర్మాణంలో నిలిచిపోయిన మాడుగుల మండలం తారక రామా అనబడే తాచేరు జలాశయ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే రామా నాయుడు చేపట్టిన రెండు రోజుల పాదయాత్ర బుధవారం సాయంత్రంతో ముగిసింది, ఈ నెల 29న వీరవల్లి గ్రామంలో ప్రారంభించిన ఈ పాదయాత్ర ముకుం దపురం వందర్లపాలెం కేజే పురం ఎంకోటపాడు ఎంకే వల్లపురం ఘాటి రోడ్డు సురవరం సాగరం కాశిపురం తాటిపర్తి ఎం.కోడూరు మీదుగా కొనసాగి బుధవారం మాడుగుల చేరుకుంది ఈ సందర్భంగా మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. నెల రోజుల్లో ఈ జలాశయానికి నిధులు మంజూరు చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే మంత్రి ముత్యాల నాయుడు ప్రకటించాలని లేనిపక్షంలో మరల ఆందోళన చేపట్టి ధర్నాలు నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. ఈ పాదయాత్రకు సహ కరించిన కార్యకర్తలకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు కార్యదర్శి ఉండూరు దేవుడు మాజీ ఎంపీపీ ఉప్పల అప్పలరాజు, పోతల రమణమ్మ, మాజీ సిడిసి చైర్మన్ మజ్జి తాతబాబు, రైతు నాయకుడు గొల్లవిల్లి శ్రీరామమూర్తి మనలో గల పలువురు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



చింతూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

బుధవారం నాడు సబ్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే చింతూరు వారు చింతూరు మండలం లోని ఆశ్రమ పాఠశాలలు ఏడుగురాళ్లపల్లి, బొడ్డుగూడెం, జిపిఎస్ ఏడుగురాళ్లపల్లి లను ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు పరిశీలించడం స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగిందని మెనూ అమలు తీరుని ఫుడ్ కమిటీ వారి ద్వారా తెలుసు కున్నారు. మెనూ, ఉపాధ్యాయుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తపర్చడం వ్యక్తం చేశారు. మెనూ సక్రమంగా అమలు పర్చాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా ఆకస్మిక తనిఖీ చేశారు. ఏటపాక మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపురం, చింతూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పరిశిలించారు. సిబ్బంది హాజరు వివరాలు మందుల స్టాక్ రిజిస్టర్లు, ఓ.పి. రిజిస్టర్లు ఫార్మసిస్ట్ లాబ్‌లను తనిఖీ చేసి మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కస్తూర్బా గాంధీ స్కూల్‌లో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి : గిరిజన సంఘం డిమాండ్



చింతూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త

చింతూరు మండల కేంద్రంలో ఐటిడిఏ పక్కనే ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ స్కూల్ (కళాశాల)లో లెక్చరర్‌లని వెంటనే భర్తీ చేయాలని గిరిజన సంఘం నాయకులు వేక రాజ్ కుమార్ (ఎం.పి.టి.సి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు వేక రాజ్‌కుమార్ (ఎం.పి. టి.సి) విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినులు మాట్లాడుతు గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో మొత్తం 21 మంది జాయినింగ్ అయ్యామని గత సంవత్సరంలో కూడా మాకు లెక్చరర్స్ లేక చాలా ఇబ్బందులు పడ్డామని ఈ సంవత్సరంలో కూడా ఒక్క ఎకనామిక్స్ తప్ప మిగిలిన సబ్జెక్టు లెక్చరర్స్ ఎవ్వరు కూడా లేరు చాలా ఇబ్బంది పడుతున్నామని టెస్ట్ బుక్స్ ఇప్పటివరకు మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ బుక్స్ మాత్రమే ఇచ్చారని ఇంకా రావాలచిన బుక్స్ సివిక్స్, కామర్స్, అకౌంటెంట్, బుక్స్ రాలేదని పిల్లలు చెప్పారు. ఈ సమస్యను ఉద్దేశించి రాజ్ కుమార్ మాట్లాడుతూ పక్కనే ఐటిడిఏ ఉన్నా కూడా ఐటిడిఏ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పిల్లలు బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దాల్సిపోయి ఇంతవరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా అలానే వాళ్ళకి బోధించే లెక్చరర్స్ లేకుండా పిల్లలు చదువు ఎలా ముందుకు సాగుతుందని పథకాలు మీద ఉన్న శ్రద్ధ విద్యార్థినుల చదువు మీద కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, పొడియం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ విధానంలో నూతన పద్ధతుల వల్ల తీవ్ర నష్టం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర డిమాండ్



నర్సీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేని, జన కలిగే లోప భూయిష్టంగా ఉన్న న్యాయపరమైన సమస్యలు తలెత్త ఒరిజినల్ దస్తావేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజు చలామణి అయ్యేలా తీసుకున్న ప్రైమ్-2 విధానంను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పెన్ డౌన్ సమ్మె కార్యక్రమానికి జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.34కోట్లతో కార్డ ప్రైమ్ 2.0 అను సాఫ్ట్ వేర్ ను ప్రవేశపెట్టి ఫార్మెట్ ప్రకారం ఆన్ లైన్ దస్తావేజులు తయారు చేసుకోవాలని ప్రోత్సహిస్తుందని, ఈ విధానంలో వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. స్టాంప్ పేపర్లు లేకుండా, ఫిజికల్ దస్తావేజులు లేకుండా ఫార్మెట్ ప్రకారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిర్వహించడం, ప్రజలే స్వయంగా దస్తావేజును ఫార్మెట్ ప్రకారం ఆన్‌లైన్ చేసుకొనుట, రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించడం, దస్తావేజులలో సంతకాలు లేకుండా కేవలం ఆధార్ వేలిముద్రలతో రిజిస్ట్రేషన్ నిర్వహించడం, రిజిస్ట్రేషన్ అనంతరం దస్తావేజును పార్టీలకు ఈ మెయిల్ చేయడం, దస్తావేజులను డిజి లాకర్ నందు భద్రపరచడం వల్ల రిజిస్ట్రేషన్ చేయించుకునే కక్షిదారులకు ఎటువంటి ఉపయోగం. ఉండదన్నారు. ఈ ప్రక్రియ వల్ల సదరు ఆస్తులకు సంబంధించి న్యాయపరమైన ఇబ్బందులు, తగాదాలు వచ్చే అవకాశం. ఉందన్నారు. ప్రజల విలువైన ఆస్తులకు భద్రత కరువతుందన్నారు. ఫిజికల్ దస్తావేజు లేనందున కక్షిదారులలో అభద్రతాభావం పెరుగుతుందన్నారు. చదువురాని కక్షిదారులు, రైతులు మోసపోవుటకు అవకాశం ఉందన్నారు. ఈ పద్ధతిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళాలని దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు సూర్యచంద్రకు లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్‌తో పాటు దస్తావేజు లేఖర్ల సంఘం నర్సీపట్నం అధ్యక్షులు సున్నం చిదంబరస్వామి, వైస్ ప్రెసిడెంట్ నరం సన్యాసినాయుడు, సెక్రటరీ ఆర్.ఎన్.శివకుమార్, వాణి, కన్నబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నర్సీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని 24వ వార్డు శివపురం నూకాలమ్మ తల్లి గుడి దగ్గర బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రత్యేక నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నర్సీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

నర్సీపట్నం ముఠా కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సి పాలిటీ 5వ వార్డు సచివాలయం వద్ద నిరసన తెలియ జేసి సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్ పరిధిలో 300 మంది ముఠా కార్మికులు ఉన్నారని, ప్రతిరోజు షాపులు ఎగుమతులు దిగుమతులు అధిక బరువులు మోస్తూ ఉంటారని, కానీ ప్రభుత్వాలు. పట్టించు కోలేదన్నారు. ముఠా పనులు వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యాపారాలు వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, కనీసం ముఠా కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్‌లు సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ముఠా కార్మికులకు ప్రత్యేక మైన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కె.సూర్యప్రభ, ముఠాకార్మిక సంఘం అధ్యక్షులు గోవిందు, రమణ, శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి వుషూ పోటీల్లో

## జూనియర్ కళాశాల విద్యార్థికి బంగారు పతకం



నర్సీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఈ నెల 29, 30 తేదీల్లో గుంటూరులోని నల్లపాడు ఇండోర్ స్టేడియం జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి వూషు ఛాంపియన్ షిప్ పోటీల్లో నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బి.రాజేశ్వరి 52కేజీల జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.చిన్నారావుతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## డాక్టరేటు పొందిన గుణకు జాతీయ మత్స్యకార సంఘం సత్కారం



నక్కపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

చేపలపై పరిశోధనలో మండలంలోని రాజయ్య పేటకు చెందిన మత్స్యకార మహిళకు మైలపల్లి గుర్రమ్మ (గుణ) డాక్టరేటు లభించింది. ప్రస్తుతం పాయకరావుపేట ప్రభుత్వ కళాశాలలో ఒప్పంద పద్ధతిలో జువాలజీ అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. సముద్రంలో లభించే కానకడత చేపల ప్రత్యుత్పత్తి వ్యవస్థపై గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి, నివేదిక సమర్పించడంతో ఆమెకు డాక్టరేట్ వచ్చింది. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు పట్టా ప్రదానం చేశారు. గుణకు జాతీయ మత్స్యకార సంఘం జిల్లా సభ్యులు దుశ్శాలువతో దంపతులు గుణ, ప్రకాష్ కుమార్ ఇరువురిని సన్మానించారు. జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోవిరి వెంకటేష్, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కొదండరావు, సిరిపల్లి అప్పలరాజు, మండల అధ్యక్షులు వాసుపల్లి శివ, వంకా కాశీరావు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణ రాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు



కోటవురట్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణ రాజుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన కోటవురట్ల మండలం జడ్పిటిసి సిద్ధబత్తుల ఉమాదేవి సత్యనారాయణ అజయ్ దంపతులు తిరుమలలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోడా సింహాద్రి మాస్టారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి



అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఉన్నత చదువులు చదివిన వ్యక్తి, ఆదివాసి హక్కుల పోరాట ఉద్యమ నేత సేవాదృక్పథం కలిగిన మంచి మనసున్న వ్యక్తి కోడా సింహాద్రి మాస్టారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని బోయిగూడ మహిళా ప్రతినిధి సుబోయి రాధాలీల, మహిళలు, యువత కోరుతున్నారు. దీనిలో భాగంగా బుధవారం అరకువేలి మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో ముఖ్య నేతలు, మహిళలు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని కోడా సింహాద్రి మాస్టారు ప్రత్యక్ష రాజకీయాల్లో రావాలని స్వాగతించారు. ఈ ప్రత్యేక సమావేశాల్లో వాళ్ళు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు, చట్టాల పట్ల సింహాద్రి మాస్టారికి పూర్తి అవగాహన కలిగి ఉందన్నారు. అలాగే ఉన్నత విద్యావంతులైన కోడా సింహాద్రి మాస్టర్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ధైర్యాన్ని కల్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల భద్రతే పరమావధిగా భావించి మంచి మనసున్న సామాజికవేత్త కోడా సింహాద్రి మాస్టారు అని ఈ సందర్భంగా మహిళలు సమావేశంలో పేర్కొన్నారు. కాగా ఈ ప్రత్యేక సమావేశాలు రవికుమార్, రవికాంత్ నాయుడు, సుబోయి దేవి ఆధ్వర్యంలో జరిగింది.

## మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవగాహన సదస్సులో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ




అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

మానవ హక్కులపై ప్రజలందరికీ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం అరకులోయల పర్యాటక శాఖ పున్నమి అతిథి గృహం గోష్టి సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొని మాట్లాడారు. మానవ హక్కులు అడుగడుగున ఉల్లంఘనకు గురవుతుందని, ఇటువంటి తరు ణంలో హక్కుల కోసం సంపూర్ణ అవగాహన కలిగి ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హక్కు లు కోరేవారు బాధ్యతలు కూడా నిర్వర్తించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో మానవ హక్కులపై మరిన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు. అలాగే సమాజసేవలో కూడా పాలుపంచుకోవాలని, సమాజానికి కొంత మేలు చేయాలన్న సంకల్పంతోనే అరకులోయలో తన క్వార్టర్స్‌లో గర్భిణుల హాస్టల్స్ నెలకొల్పినట్లు ఆయన అన్నారు. కరోనాకాలంలో మృతదేహాలను తరలించడానికి ఆఖరి రథం ఏర్పాటు చేసి అనేకమందికి తమ సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 2016లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నెలకొల్పి దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో 5వేల మందితో పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో 300 మంది వరకు అడ్వకేట్స్ ఉన్నారని ఆయన అన్నారు. అన్ని ప్రాంతాల్లో తిరిగి మానవ హక్కుల కోసం అవగాహన సదస్సులు పెట్టి మానవ హక్కులు తెలియపరచడమే హ్యూమన్ రైట్స్ ప్రొటె క్షన్ కౌన్సిల్ అప్ ఇండియా ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఎవరికి ఎటువంటి మానవ ఉల్లంఘన జరిగిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కి ఫిర్యాదు చేయవచ్చని ఆయన అన్నారు. రాజ్యాంగంలో 30 రకాల హక్కులు మానవులకు కల్పించిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛ స్వతంత్రంతో జీవిస్తేనే మానవ హక్కులు పూర్తిగా అమలైనట్టు అని ఆయన అన్నారు. ఏపీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్య దర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ నిత్యం మానవ హక్కులు ఉల్లంఘించబడుతూనే ఉన్నాయని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వాకపల్లి సంఘటన నేటికీ ఒక కొలిక్కి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో జీవో నెంబర్-3 రద్దు చేసి గిరిజనుల బతుకులు ప్రశ్నార్థకం చేసిందన్నారు. అలాగే గిరిజన ప్రాంతంలోని గురుకులాల్లో నోటిఫికేషన్లు ఇచ్చి ఒక ట్రైబ్‌ని కూడా నియమించలేదని పాలకవర్గమే మానవ హక్కులను ఉల్లంఘిస్తుందని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో మానవ హక్కులు ఉల్లంఘించి అనేక మందిని పొట్టన పెట్టుకుందన్నారు. అలాగే యూనిఫామ్ సివిల్ కోడ్, అటవీ పర్యావరణ చట్టం పేరుతో మానవ హక్కులను ప్రభుత్వమే కాలరాస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి వాటికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటె క్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ డా.ఎం.విజయ్‌కుమార్ డానియల్ మోడీ, ప్రధాన కార్యదర్శి శెట్టి దిలీప్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అరకులోయ జడ్పిటిసి శెట్టి రోషిని, ఎంపిటిసి దురియా ఆనంద్ కుమార్, ఏపీఆర్‌జెసి ప్రిన్సిపల్ లక్ష్మీనాయుడు, రాష్ట్ర వైస్ చైర్మన్ రవిచంద్ర, హ్యూమన్ రైట్స్ మహిళ నాయకురాలు కృష్ణకుమారి, హెచ్‌ఆర్ పిసిఐ విజయనగరం జిల్లా చైర్మన్ అదృష్ట కుమార్ సౌత్ ఇండియా చైర్మన్ శ్రీకృష్ణ, అరకులోయ డిప్యూటీ తహాశీల్దార్ దొన్ను, హెచ్‌ఆర్పి సీఐ ప్రతినిధులు మొర్డోను రమేష్, వివిధ జిల్లాలు, మండలాల నుంచి వచ్చిన హెచ్‌ఆర్పిసిఐ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న వారికి జ్ఞాపికలను సర్టిఫికెట్లను అందజేశారు.

## స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐ మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పూర్తి పారదర్శకంగా ఎస్ఐ, ఆర్ఎస్ఐల పోలీసు నియామక పరీక్షల నిర్వహణ జరుపుతున్నామని విశాఖపట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ అన్నారు. స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐల పోలీసు నియా మక ప్రక్రియలో భాగంగా విశాఖపట్నం రేంజ్‌కు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 685 మంది మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య (ఫిజికల్ మెజర్మెంట్ అండ్ ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలను కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ, విజయనగరం జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ప్రత్యేక పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. బుధవారం మొత్తం 685 మంది మహిళా అభ్యర్థులకు గాను, 512 మంది హాజరయ్యారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరవు అభ్యర్థులు తప్పనిసరిగా పుట్టిన తేదీకి సంబంధించిన, కనీస విద్యార్హతకు సంబంధించిన, కుల ధృవీకరణకు సంబంధించిన, ఓబీసీ నాన్ క్రిమిలేయర్ అయితే రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న నాన్ క్రిమిలేయర్, అబారిజన్ ఎస్టి అయితే వాటికి సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, అటెస్టేడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలి. అభ్యర్థులకు మొదటగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ పరిశీలన అనంతరం ఎత్తు, బరువుకు సంబంధించిన ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. వాటిలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 1600 మీటర్స్ రన్, తదనంతరం 1600 మీటర్స్ రన్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 100 మీటర్స్ రన్, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీపి.నాగేశ్వరరావు, అధికారులు మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

### అల్లూరి జిల్లా ఏపి టూరిజం కాంట్రాక్ట్ మెయిన్ పవర్ డైలీవేజ్

## ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎంపిక

అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీ టూరిజం కాంట్రాక్ట్, మెయిన్ పవర్, డైలీ వేజ్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయింది. ఈ మేరకు బుధవారం యూనియన్ రాష్ట్ర నాయకులు వంతల బాబురావు ప్రకటన ద్వారా తెలియజేశారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా వి.ఉమా మహేశ్వరరావు (సిఐటియు), కార్యవర్గంలో అధ్యక్షులుగా ఆర్‌వి నరసింహ (బొర్రా), ఉపాధ్యక్షులుగా ఏ.సంజీవరావు (యాత్రనివాస్) జి.గురు, (త్రైడా), ప్రధాన కార్యదర్శిగా వి.అంజలిరావు (మయూరి), సహాయ కార్యదర్శిగా డి.బుధురాజు (అనంతగిరి), జె.సురేష్ కుమార్ (మయూరి), కోశాధికారి గాడి సన్యాసమ్మ (అనంతగిరి), జి.ధర్మా(మయూరి) ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలిపారు. అలాగే నూతన కార్యవర్గంలో సభ్యులుగా జి.మహేష్ (మయూరి), డి.కృప (మయూరి), బి.శాంతికుమారి (యాత్రనివాస్), ఎల్.చిరంజీవి (యాత్రనివాస్), జి.స్వామి (యాత్రనివాస్), టి.నాగేష్ (బొర్రా). కె.సదాశివ (మయూరి), సిహెచ్ క్రిష్ణ (లంబాసింగ్), జె సింహాద్రి (బొర్రా), వైజి లింగేశ్ (త్రైడా), జి.లక్ష్మణ్ (త్రైడా), డి.విజయ్‌కుమార్ (అనంతగిరి), రఘు (లంబాసింగ్), రామారావు (అనంతగిరి), పి.ఆనంద్ (మయూరి) లును ఎన్నుకున్నట్లు ఆయన తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానికి నిరసనగా సిపిఎం సంతకాల సేకరణ




అరకులోయ, ఆగస్టు 30, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సిపిఎం పార్టీ సంతకల సేకరణ పిలుపులు భాగంగా అరకువేలి మండల కేంద్రంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో, ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ, పేదలపై తీరమైన భారం మోపుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు చేయకపోతే రాష్ట్రాలకు అప్పులు ఇవ్వడం కుదరదని బెదిరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం, కేంద్ర విధానాలకు అనుగుణంగా అతి ఉత్సవంతో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచే హారాలు చేస్తూ నిత్యావసర సరుకుల అధిక ధరలు పెంచుతుందని అన్నారు. పేద ప్రజలపై తీవ్రమైన భారం మోపుతుందని, జివో నెం.3 పునరుద్ధరణ చేయాలని, స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని, ఆదివాసుల ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకం, ప్రమోషన్లు, స్థానిక ఆదివాసి యువతకు వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యా, ఆరోగ్యం, వ్యాపార సరుకుగా మారుస్తూ పేదలకు విద్య ఆరోగ్యం అందకుండా కార్పొరేట్ చేతిలో కట్టబెడుతుందని చెప్పారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి బడా కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ సంస్థలు కట్టబెట్టి ఉద్యోగం ఉపాధి లేకుండా యువతకు మోసం చేసిందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 30 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ తగ్గించి సకాలంలో కూలీలు చెల్లించడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా శ్రమ దోపిడి చేయిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పేరుతో సైన్యంలో నాలుగు సంవత్సరాలు కాంట్రాక్టు ఉద్యోగులుగా భర్తీ చేయడం దారుణమని, దేశ భద్రతకు ముప్పు కలిగే విధంగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ సంతకాల సేకరణ చేస్తుందని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సిపిఎం పార్టీ నాయకులు సత్యారావు, మహాదేవ్, సహదేవ్, జొయో, గోపాల్, అర్జున్ పాల్గొన్నారు.

## నక్కపల్లిలో జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన



నక్కపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

జనసేన పార్టీ నక్కపల్లి మండల కార్యాలయ నిర్మాణానికి బుధవారం ఆ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు అనకాపల్లి జిల్లా పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి చేతుల మీదుగా ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని పూజా కార్యక్రమం నిర్వహించి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం బుజ్జి మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో నూతన రాజకీయ పరిణామాలు తీసుకొస్తున్నారని జనసేనకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావులతోపాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## రీతి సాహా కేసులో దర్యాప్తు ముమ్మరం

### హాస్టల్ యాజమాన్యం, బైజూస్ -ఆకాష్ సంస్థల పాత్రపై దర్యాప్తు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పశ్చిమ బెంగాల్‌కి చెందిన రీతి సాహా కేసులో విశాఖ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రీతి సాహ బైజూస్-ఆకాష్ శిక్షణా కేంద్రం అచ్చివర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ నీట్ కోచింగ్ తీసుకుంటూ సాధన-2 హాస్టల్‌లో ఉంటూ, గత నెల 14వ రాత్రి 10.3 గంటల సమయంలో హాస్టల్ టెర్రస్ మీద నుండి క్రిందకు పడి తలకు గాయాలయ్యి చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. కేసును ముందుగా సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి దర్యాప్తు చేశారు. కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయడం కోసం దర్యాప్తు అధికారిగా ఏసీపీ (ఈస్ట్ సబ్-డివిజన్)ను నియమించారు. ఏసీపీ దర్యాప్తులో సాక్ష్యులను మరి కొందరిని విచారించి, సాక్షులు ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా సెక్షన్‌ను మార్చడం జరిగిందని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. హాస్టల్ యాజమాన్యం, బైజూస్-ఆకాష్ సంస్థ, వైద్య సహాయం చేసిన ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం, వారి పాత్రపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఫోరెన్సిక్ లేబోరేటరీ రిపోర్టులు విజయవాడ నుంచి రావలసియున్నదనీ, కావున అందరి పాత్రను, రిపోర్టుల అంశములను పరిశీలించిన పిదప తదుపరి చర్యలు, సంబంధించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

## హౌసింగ్ బిల్లులు మంజూరు చేయండి.. ప్రత్యేక అధికారికి వినతి



నక్కపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డుగల్లులో పెండింగ్ ఉన్న వివిధ రకాల గృహ నిర్మాణాల బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వర రావులు కలసి మండల పరిషత్ ప్రత్యేక అధికారి హౌసింగ్ డిఇలకు బుధవారం వినతిపత్రం అందజేశారు. 2019-20 మధ్యన మంజూరైన ప్రధానమంత్రి యోజన తోపాటు వైఎస్సార్ పథకంలో మంజూరైన గృహ నిర్మా ణాలు బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు తక్షణమే విచారణ చేసి హౌసింగ్ అధికారులు బిల్లులు మంజూరు చేసినట్లు కృషి చేయాలని కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి మంజూరు చేసింది కృషి చేస్తానని చెప్పారు వారితో పాటు వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు ఉన్నారు.

## మల్కాపురం పోలీస్ స్టేషన్లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### హెచ్‌పీసీఎల్ యాజమాన్యానికి డిసిపి కె.ఆనంద్ రెడ్డికి ప్రజల కృతజ్ఞతలు



విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

హెచ్పీసీఎల్ సౌజన్యంతో మల్కాపురం పోలీస్ స్టేషన్లో డిసిపి జోన్-2 కే.ఆనంద్ రెడ్డి, ఏసిపి (హార్బర్) బి.మోసెస్‌పాల్ హెచ్‌పీసీఎల్ రత్నరాజు వాళ్ళ సిబ్బంది ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారం భించారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రజ లకు, ఫిర్యాదిదారులకు ఎప్పటినుండో త్రాగడానికి నీరు లేక ఇబ్బంది పడేవారు. ఆరోగ్య సమస్యలు వస్తూ ఉండేవి. ఈ సమస్యను గమనించిన డీసీపీ జోన్-2 కే.ఆనంద్ రెడ్డి సహృదయంతో, సిబ్బంది, ప్రజలు ఇబ్బందులను తెలుసుకొని ఆ సమస్యను వెంటనే హెచ్‌పీసీఎల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సుమారు రూ.7,17,895లు విలువగల మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రాంట్ చేయించి ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది, ప్రజల త్రాగునీటి సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహాయం చేసిన హెచ్‌పీసీఎల్ యాజమాన్యానికి డిసిపి కె.ఆనంద్ రెడ్డికి ప్రజలు, సిబ్బంది ఆనందంతో అభినం దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.కిరణ్, పీఆర్‌ఓ కాళీ, మల్కాపురం పోలీస్ స్టేషన్ సిఐ జీడీబాబు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో నిందితుడికి ఏడాది జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో విశాఖ ఏసీఎంఎం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మంగళవారం విశాఖపట్నం ఫస్ట్ ఏసీఎంఎం కోర్టు జడ్జి ఈ.రాజేంద్ర దిశ పోలీసు స్టేషన్, క్రైమ్ నెంబర్ 230/2023 యూ/ఎస్ 248(2) సీఆర్పీఎస్ నందు విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి దుప్పడ రాంబాబుకు ఏడాది జైల్ శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2020వ సంవత్సరంలో నోవేటల్ వద్ద వున్న డ్యూ స్పా అండ్ సెలూన్‌లో బ్యూటీషన్‌గా పనిచేస్తున్న మహిళ, ఆమె డ్యూటీ అయిన తర్వాత ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ప్రతిరోజు ఆమెను అనుసరిస్తూ అసభ్యంగా ప్రవర్తించేవాడు. 31/07/2020న ఆమె ప్రైవేట్ భాగాలను తాకి, ఆమెతో అసభ్యంగా ప్రవర్తించి గాయపరచగా ఆమె దిశ పోలీసు స్టేషన్‌కి పిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయగా విచారణ అనంతరం కోర్టు వారుపై సంచలన తీర్పు విధించారు.



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డినీ పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు మర్యాదపూర్వకంగా విజయవాడలోనే తన కార్యాలయంలో కలిశారు. ఆయనతోపాటు నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, శ్రీపతిరాజు, మాజీ జెడ్పిటిసి నీలాద్రి ఈశ్వరరావులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## అందరికీ అత్యంత ఆప్తుడు మా గాజువాక ఎమ్మెల్యే

7వ పేజీ తరువాయి

వస్తూ వుంటాయి పోతూ ఉంటాయి కానీ ఆప్యాయంగా పలకరించే మా మంచి ఎమ్మెల్యే నాగిరెడ్డి దొరకడం చాలా అదృష్టం అది మా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. 2019 ఎన్నికలలో రీల్ హీరో పవన్‌కళ్యాణ్‌ని ఓడించి చరిత్రలో రియల్ హీరోగా నిలిచిపోయిన మా తిప్పల నాగిరెడ్డి అని ప్రజలు ఆయనను అభినందనలతో ముంచేత్తారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మను మర్యాదపూర్వకంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఏపిఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ కలిశారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మను ఆడారి ఆనంద్‌కుమార్ కలిశారు. ఈమేరకు నగరంలోని కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా రహదారులు, కాలువలు, డ్రైనేజీలు మరమ్మత్తులకు నోచుకోక ప్రజలు జీవనానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన్ని కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విశాఖ రైల్వే సంబంధిత సమస్యలపై బిజెపి ఎంపీ జీవీఎల్ రైల్వే డిఆర్ఎంతో భేటీ

7వ పేజీ తరువాయి

సౌరభ్‌ప్రసాద్‌ను కలిసి రైల్వే ప్రయాణీకుల సమస్యలు కొత్త ప్రాజెక్టుల విషయాలపై కూలంకుషంగా చర్చించడం జరిగింది. ప్రధానంగా సాధారణ బోగీల పెంపు, దువ్వాడలో వందేభారత్, బెంగళూరు దురాంతో రైళ్ల స్టాప్ రైల్వే స్టేషన్‌ల ఆధునీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి ప్రయాణీకుల సౌకర్యాలపై చర్చ జరిగింది. విశాఖ నుంచి బయలుదేరే రైళ్లలో అన్ రిజర్వుడు, సాధారణ బోగీల సంఖ్యను పెంచాలని తద్వారా సాధారణ ప్రయాణీకుల ఇబ్బందులను తగ్గించే విధంగా ఎక్కువ అవకాశం కల్పించాలని ఎంపీ జీవీఎల్ డిఆర్ఎంను కోరడవం జరిగింది. రైల్వే డివిజన్ హాస్పిటల్ పనిచేసే సిబ్బంది అక్కడి డాక్టర్ల కోరికపై హాస్పిటలలో గల కొన్ని సమస్యలపై డిఆర్ఎంతో జీవీఎల్ మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రభుత్వం అమృత భారత్ రైల్వే స్టేషన్ల నిర్మాణం గురించి జీవీఎల్ చర్చించారు. వీటితో పాటు స్థానికంగా ఇప్పటివరకు మూసివేసియున్న రైల్వే ఆఫీసర్స్ కాలనీ పక్కన గల రైల్వే గ్రౌండ్‌ను వాకర్స్ ఉదయం సాయంత్రం పూట నడకకు అనువుగా తెరిపించమని స్థానికుల కోరికపై కోరడం జరిగింది. రైల్వే డిఆర్ఎం కార్యాలయం పక్కన గల చిరువ్యాపారులను ఖాళీ చేయించిన నేపధ్యంలో వారికి మరొకసారి అక్కడే వారి వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించమని కోరారు. ఈ సమావేశంలో జివిఎల్‌తో పాటు ఎం ఆర్ పి ఎస్ నాయకులు, శ్రీనివాస్, రైల్వే గ్రౌండు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అత్తిలి శంకరరావు, బిజెపి నాయకురాలు కణితి విజయలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు. జీవీఎల్ ప్రతిపాదనలకు విశాఖరైల్వే డిఆర్ఎం సానుకూలంగా స్పందించి సమ్యలను వెంటనే పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. పై విషయాలు మరికొన్ని రోజుల తర్వాత మరోసారి సమీక్షించడం జరుగుతుంది అని జీవీఎల్ తెలియజేశారు.

## రాష్ట్రంలో 5 లక్షల పేదల ఇళ్లు రెడీ

7వ పేజీ తరువాయి

వేరే అవసరాలకు వినియోగపడుతుందన్నారు.

### ఆందోళన కలిగించే స్థాయిలో సైబర్‌నేరాలు:

దేశంలో సైబర్‌నేరాలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతున్నాయని ప్రజలు పెద్దఎత్తున సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. మోసాలకు గురై కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోగొట్టుకుంటున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలతో కలిసి సైబర్ నేరగాళ్ళను పట్టుకుని జైల్లో పెట్టాలని అన్నారు. అన్ని సెక్యూరిటీ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలూ కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే సైబర్‌నేరాలను అరికట్టవచ్చన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సైబర్‌నేరాలు షాక్‌కు గురిచేస్తున్నాయని గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సైబర్ నేరాలు 200 శాతంపైబడి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. 2022 జనవరి 1 నుంచి జూన్ 30 వరకు ఢిల్లీ పోలీసులు 7,500 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుకుంటే అదే ఆరు నెలల కాలానికి ఈ సంవత్సరం ఏకంగా 24,000 ఫిర్యాదుల అందుకున్నారని చెప్పారు. అలాగే సైబర్ మోసాల్లో పోగొట్టుకున్న సొమ్ము కూడా గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం భారీగా పెరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు.

## మహిళా పక్షపాతి పార్టీ టిడిపి

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

మహిళా పక్షపాతి పార్టీ టిడిపి అని తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎం శ్రీభరత్ అన్నారు. బుధవారం రక్షాబంధనం సందర్భంగా బీచ్ రోడ్డులో ఉన్న ఆయన కార్యాలయంలో మహిళలు పెద్దఎత్తున వచ్చి ఘనంగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలతో రాఖీ కట్టించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు ఎప్పుడు పెద్దపీట వేస్తుందని మహిళ కోసం టీడీపీ ప్రత్యేక మేనిఫెస్టోను తీసుకొచ్చిందని అన్నారు. విశాఖలో ఆర్భాటంగా నిర్మించిన బస్సు బే కూలిపోయింది. కూలిన సమయంలో ఎవరు అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయిందని అన్నారు. బస్సు బేనే సరిగ్గా నిర్మించలేనివారు విశాఖను రాజధానిగా ఎలా చేస్తారని ప్రశ్నించారు. రుషికొండ వద్ద గీతం విద్యార్థుల కోసం బస్సు స్టాప్ నిర్మిస్తే అభివృద్ధి పనుల పేరుతో కూల్చేశారు రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఎన్‌టీఆర్ శతజయంతి సందర్భంగా 100 రూపాయల నాణెం విడుదల చేయడం ఆనందంగా ఉంది రాష్ట్రపతి చేతుల మీదుగా 100 రూపాయల నాణెం విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి తిరుపతి ఎన్నికలు జరిగిన తీరు దొంగ ఓట్ల నమోదుపై వివరించారు మేము ఎన్నికల కమిషనర్‌ను కలిసిన కొద్ది సమయంలోనే వైసీపీ వాళ్ళు కలవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పెద్దఎత్తున దొంగ ఓట్లను నమోదు చేసింది అని ఆరోపించారు. పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## టొయోటా రూమియన్ బుకింగ్‌లు ప్రారంభం

అల్లిపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ అధికారికంగా బుకింగ్ ప్రారంభాన్ని దాని తాజా ఆఫర్ పూర్తి సరికొత్త టయోటా రూమియన్ ధరలను ప్రకటించింది. ఆగస్ట్ నెలలో ప్రారంభంలో విడుదల చేశామని టీకేఎం సేల్స్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్‌సూద్ చెప్పారు. ఇది వినియోగదారుల నడుమ పూర్తి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బీ ఎంపీవీ దాని సాటిలేని స్థలం సౌకర్యం ఆకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయి. టీకేఎం తాజా ఆఫర్ ఎక్స్ షోరూమ్ ధరలలో రూ.19029,000 నుంచి రూ. 13,68,000లో లభిస్తుందని దీని డెలివరీ సెప్టెంబర్ 8నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈ 7సీటర్ ఎంపీవీ నియోడ్రైవ్ టెక్నాలజీ , ఈ-సీ ఎన్ జీ టెక్నాలజీ కలిగి ఉండటంతో పాటు 1.5లీటర్ కే సిరీస్ పెట్రోల్ ఇంజన్‌తో శక్తివంతమైనది తెలిపారు.

## టాటా క్విజ్ ఏపీ ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ విజేతగా నగరంలోని విద్యార్థి

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

భారతదేశపు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బిజినెస్ క్విజ్ టాటా క్రూసిబుల్ క్యాంపస్ క్విజ్ 2023 క్లస్టర్ 1 ఫైనల్స్‌లో విశాఖలోని సమత కాలేజీకి చెందిన ఆక్ష పల్లె విజేతగా నిలిచారు. ఏపీ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తూ క్లస్టర్ 1 ఫైనల్స్‌లో పాల్గొన్న వారందరి నుండి వచ్చి ప్లాన్ ట్రోఫీని ప్రదర్శన స్థాయి పోటీలు జరిగాయి. విజేత రూ. 35వేల నగదు బహుమతితో పాటు జోనల్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించారు ఏపీలో ని కొవ్వాడ లోని విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి చెందిన ప్రియాగ్గాపాటి రన్నరప్‌గా ప్రకటించబడింది. ఆమె రూ. 18వేల నగదు బహుమతిని గెలుచుకుంది. ఈసంవత్సరం క్యాంపస్ క్విజ్ కోసం దేశం 24 క్లస్టర్ లుగా విభజించబడింది. ఆన్‌లైన్ ప్రిలిమ్స్ స్థాయిల తర్వాత ప్రతి క్లస్టర్ నుంచి టాప్ 12ఫైనలిస్టులు వైల్డ్ కార్డు ఫైనల్స్‌కు పార్టిసిపేట్ చేయవచ్చు. పిరిలో టాప్ 6ఫైనలిస్టులు వైల్డ్ కార్డ్ ఫైనల్స్‌కు పార్టిసిపేట్ చేయవచ్చు. ఈ 24క్లస్టర్లను దక్షిణం తూర్పు పశ్చిమం ఉత్తరం అంటూ నాలుగు జోన్లుగా విభజించబడ్డాయి. వీరు జాతీయ ఛాంపియన్ టైటిల్ కోసం పోటీ పడనున్నారు. విజేతలు రూ. 2.5 లక్షలు ప్రతిష్టాత్మకమైన టాటా క్రూసిబుల్ ట్రోఫీ అందుకుంటారు.

## సెప్టెంబర్ 2న అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

జగదాంబ, ఆగస్టు30, ప్రభాతవార్త

అప్పుఘర్‌నగర్ శ్రీభూ సమేత విజయ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అప్పుఘర్‌నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఆలయ ఇఒ పిఎస్ఎన్ మూర్తి సహకారంతో సెప్టెంబర్ 2వ తేదీ శనివారం ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం5.30 నిమిషాల వరకు శ్రీవారేరామ సంకీర్తన భక్తబృందం కార్యదర్శి ఎస్.సీతాపతిరావు ఆధ్వర్యంలో వివిధ సంగీత రాగాలతో సంకీర్తన రూపంలో 108 సార్లు హనుమాన్‌చాలీసా పారాయణ విశ్వశ్రేయస్సును ఆకాంక్షిస్తూ లోకకళ్యాణార్థం నిర్వహించడం జరుగుతుంది. భక్తులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీభూ సమేత విజయ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమత్స్వామి కృపను పొందమని శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ ప్రతినిధి బి.హరినాథ్, శ్రీవారేరామ సంకీర్తన భక్త బృందం ఉపాధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్.వి. రాజశేఖరులు కోరారు.

## జగనన్న కాలనీలో వైకాపా నాయకులు అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్ డిమాండ్



అనకాపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

జిల్లాలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులు ముసుగులో వైకాపా నాయకులు దర్జాగా ప్లాట్లు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష పేర్కొన్నారు. జగనన్న కాలనీలో వైఎస్ఆర్సిపీ నాయకులు స్థలాలు కబ్జా చేసి అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకున్నారన్నారు అధికారులు సైతం వీళ్ళ వైపు కన్నెత్తి చూడడం లేదు జిల్లాలోని పాయకరావుపేట నక్కపల్లి రాంబిల్లి మునగపాక అచ్యుతాపురం అనకాపల్లి, నియోజవర్గంల్లో జగనన్న కాలనీలో భారీ స్థాయిలో అవినీతి చోటు చేసుకుందన్నారు. అనకాపల్లి మండలంలోని అక్కిరెడ్డిపాలెం మారేడుపూడి గోపాలపురం, వెంకటరమణపేట గ్రామాలల్లోని జగనన్న కాలనీలో వైకాపా దొంగలు దర్జాగా భారీ భవంతు నిర్మాణాలు కడుతున్నా అధికారులు పట్టించుకోవడవం లేదనన్నారు. ఇటీవల అక్కిరెడ్డిపాలెం గోపాలపురం, మారేడు పూడి జగనన్న కాలనీలో అక్రడమాల చేసుకున్నాయని పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గోపాలపురం కాలనీ మారేడుపూడి జగనన్న కాలనీలో భారీ స్థాయిలో అవినీతి జరుగుతుందని ఆరోపించారు. లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇల్లను సైతం నాయకులు బలవంతంగా లాక్కొని అమ్మకాలు చేపట్టి లక్షలు సంపాదిస్తున్నారు జగనన్న కాలనీలో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకుపోవడం దుర్మార్గమన్నారు. లబ్ధిదారులు మూసుకులో వైకాపా దొంగ లో కొండలను తవ్వేసి గ్రావెల్ రాయినీ సైతం అక్రమంగా అమ్మకాలు చేపట్టారన్నారు. తక్షణమే జగనన్న కాలనీలో జరుగుతున్న అవనీతిపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి అక్రమాలు వెలుగులోకి తీసుకురావాలన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అనుబంధమే రక్షాబంధన్

### -హిమ దాస్‌కు రక్షాబంధన్‌లు కట్టిన నర్సింగ్ సిబ్బంది



జగదాంబ, ఆగస్టు30, ప్రభాతవార్త

హిమ హ్యూమానిటేరియన్ సంస్థ, ఒరిస్సా స్టీవ్‌డోర్స్ సింహాద్రి టిఎంటి ఆధ్వర్యంలో 'రక్షా బంధన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఆవరణలో గల రెడ్‌క్రాస్ సొసైటీ వద్దగల ఫంక్షన్ హాల్లో 'రాఖీ' సంబరాలు ఘనంగా నిర్వహించారు. హిమ హ్యూమానిటేరియన్ సంస్థ ఫౌండర్ టివిడి దాస్‌కి కెజిహెచ్ నర్సింగ్ చెల్లెల్లు 'రక్షాబంధన్'లు సామూహికంగా దాస్ చేతికి కట్టి ఆశీర్వదించారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ పి.అరుణాదేవి సమక్షంలో ఈ రాఖీలను కట్టారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా స్టీవ్‌డోర్స్ వైస్‌ప్రెసిడెంట్ జెకె నాయక్, టుటౌన్ క్రైమ్ ఎస్ఐ అల్లిపిల్లి అప్పారావు, విజేత హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కె.కూర్మనాథ్, మురళీకృష్ణ, చింతపల్లి శ్రీనివాస్, ప్రముఖ మహిళా సంఘాలు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. సింహాద్రి టిఎంటి డైరెక్టర్ వివికృష్ణారావు మాట్లాడుతూ అన్నాచెల్లెల్ల అనుబంధమే ఈ రక్షాబంధన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా హిమ ఫౌండర్ టివిడి దాస్‌కు రాఖీ కట్టి చెల్లెళ్ళకు బహుమతులు ఇచ్చి సత్కరించారు.

## పాల్తేరులో మహాదేవుని ఆధ్యాత్మిక శోభ

### 50 మందికి ఉచితంగా కాశీయాత్ర




పాయకరావుపేట రూరల్, ఆగష్టు 30 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో పాల్తేరు, అంకంపేట గ్రామాలలో బుధవారం మహాదేవుడు పరమశివుడు నామస్మరణతో భక్తులలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనేక శివనామాలతో ఆమహాదేవున్ని భక్తులు పరిపరివిధాలుగా స్తుతి ంచారు. గ్రామానికి చెందిన దేవవరపులోవరాజు చారిటబుల్‌ట్రస్టును ఏర్పాటుచేసి ఈ ట్రస్టు ద్వారా పాల్తేరు, అంకంపేట గ్రామాలకు చెందిన 50 మంది భక్తులను ఉచితంగా కాశీయాత్రకు తీసుకువెళ్ళారు. పాల్తేరు నుండి విశాఖపట్నం వరకూ బస్సుప్రయాణం చేయించి అనంతరం విశాఖనుండి కాశీవరకూ రైలు మార్గం ద్వారా భక్తులను కాశీ యాత్రకు తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ దేవవరపు రాంబాబు అతని సోదరులు ప్రజాసేవా అలాగే ప్రజాహిత, దైవ కార్యక్రమాలలో అనునిత్యం చురుకైన పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. భవిష్యత్‌లో కూడా ఆయన తండ్రి దేవవరపులోవరాజు పేరిట మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాలన్న మంచి ఉద్దేశ్యంతోనే దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్టు ఏర్పాటుచేయడం జరిగిందని తెలియచేసారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కుమ్మరిలోవ తపోవనంనకు చెందిన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ హాజరయ్యారు. స్థానిక రామాలయంలో స్వామీజీ ఇందుకు సంభందించిన ప్రత్యేకపూజలు చేశారు. స్వామీజీ కాశీయాత్ర పట్ల భక్తులకు అనుగ్రహభాషణం కలుగజేశారు. భక్తులకు ఉచితంగా కాశీయాత్రసదుపాయం కల్పించిన దేవవరపులోవరాజు కుటుంబసభ్యులను అభినందించారు. అనంతరం గ్రామస్థులతో స్వామీజీ కాశీయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకటేశ్వరరావు, విశ్వనాధుని బద్రీనారాయణ, కొమ్మిరెడ్డి సత్తిబాబు, గోనెలదివాణం, దేవవరపుబుజ్జి, గొల్లపల్లిసత్తిబాబు, విశ్వనాధుని వెంకటేశ్వరరావు, దేవవరపు రాంబాబు, కొంకుపూడిరాజబాబు, కొంకిపూడి మూలయ్య, సుంకరరమణారావు, దేవవరపు కన్నారావు, గ్రామప్రజలు గ్రామపెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా సాగిన 'అభినవ తారవో' సినీ గీతాలాపన

### ఘనంగా భషన్‌బ్రదర్స్ 31వ వార్షికోత్సవం



జగదాంబ, ఆగస్టు30, ప్రభాతవార్త

భూషణ్ బ్రదర్స్ కల్చరల్ అండ్ ఆర్ట్స్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవాల సందర్భంగా బుదవారం సాయంత్రం విశాఖ పౌరగ్రంధాలయంలో అభినవ తారవో శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఫణిభూషన్, యమున, రామకృష్ణ, గిరిజ, కృష్ణంరాజు, రమణి, శశిభూషణ్; సుజాత, ఉమాభూషణ్, జ్యోతి, వెంకట్, హర్షిణి, భూపతిరావులు పాడిన చిత్రగీతాలు ప్రేక్ష కులను కట్టిపడేసాయి. అనంతరం ఇటీవల ఈటివి పాడుతా తీయగాలో గీతాలు పాడి ప్రముఖుల ప్రశంసలు అందుకున్న బంకపల్లి హారిషత, దుబాయ్‌లో జరిగినజాతీయ బాక్సింగ్ పోటీల్లో బంగారుపతకం సాధించిన గోకా రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ సకల కళాకారుల సంఘం ప్రధానకార్యదర్శి చెన్నాతిరుమలరావు, వికసం మాజీ చైర్మన్‌కొణతాలరాజు, న్యాయవాది ఎస్ఎస్ఎన్ రాజు ఆధ్యాత్మికవేత్త ఫణిస్వామి, వాఖ్యాత రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమసమాజంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



జగదాంబ, ఆగస్టు 30, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఎవిఎన్‌కళాశాల సమీపంలో గల ప్రేమసమాజంలోరాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ మహిళా సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు ల్పెసీ ప్రేమసమాజంలో గల అందరికి రాఖీలుకట్టి వారి ఆశీస్సులు పిపొందారు. ఈ సందర్భంగా వివేకానద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాఖీపైర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు మా సంస్థ మహిళా సభ్యులు సోదరభావంతో, ప్రేమసమాజంలో గల అన్నదమ్ముల అందరికి రాఖీలు కట్టి, వారికి మేమున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళాసభ్యులునాగమని, భవాని, సుజాత, రత్న, ఉమాదేవి, కనకమహాలక్ష్మి, అచ్యుత, సంస్థ ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమసమాజంలో అమ్మాయి వివాహం



జగదాంబ, ఆగస్టు 30, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్‌లో గల ప్రేమసమాజం అనాధ బాలబాలికల ఆశ్రమం తండ్రిని కోల్పోయి చిన్ననాటి నుండి ఆశ్రయం పొందిన కుమారి మేఘనాకు తన తల్లి పెండ్లి సంబంధం నిశ్చయం చేసారు. వరుడు అనంత్‌కుమార్ ఆరిలోవ బాలాజీ నగర్ నివాసి. నూజివీడు సిఎ కాలేజీలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రేమ సమాజం కార్యవర్గం అనుమతితో బుధవారం ప్రేమసమాజంలో కంచర్ల అన్నపూర్ణాదేవి ఎసి ఆడిటోరియంలో వివాహం జరిపేందుకుఅనుమతి ఇస్తూ, వచ్చిన అతిధులకు మధ్యాహ్నం విందు ఇచ్చారు. సమాజం తరుపున పెండి జరిపేందుకు ఖర్చులు చేయగా, కార్యవర్గ సభ్యులు గ్రంధి మల్లికా మనోజ్, బుద్ధశివాజీ, ఎం.హనుమంతరావు కె.నరసింహమూర్తి, డబ్ల్యుభాస్కరరావు, ఎహెచ్ఎన్.వెంకట్రావు, ఐఐసిఎం ప్రసాద్, పి.గణపతిరావు, కె.హరిమోహన్‌రావు, ఎ.నాగేశ్వరరావు, ఎస్.దివాకర్, సరగడం సత్యనారాయణ, కె.కృష్ణారావు, ఎ.దికర్, పిశ్రీనివాస్, బాలాజీ కుమార్ అందచేసిన మొత్తం రూ.61,000 రూపాయలను పెండ్లికుమార్తె పేరున బ్యాంక్‌లో ఫిక్సెడ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను ఆమెకు వివాహ కానుకగా అందచేసారు. ప్రేమ సమాజంలో జరిపిన అనాధ బాలిక పెళ్లిళ్లకు హాజరౌతూ సుమారు 13 వివాహాల నుండి బంగారు వస్తు రూపే సహాయమందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక్ మార్వారీ సమ్మేళన్ కమిటి అధ్యక్షులు చాంద్‌మాల్ అగర్వాల్ ఎప్పటి వలే సమాజం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల సమక్షంలో వివాహం రోజున ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక్ మార్వారీ సమ్మేళన్ కమిటిఅధ్యక్షులు చాంద్‌మాల్ అగర్వాల్, కార్యదరి ్శ పోడేశ్వర్ పురోహిత్, పవన్‌కుమార్ కంసల్య, సరక్‌చక్, సంయుక్తకార్యదర్శి గిర్ధారీలాల్ అగర్వాల్, ప్రేమలత అగర్వాల్, లతాపోడేశ్వర్, ఇతర సభ్యులు ప్రేమసమాజం ఆఫీస్‌లో హాజరై కాబోయే నూతన వధూవరులకు బంగారుతాడు, జత వెండ పట్టీలు, కాలి వెండిట్టెలు, బంగారు ముక్కు పుడక, రెండు వాచీలు, వధూవరులకు నూతన వస్త్రాలు ఇతర సామాగ్రి తదితర రూ 1.05,000 విలువగల కానుకలను అందచేసారు. ఈకార్యక్రమం ప్రేమసమాజం అధ్యక్షులు బుద్ధశివాజీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధ్యక్షులు ఎం.హనుమంతరావు, కె.నర్సింహామూర్తి, కార్యదర్శి హరిమోహన్‌రావు, అడ్వయిజర్ డా.పి.విశ్వేశ్వరరావు, సంయుక్తకార్యదర్శి వి.కె.సురేశ్‌కుమార్, ఎస్.గౌరీప్రసాద్, కార్యవర్గ సభ్యులు పి.గణపతిరావు, ఉప్పలభాస్కరరావు, ప్రేమసమాజం సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## కోడికత్తి కేసు డిఫెన్స్ న్యాయవాది సలీంను కలిసిన విదసం నేతలు



జగదాంబ, ఆగస్టు30, ప్రభాతవార్త

కోడికత్తికేసులో నిందుతు జనపల్లి శ్రీనివాసరావు తరపున ఎన్ఐఎ కోర్టులో వాదిస్తున్న న్యాయవాది సలీంఉ వారి కార్యాలయంలో విదసం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. సంచలనం సృష్టించిన కేసులో సంచలన నిజాలు వెల్లడించి ఉచితంగాన్యాయసహాయం అందిస్తున్నందుకు లాయర్‌సలీంకు దళితసంఘాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు సలీం నిజమైన వకీలు సాబ్ అనిఅభివర్ణించారు. విదసం ఐక్యవేదిక కన్వీనర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ భారీ మొత్తంలో ఫీజు తీసుకోదగినెన్ఐఎ కేసును ఉచితంగావాదించడానికి సలీం ముందుకురావడం నిందితుడి కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందన్నారు. లాయర్ సలీంతో పాటు విదసం ఐక్యవేదికకూడా జనపలి శ్రీనివాసరావుకున్యాయం జరిగేలా అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ వేమన, సోడదాసి సుధాకర్, కోల హరిబాబు, డి.నిర్మల, కుంచేమధు, కస్తూరవ వెంకటరావు, జిసిహెచ్ అప్పలరాజు, తొత్తరమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో నూతన భవనం ప్రారంభించిన నగర మేయర్



జగదాంబ, ఆగస్టు30, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డురేసపువానిపాలెం వద్ద 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనంప్రారంభోత్సవం, మరో 20లక్షల రూపాయల వ్యయంతోఅదనపు బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమం 24వ వార్డు కార్పొరేటర్ సాడిపద్మారెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి , విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త , రాష్ట్ర నెడ్‌కాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మౌలిక వసుతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా నూతన సచివాలయం భవనాలను, అంగన్‌వాడి భవనాలు, సామాజిక భవనాలు కూడా నిర్మిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఇఇ శ్రీనివాస్, డిఇ శ్రీనివాసరాజు, ఎఇ శ్రీరామ్మూర్తి, మాజీ కార్పొరేటర్‌జి.వి.రమణి, 24వరవార్డుసీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఇప్పుడే పెళ్ళి వద్దు- చదువే కావాలి' పోస్టర్ ఆవిష్కరణ



జగదాంబ, ఆగస్టు 30, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో గల బాలవికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన ఇప్పుడే పెళ్ళివద్దు-చదువే కావాలి పోస్టర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బుధవారం ఎయు సోషల్ వర్క్ విభాగం హెడ్‌చాంబర్‌లో సంస్థ వ్యవస్థాపకకార్యదర్శి నరవప్రకాశరావు సోషల్ వర్క్ హెడ్ డాక్టహరనాథ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరవ ప్రకాశరావు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం సామాజిక భాధ్యత అనిఅందుకు ప్రజలకు చేరువుగా..పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలతోకలిసి పనిచేసి ఈ అనాగరిక చర్యను ఆపాలన్నారు. డాక్టర్ హరనాథ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిఓదించడం ఉపాధ్యాయులు, మతపెద్దలు, స్వచ్ఛంద సంస్థలు నిరంతరంకలిసి పనిచేయడం బాల్యవిఆహాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కోర్కెలు తీర్చే కైలాస నాథుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు.

# సీతంలో స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ సెమినార్



మాధవధార, ఆగస్టు 30, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల లో ఇనిషియేటిగ్ స్టార్టప్ అండ్ బిల్డింగ్ ఇట్స్వాల్యూ పేరుతో కళాశాలలో సీతం ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి)లో భాగంగా ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అంకురా పరిశ్రమ వీహాన్ ఎలక్ట్రిక్ అండ్ టేక్ టీమ్ సొల్యూషన్స్ ఫౌండర్ అండ్ సీఈఓ నల్లమల్లి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ స్టార్టప్ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం వాటి ప్రాముఖ్యతను, లాభనష్టాలపై ముఖ్యంగా వివరిం చారు. ప్రతి ప్రముఖ కంపెనీలు ముందుగా స్టార్టప్గా ఆవిర్భవించడం వాటి ఎదుగుదల కోసం అందులో ఎదురు అయ్యే అవరోధాలు ఎలా అధిగమించాలి, వాటి మధ్య ఉండే అనేక సాంకేతిక, వ్యాపార కార్య నిర్వహణ కోసం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రస్తుతం సమాజంలో ఉండే సమస్యలు పరిష్కరించడం వాటిని అర్థం చేసుకొని నూతన ఆవిష్క రణలు చెయ్యాలని అభిప్రాయాన్ని తెలియజేశారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ పరిశ్రమ రంగం ఎదుగుతున్న సమయంలో ప్రస్తుత టెక్నాలజీలు ఉపయోగిస్తూ అందుకు గాను చాలా అంకుర కంపెనీలు ముందుకు వచ్చాయని రానున్న కాలంలో మరెన్ని కొత్త కంపెనీలు రావాల్సిన అవసరం ఉందని విద్యార్థి దశలోనే పరిశ్రమలు కోసం అవగాహన అందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు వెంకటరెడ్డి ప్రసంగం శ్రద్ధగా విని తమ సందేహాలను నివృత్తి చేసుకొన్నారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడు తూ పారిశ్రామిక వేత్త రోజు వారి కార్యనిర్వహణ, స్టార్ట్-అప్ పరి శ్రమలలో ఉండే వివిధ కోణాలు వాటి అనుభవాలనుప్రాముఖ్యతను తెలుసుకోవాలి. అందుకు అనుగు ణంగా తరచుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులు స్ఫూర్తిని పొందే విధంగా సీతం కళాశాల యాజ మాన్యం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లా డుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులకు నూతన ఆవిష్కరణ, అంకుర పరిశ్రమలపై అవగాహన పెంపొందించడం కోసం కళాశాలలో ఇన్నోవేషన్కు సంబంధించిన ఏడు రకాల సెమినార్లు నిర్వహించామని తెలియజేశారు. మెకానికల్ విభాగాధిపతి సీహెచ్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# అధిక లోడు తీసుకు వెలుతున్న 14 వాహనాలపై కేసులు నమోదు



మాధవధార, ఆగస్టు 30, ప్రభాతవార్త

వాహనాలను అధిక లోడుతో నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డిటిసి రాజారత్నం తెలిపారు. నిన్న జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అధిక లోడుతో తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 14 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ప్రత్యేక తనిఖీల్లో మోటారు వాహన తనిఖీ అధికార్లు కె.ప్రవీణ్కుమార్, కె.శ్రీనివాస్, మన్మోహన్, ఆర్.సుధీర్, జి.సత్యం నాయుడు, రోఖీ మున్నీషా, సహాయక మోటారు వాహన తనిఖీ అధికార్లు, శిరీష దేవి, లలితా, సృజన శ్రీనివాస్ యాదవ్, ఎం.ఎస్.వి.ప్రకాశ్రావు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యలు పరిష్కరం చేయుటకు నిధులు మంజూరు



హుకుంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రభుత్వం రోడ్డు సమస్యలు పరిష్కరం చేయుటకు నిధులు మంజూరు చేసిందని పంచాయితీరాజ్ ఏఈ శెట్టి సంజీవరావు తెలిపారు. బుధవారం తమ కార్యాలయం వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తడిగిరి పంచాయితీ రోడ్డు కామయ్యపేట రోడ్డు జంక్షన్ నుంచి తడిగిరి వరకు నిధులు 99 లక్షల 90 వేలు మంజూరు. తడిగిరి జంక్షన్ నుంచి కామయ్యపేట గరడపల్లి వరకు పార్టీ వోల్ ప్రేరోడ్లు నిధులు 1కోటి 18లక్షల 40వేలు మంజూరు అయిందని కుంతుర్ల నుంచి రింగ్ రోడ్డు సార్లం ములు మెట ఆమోరు మీదుగా తడిగిరి పంచాయితీ బొడ్డ పట్టు గ్రామం వరకు పంచాయితీరాజ్ నిధులు 1, కోటి 40 లక్షలు ప్రభు త్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనులన్నీ ఇప్పటికే మొదలైపోయాయని తొందరగా పూర్తి చేయుటకు కాంట్రాక్టులకు తెలియజేయడం జరిగిందని నాణ్యత పాటించకపోతే కాంట్రాక్టర్పై తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మూలాకలాపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం



యలమంచిలి, ఆగస్టు 30, ప్రభాతవార్త

యలమంచిలి మండలం మూలాకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిమెంట్ కర్మాగారం నందు ఫ్యాక్టరీ స్థాపించి 16సం.లు పూర్తి చేసుకున్న సంద ర్భంగా విశాఖపట్నం ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఉద్యోగులు కార్మికులు కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని 78 మంది రక్తదానం చేశారని ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ విహెచ్ చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ విహెచ్ చౌదరి జిఎం ఆపరేషన్ బి.రామస్వామి సీనియర్ డీజీఎం పీఎంఏ ఎల్.శ్రీనివాసరావు ఓహెచ్సి ఇన్చార్జ్ బి.రాజు ఇతర ఉద్యోగులు కాలనీవాసులు కార్మికులు పాల్గొన్నారు.

# మెప్మా కార్యాలయంలో యలమంచిలి పట్టణ మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం



యలమంచిలి, ఆగస్టు 30, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణ మహిళా సమైక్య సర్వసభ్య సమా వేశం ఆధ్వర్యంలో బుధవారం మెప్మా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైస్చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు ధర్మవరం కౌన్సిలర్ కొట్టారు నాగమణి మున్సిపల్ కమిషనర్ వీరయ్య పాల్గొ న్నారు. 45 ఎస్ఎల్ఎఫ్ఎస్ ఉన్న పట్టణంలో సమైక్యలో మహిళలు బ్యాంకుల ద్వారా బ్యాంకు రుణాలు ఐదు లక్షల నుండి 20 లక్షల వరకు పొందుతున్నారని సమైక్యలో ఒక్కొక్క సభ్యులు వ్యాపారాలు అభివృద్ధి చేసుకొనుటకు సమైక్య టిసిఎఫ్ల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ సంఘాల ప్రగతిని పట్టణ సమైక్య ప్రెసిడెంట్ వద్దకు అప్పల నరసమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ సమైక్య పొదుపు అప్పులు సమైక్య లావాదేవీలు ఆడిట్ రిపోర్టును చదివి వినిపిం చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమిషనర్ వైస్ చైర్మన్ సభ్యులు, పట్టణ సమైక్య సేవలు కొని యాడారు. ప్రతి సమైక్య పరిధిలో బ్యాంకు లింకేజీ నుండి తీసుకున్న రుణాలు ద్వారా ఉత్పత్తులను తయారు చేయడం సంఘాల సమైక్య ఉమ్మడిగా వ్యాపార అభివృద్ధి చేసుకునే ఆర్థిక పరిస్థితిని సాధించా లని జీవన విధానాలను పెంచుకోవాలని సూచించారు. పేపర్ ప్లేట్లు తయారీ యూనిట్ నాప్కిన్స్ పేపర్ కవర్స్ అగరబత్తి తయారీ సోప్స్ సర్ఫ్ ఫినాయిల్ ఉత్పత్తులు తయారుచేసే వారు సంఘంలో ఉన్నారని వారందరూ ఒక యూనిట్గా జీవన విధానాలను పెంచుకోవాలని తెలియజేశారు. జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేయడానికి బిల్డింగ్ రిజిస్ట్రేషన్ పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఏపీ శ్రీనివాసరావు సిపిఎం పద్మావతి డిపిఎంయు స్టాఫ్ సందీప్ వరలక్ష్మి సీఎల్ఆర్పిఎస్ సత్య కృష్ణవేణి సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# త్రాగునీటి చేతిపంపు ఏర్పాటుకు శంకుస్థాపన..


## త్రాగునీటికి ఇబ్బందులు ఉండవు... వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

నక్కపల్లి మేజర్ పంచాయితీ పరిధిలో త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుం డా ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగిందని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి నిధుల నుంచి మేజర్ పంచా యితీ బోర్డుకు పట్టణంలోని బందారు పేట, అంబేద్కర్ భవనం వద్ద బుధవారం శంకుస్థాపన చేశారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి కొళా యిలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా మిగతా అవసరాలకు ఉపయోగపడేటట్లు చేతిపంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఏనుగు పల్లి రత్నం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సర్పంచ్ నేతల జయలక్ష్మికుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు (అచ్చిరాజు), వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కర్రి బాబ్జి, కొలనాటి నానాజీ తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా క్షేత్ర స్థాయిలో భూ రికార్డుల శుద్ధీకరణ : జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్



పాడేరు ఆగస్టు 30, ప్రభాతవార్త

భూముల రీ సర్వే నక్షమంగా నిర్వహించి పకడ్బందీగా భూ రికార్డుల శుద్ధీకరణ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ పేర్కొన్నారు. బుధవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ పరిధిలోని తహశీల్దారులు, మం డల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లకు భూముల రీ సర్వే, మ్యుటేషన్, పి.ఎం. కిసాన్ మంజూరుకు అవసరమైన నమోదులపై ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 951 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారని ఇంకా 1726 గ్రామాల్లో సర్వే చేయవలసి ఉందని అన్నారు. రైతుల భూముల వివరా లను వెబ్ ల్యాండ్లోను, ఆర్ఓఎఫ్ఆర్ భూములను గిరిభూమిలోను నమోదు చేసి రైతులకు పి.ఎం.కిసాన్, రైతు భరోసా అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మ్యుటేషన్ చేసే టప్పుడు రైతు భూమి సాగు చేస్తున్నారా, టైటిల్ డీడ్ ఉందా లేదా పరిశీలన చేసి మ్యుటేషన్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు క్లాసిఫికేషన్ ఎలా చేయాలో వివరించారు. రీ సర్వే ప్రారంభించే ముందు గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. రైతులకు రీ సర్వేపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆధార్ సీడింగ్ సక్రమంగా చేయాలని చెప్పారు. ఆధార్ సీడింగ్లో పొరపాట్లు నమోదు చేస్తే సవరించి పి.ఎం.కిసాన్ అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల తహశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజుల లేఖర్ల పెన్డౌన్ కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ శాఖ నూతనంగా సాఫ్ట్వేర్ ప్రవేశపెట్టి ప్రజలను కార్డు ఫ్రేమ్ 2.0 ఫార్మెట్ ప్రకారం ఆన్లైన్లో దస్తావేజులు తయారు చేసుకో మని తెలియజేయడంతో ఈ విధానం వలన ప్రజలకు నష్టం జరుగుతుందని రాష్ట్ర దస్తావేజు ల లేఖర్ల సంఘం పిలుపుమేరకు యలమంచిలి లో పెన్డౌన్ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహిస్తున్నామని దస్తావేజులేక సంఘం తెలిపింది. ప్రభుత్వ ప్రవేశపెట్టిన విధానం వల్ల స్టాంప్ పేపర్ లేకుండా ఫిజికల్ దస్తావేజు లేకుండా ఫార్మాట్ ప్రకారం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ నిర్వహించేత ప్రజల స్వయంగా దస్తావేజు ఫార్మర్ ప్రకారం ఆన్లైన్లో చేయుట ఇస్తే ఫీజులను చెల్లించుకుంటే దస్తావేజుల్లో సంతకములు లేకుండా కేవలం వేలిముద్రం మాత్రం రిజిస్ట్రేషన్ అనంతరం దస్తావేజులను పార్టీలకు మెయిల్ చేయడం దస్తావేజులను డిజి లాకర్ భద్రపరచడం వలన ప్రజలకు రిజిస్ట్రేషన్ చేయించుకునే ఫిషీదారులకు ఎటువంటి ఉపయోగం లేదని ఆస్తులను సంబంధించి భవిష్యత్తు లో న్యాయపరమైన ఇబ్బందులు సంభవిస్తాయని విలువైన ప్రజల ఆస్తులు భద్రత కరువుతుందని కనుక ఫిజికల్ దస్తావేజులు లేనందున అమృత భావం పెరుగుతుందని చదువురానికక్షిధాలు మోసపోటుగా అవకాశం ఉన్నందుకు ప్రజలు అవగాహన కల్పించుటకు రెండు రోజులు అవగాహన కార్యక్రమం కోసం పెన్డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దస్తావేజులేఖర్లు తరతరాలుగా ఈ వృత్తిలో కుటుం బాలు పోషిస్తున్నామని దీనివలన మేము రోడ్డున పడతామని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సేలంశెట్టి నాగేశ్వరరావు రాము పంచదార లక్ష్మణ్ దస్తావేజులేఖరిలో పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టొద్దు

## ఫ్రైమ్ -2 విధానం రద్దు చేయాలి -డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్



పీఎం పాలెం, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దస్తావేజులు తయారీలో నూతన విధానం ఫ్రైమ్ 2 ద్వారా డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆనందపురం మండల దస్తాలేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏనుగులు సత్యారావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులపాటు నిర్వహించిన దస్తా లేకర్ల పెన్డౌన్ కార్యక్రమం ఆనందపు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది దస్తాలేఖరులు పనులు నిర్వహించి జీవనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫ్రైమ్ 2 విధానం ద్వారా దస్తా లేఖర్ల జీవనోపాధికి గండిపడుతుందన్నారు. అంతేకాకుండా దస్తావేజులు డిజిటల్ ద్వారా కొన్ని సమస్యలు తలెత్తాయని కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన ఆస్తులకు సరైన రక్షణ లేకుండా పోతుం దన్నారు. ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేని, ప్రజలకు నష్టం కలిగే విధంగా లోపభూయిష్టంగా ఉన్న, లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకాశం ఉందన్నారు. ఒరిజినల్ దస్తావేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజు డౌన్లోడ్ చేసుకుని అదే ఒరిజినల్ దస్తావేజుగా చలామణి అయ్యేటట్లుగా నూతనంగా అమలు చేయుటకు ప్రభుత్వం వారు నిర్ణయించిన ఫ్రైమ్-2 విధానం వల్ల తలెత్తే ఇబ్బందులను ప్రజలు దృష్టికి తీసుకువెళ్ళే ఉద్దేశ్యంతో ఆగస్టు 30, 31 (బుధవారం, గురువారం) తేదీలలో రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం వారి సూచన మేరకు దస్తావేజు లేఖర్లు పెన్డౌన్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న దస్తా లేఖర్ల ఉపాధికి గండిపడే చర్యలు చేపట్టరాదని పేర్కొన్నారు. ఆనందపురం మండలం దస్తాలేఖర్ల సంఘం ఉపాధ్యక్షులు మరిపిల్ల ప్రసాదరావు సెక్రటరీ వేణుగోపాల్ సభ్యులు ఉప్పాడ నవీన్, జగదీష్, రవికుమార్, పార్థసారథి, గణేష్, శివాజీ, సంతోష్ పాల్గొన్నారు.

# నక్కపల్లి దస్తావేజు లేఖర్ల పెన్డౌన్ సమ్మె బి.టిడిపి, సిపిఎం మద్దతు



నక్కపల్లి, ఆగస్టు 30,ప్రభాతవార్త

దస్తావేజు లేఖర్ల సమస్యలను పరిష్కరించాలని కోరు తూ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఇక్కడ పనిచేస్తున్న దస్తావేజులేఖర్ల సమ్మెలో పాల్గొన్నారు. వీరు సమ్మెతో బుధవారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోయా యి. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డివివి మురళీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సాఫ్ట్ వేర్ కార్డు ఫ్రైమ్ 2.0 వల్ల దస్తావేజు లేఖర్ల మనుగడకు విఘాతం కలుగుతుందనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అస్త వేదిలేక సంక్షేమ సంఘం పిలుపు మేరకు 30, 31 తేదీలలో జరుగు తలపెట్టిన పెన్డౌన్ సమ్మెలో భాగంగా ఈ ఆందోళన చేపట్టామని తెలిపారు. నక్కపల్లి ఆఫీసు పరిధిలోని దస్తావేజులేఖరులు పెన్డౌన్ సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ, సిపిఎం పార్టీలు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణలు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది దస్తావేజులేఖరులు స్వయం ఉపాధి పొందుతూ దస్తావేజులు తయారు చేస్తూ మనుగడ సాగిస్తున్నారని, అటువంటిది ఈ కొత్త టెక్నాలజీ విధానం వల్ల దస్తావేజులు తయారు చేయుటకు సాధ్యం కానీ పరిస్థితి ఎదురవుతుందని, దాని వలన వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ప్రభుత్వం పునరాలోచన చేసి దస్తావేజులేఖరిలో ఆదుకోవాలని కోరారు. 31వ తేదీ గురువారం కూడా ఈ సమ్మె కొనసాగుతుందని మురళీకృష్ణ దస్తావేజులేఖలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దస్తావేజు లేఖర్లు చిన్న కృష్ణ మూర్తి, నవర వెంకటరమణ, పంపనబోయిన లోవరత్నం, వెలగా లోకేష్, జి.నూకరాజు, కే.సూర్య నారాయణ, కొంగర రాంబాబు, బత్తులశీను, ముద్ద బాబ్జి, బొంతురాజు, పొడగట్ల రమేష్, తుమ్మల గోవిందు, కాగిత రమేష్, పి.బాబ్జి కుమార్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలి

## సి.పి.ఎం సమరభేరిలో జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస




పాడేరు,ఆగస్టు 30,ప్రభాతవార్త

ఆదివాసీల జీఓ నెం.3 రిజర్వేషన్కు చట్టబద్ధత కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయిందని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస విమర్శించారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధనాలపై సమర భేరి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస పాడేరు పి.ఎం.ఆర్.సి కాలనీలో ప్రారంభించారు. ఇంటికి కర పత్రాలు పంపిణీ చేశారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభల్లో పి.అప్పలనర్స మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 30 నుండీ సెప్టెంబర్ నాలుగు వరకు సమరభేరి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఆదివాసీ ఉద్యోగ రిజర్వేషన్కు చట్టబద్ధత కల్పించడంలో జగన్ ప్రభుత్వం ఏజెన్సీ ఆదివాసీలను మోసం చేశారని, ఆదివాసీ నిరుద్యోగులు ఉన్నత విద్య ఉత్తీర్ణులై సుమారు 20,000 మంది ఉపాధి ఉద్యోగం లేక ఎదురుచూస్తున్నారు. గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటి ఫికేషన్ కూడా విడుదల చేయలేదు. ఆదివాసి రిజర్వేషన్ రద్దుకి మోడీతో కలిసి జగన్ కుట్ర చేశారని అందుకే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించి ఆదివాసులు రక్షణగా ఉన్న హక్కులు చట్టాలను హరించడానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ను విచారించాలని సుప్రీంకోర్టు న్యాయ మూర్తికి రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చేయాలని కోరారు. ఆదివాసీ రిజర్వేషన్స్ పరిరక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అధిక ధరల పెరుగుదలను తగ్గిం చాలని పెట్రోల్ డీజిల్ ధరలు, గ్యాస్ ధర పెంచి ప్రజలపై భారాలు మోపరని అన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు భారీగా జగన్ ప్రభుత్వం పెంచిందని అన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయడం వల్ల రెవెన్యూ లోటును అధిగమించవచ్చని కానీ ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. వైసిపి పార్ల మెంట్ సభ్యులు ఢిల్లీలో తమ వ్యాపారాలను చక్కబెట్టు కొనే పనిలో ఉన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజ నాలతో రాష్ట్ర భవిష్యత్తులో నాశనం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయడం లో వైసిపి ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. నిర్వాసితులకు రూ.35 వేల కోట్లు చెల్లించవలసి ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు కాబట్టి నేను చెల్లించని చెప్పి వైసిపి ప్రభుత్వం తీసుకున్న వైఖరి సరైంది కాదని అన్నారు. సిపిఎం పార్టీ పాడేరు మండల కమిటీ కార్యదర్శి ఎల్ సుందర్రావు పార్టీ నాయకులు కొండబాబు, పార్వతమ్మ వరహాలమ్మ దాసు ప్రభుదాసు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింట ఓటురు సర్వే పూర్తి చేయడం జరిగింది : డిఆర్ఓ పి.అంబేద్కర్



పాడేరు ఆగస్టు 30, ప్రభాతవార్త

ఇంటింట ఓటరు సర్వే పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ. అధికారి పి.అంబేద్కర్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్ల డుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇంటిం టికి ఓటరు సర్వే చేయడం జరిగిందన్నారు. ఒకే ఇంట్లో 10 మంది ఓటర్లు ఉన్నట్లుగా 3431 మందిని గుర్తించామని ఫారం-8 ప్రకారం నమోదు చేస్తా మన్నారు. 100 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 61 మంది ఉన్నారని నిజంగా వంద సంవత్సరాలు ఉన్నా యా, తప్పుగా నమోదైందా అనేది పరిశీలించి సరిచేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల తొలగింపు, ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతోందన్నారు. మృతి చెందిన ఓటర్లు, శాశ్వత వలస వెళ్లిన ఓటర్లను ఫారం-13 జారీ చేసి పక్కాగా పంచనామా నిర్వహించి తొలగిస్తామన్నారు. 3100 వివి ప్యాడ్స్, 3700 బ్యాలెట్ యూనిట్లు, 2840 కంట్రోల్ యూనిట్లు జిల్లాకు వచ్చాయని చెప్పారు. రాజకీయ పార్టీల నేతలు పరిశీలిస్తున్నారని అన్నారు. కళాశాలల్లో ఓటరు నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. యువఓటర్లను నమోదు చేయడానికి కృషి చేస్తున్నామని ఆవిధంగా ఓటింగ్ శాతం పెరు గుతుందన్నారు. ఎన్నికల సమయానికి 18 ఏళ్లు నిండుతున్న యువతను ఓటర్లుగా నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఓటరు నమోదు, తొలగింపు ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 38వ జాతీయ నేత్ర దాన పక్షోత్సోవాలపై అవగాహన ర్యాలీ



పాడేరు, ఆగస్టు30, ప్రభాతవార్త

38వ జాతీయ నేత్ర దాన పక్షోత్సోవాలు సందర్భంగా పాడేరు పట్టనంలో ఉన్న లోచలపుట్టు హైస్కూల్లో అవగాహన, ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర ర్యాలీలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.టి.విశ్వేశ్వర నాయుడు నేత్ర దాన అవశ్యకత, ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలు గురించి అయన వివరించారు. ఈ ర్యాలీలో ఎటిడబ్ల్యు ఎల్.రజని, ప్రధాన ఉపాధ్యా యులు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు. నేత్రదానంపై ఆసక్తి ఉన్నవారు ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి జిల్లా మోహిసిన్ ఐ బ్యాంక్కు నేరుగా అంద జేయాలను ఆయన కోరారు.

# మహిళలపై జరుగుతున్న దాడులపై స్పందించిన అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బందుల సుబ్బలక్ష్మి



గొలుగొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త

గొలుగొండ మండలం పాత కృష్ణాదేవిపేటలో ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బందుల సుబ్బ లక్ష్మి మహిళలపై జరుగుతున్న దాడులపై స్పందించారు. మహిళలపై జరుగుతున్న హింసలను, అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను గౌరవిస్తున్నామని చెబుతూనే మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం చెందారని అన్నారు. మహిళలు పోరాటాలు ద్వారా తెచ్చిన చట్టాలను కూడా ప్రతిష్టంగా అమలు చేయడంలేదన్నారు. ఈ దేశంలో ఒక భారతమాత మహిళ అని చెప్పుకుంటూ మహిళలను కించ పరుస్తూ ఉన్నారు. వీటన్నింటికీ కారణం మద్యం. మద్యం మత్తులో మానభంగాలు అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంభిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం నేను అధికారంలోకి వస్తే మద్యపానాన్ని నిషేదిస్తాం అని వాగ్దానం చేశారు. కానీ వాగ్దానం నెరవేర్చలేదు సరి కదా విచ్చలవిడి బెల్ట్ షాపులు గంజాయి మత్తులో మూడు సంవత్సరాల పసికందు నుండి మొదలుకొని 60సం.లు వయసొచ్చిన మహిళను కూడా వదలకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. మద్య పానాన్ని నిషేధించినప్పుడే ఈ రాష్ట్రానికి ఈ దేశానికి మహిళలకు రక్షణ కలుగుతుంది అన్నారు అనంతరం మహిళా సమాఖ్య సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ సిపిఐ కార్యదర్శి మేక భాస్కర్ రావు, గౌరీ, వరాలు. దేవి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సర్వేపై ఆర్డిఓ పరిశీలన



గొలుగొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాలతో గ్రామాల్లో కొనసాగుతున్న ఓటర్ సర్వే పై నర్సీపట్నం ఆర్డిఓ హెచ్డి జయరాం బుధవారం తనిఖీలు నిర్వహించారు. పలు కేంద్రాలను సందర్శించి అనంతరం మాట్లాడుతూ ఓటర్ జాబితా ఆధారంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే ఎన్నికల నియమావళి ప్రకారం గుర్తింపు పొందిన ఓటర్ జాబితాపై విచారణ కొనసాగుతుందని అన్నారు. జాబితాలో ఉన్న ఓట్లుల్లో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు, మరణించిన వారు, రెండు చోట్ల ఓట్లు నమోదైన వివరాలను సేకరించాలని బూత్ ఏజెంట్లకు సూచించారు. ఇప్పటికే వివరాలు సేకరించి ఉంటే మరొకసారి పరిశీలించి వాటి తొలగింపు చేపట్టాలన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి ఓట్లుపై సరైన పరిశీలన జరగాలని అనంతరం తొలగింపుపై ఆయా కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకోవాల న్నారు. ఓట్లు పరిశీలనలో ఎటువంటి ఫిర్యాదులు అందినా, అలక్ష్యం వహించినా ఓటర్లతో వ్యవహరించే తీరు బాగోకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు గొలుగొండ తహాశీల్దార్ జి.ఆనంద్ రావు, ఆయా బూతుల బిఎల్ఓలు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల్లో అన్యమతస్తులను తొలగించాలంటూ బిజెపి సంతకాల ఉద్యమం



మాడుగుల, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గల అన్ని హిందూ దేవాలయాల్లో అన్యమతస్తులను తొలగించాలని కోరుతూ బిజెపి హిందూధర్మిక సంస్థలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మాడుగులలో ఆయా సంస్థల ఆధ్వర్యంలో సంతకాలు ఉద్యమాన్ని చేపట్టారు. స్థానిక దేవి ఆడిటోరియంలో ప్రారంభించిన సంతకాల సేకరణ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రజల నుంచి కూడా సంతకాలు సేకరించారు. ప్రపంచ కార్మిక సంస్థగా పేరుందిన తిరుపతితో పాటు అన్ని హిందూ దేవాలయాల్లో అన్యమతస్తుల జోక్యం పెరుగుతున్న నేపథ్యంలో దేవాలయాల పవిత్రతను హిందూ ధార్మిక విశిష్టతను కాపాడుకునేందుకు ఆయా దేవాలయాల్లో అన్యమతస్తులను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి వంటి ప్రముఖ క్షేత్రంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని దీంతో ప్రపంచ వ్యాప్తంగా గల హిందువులందరూ ఆందోళనకు గురవుతున్నారని కాబట్టి రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే హిందూ దేవాలయాల్లో అన్యమత స్థలం తొలగించి ఆలయాల నిర్వహణ బాధ్యతను హిందువులకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు ముఖ్యంగా టీటీడీ పాలకవర్గంలో అన్యమతస్తులను తొలగించాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి, విశ్వహిందూ పరిషత్తు హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధులు పుట్ట గంగయ్య దంగేటి సూర్యా రావు మండల సంతోష్ సుబ్బలక్ష్మి జి జగన్నాథ రావు, ఉండూరు రాజు కోసూరు అప్పారావు, మండల సతీష్, పాతరపల్లి అప్పారావు, అల్లుడు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సేకరణ కార్యక్రమంలో ఆరు వందల మంది ప్రతినిధులు పాల్గొని సంతకాల ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# ఓటర్ల వెరిఫికేషన్పై మరింత అప్రమత్తంగా ఉండండి



మాడుగుల, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం పట్ల బిఎల్వోలు మరింత అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పివి రత్నం ఆదేశించారు. బుధవారం సాయం త్రం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల పరిశీలన జర పాలని ముఖ్యంగా ఏ ఇంట్లో కూడా 10 ఓట్లు దాటి మించి ఉండరాదని చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా పది ఓట్లు దాటి ఉంటే మరో డోర్ నెంబర్ను సూచించాలని చెప్పారు. అలాగే మార్పులు చేర్పులు కొత్త ఓటర్లు నమోదు వంటి వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గడువులోగా వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి కావాలన్నారు. అలాగే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వారు పంపించిన డిలీట్ లిస్టును కూడా పరిచయం జరపాలని ఫారం 67 వాటిపై కూడా జాగ్రత్తగా ఉండాలని వాటిని కూడా ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని తహశీల్దార్ సూచించారు. ఇటువంటి తప్పులు తడకలో లేకుండా వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల సీనియర్ సహాయకులు పూర్ణయ్య బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా మాడుగుల నియోజకవర్గం టిడిపి నేత పైలా ప్రసాదరావు జన్మదిన వేడుకలు



మాడుగుల, ఆగస్టు 30, ప్రభాతవార్త

నిరంతరం తన పట్ల ప్రేమాభిమానాలు చూపించే మాడుగుల నియోజకవర్గ ప్రజల పట్ల ఎప్పటికి రుణపడి ఉంటానని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. బుధవారం మండల కేంద్రం కే.కోటపాడులో మాడుగుల నియోజక వర్గ తెలుగుదేశం నాయకులు, అభిమానుల సమక్షంలో పైలా ప్రసాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. వివిధ గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్ఛా లతో పైలాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ గత పదిహేనేళ్ళుగా తనను ఆదరిస్తున్న మాడుగుల ప్రజలు, తెలుగుదేశం క్యాడర తనను ఓ కుటుంబ సభ్యుని మాదిరిగా ఆదరిస్తూ చూపిస్తున్న ఆత్మీయత మరువలేనిదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సేవకు కట్టుబడి వున్నానని అన్నారు. మాడుగుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పివిజి కుమార్ పైలాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కే.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్చార్జి పివిజి కుమార్తో కలిసి పైలా రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే.కోటపాడు మండల టిడిపి అధ్యక్షుడు రొంగలి మహేష్, కార్యదర్శి కన్నూరి నాగరాజు, క్లస్టర్ ఇన్ చార్జి కన్నూరి సూరిబాబు, లెక్కల మల్లేశ్వరరావు బండారు నరసింహా నాయుడు,లెక్కల అవతారమూర్తి, వేచలపు సింహాద్రప్పుడు, వెలగల పైడం నాయుడు, పూడి నారాయణమూర్తి, బొడ్డు అక్కునాయుడు, మాడుగుల మాజీ ఎంపిపి పుప్పాల అప్పల రాజు, పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, పార్టీ కార్యదర్శి ఉండూరు దేముడు, చీడికాడ మండల మాజీ ఎంపిపి కుచ్చు కళావతి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసి నాయుడు, దేవరాపల్లి మండల క్లస్టర్ ఇన్చార్జి దొగ్గ దేముడు నాయుడు, గుల్లిపల్లి అర్జునరావు కొమర బాబురావు, పెద్దాడ వెంకట రమణ, కర్రి నాయుడు గట్రెడ్డి కొండలరావు, నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పైలాకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు పుట్టినరోజు వేడుకలు




కోటవురట్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కైలాస పట్నం గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు పుట్టిన రోజు వేడుకలు ఉప సర్పంచ్ సిద్ధ బత్తుల నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిద్ధ బత్తుల నాగేశ్వరరావు కేక్ కటింగ్ చేసి పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కైలాసపట్నం వైసీపీ సీనియర్ నాయకులు ఎంపీ టీసీ సేనాపతి రమణ,పెన్నాడ రాంబాబు, అనపర్తి వరహాలరావు, సచివాలయ కన్వీనర్ సియాధుల సురేష్, పాల సంఘం అధ్యక్షులు సేనాపతి వెంకటరావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# 'భగవంత్ కేసరి' గణేష్ సాంగ్ ప్రోమో..

ప్రీ-గణేష్ చతుర్థి వేడుకలు ప్రారంభమయ్యాయి.. భగవంత్ కేసరి మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల -బాబాయ్, అమ్మాయిగా కన్పించారు. అనిల్ రావిపూడి ప్రతిసినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. భతవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కన్పించనున్నారు.. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివీల్ అయ్యింది.. బాలకృష్ణ, శ్రీలీల వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కనులపండువగా ఉంది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి..ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది..




# 'స్కంద' నుంచి మరో సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద..విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది.. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండోపాట మాస్ ఫోక్ నంబర్.. బుధవారం మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్ .డుమ్మరే డుమ్మాసాంగ్‌ను విడుదల చేశారు.. తమన్ డిఫరెంట్



సిట్యువేషన్స్‌కు డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు.. ఇపుడు సెలబ్రేషన్స్, వైబల్‌తో డుమ్మరే డుమ్మా పాటను నింపారు.. ఇది పల్లె అందాన్ని కుటుంబ సభ్యుల మధ్య గొప్పబంధాన్ని చూపిస్తోంది.. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవటం ప్రాముఖ్యతనుప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ కూడ ఆకట్టుకునేటా ఉన్నాయి.. కల్యాణచక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించారు. ఆర్మాన్ మాలిక్, అయ్యన్ ప్రణతి ఆలపించారు.. రామ్, సాయిమంజ్రేకర్‌తోపాటు శ్రీకాంత్, గౌతమి కుటుంబ సభ్యులు కూడ సందడి చేశారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు ,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది

# దయచేసి విరాళాలు పంపొద్దు: రాఘవ లారెన్స్



రాఘవ లారెన్స్ అందరికీ పరిచయం ఉన్న నటుడు, దర్శకుడు..వరుస విజయాలతో సత్తా చాటుకున్నారు. తన సంపాదన కేవలం తనకు, తనవాళ్లకు మాత్రమే ఖర్చుచేయాలని కాకుండా సమాజంలో పేదల కోసం ఓ ట్రస్టు స్థాపించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు.. 60 మంది పిల్లలను పెంచటంతోపాటు వికలాంగులకు డ్యాన్స్ నేర్పించటం ,కరోనా సమయంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. గుండె ఆపరేషన్లు చేయించటం కూడ చేశారు.. ఈ క్రమంలో తన చారిటీకి ఎవరూ విరాళాలు ఇవ్వొద్దని ఆయన రిక్వెస్ట్‌చేశారు.. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశారు. నా ట్రస్టుకు ఎవరూ డబ్బులు పంపొద్దని, నా పిల్లల్ని నేనే చూసుకుంటానని అన్నారు. మేరకు ఆయన ట్వీట్ కూడ చేశారు. నాకు ఇచ్చే డబ్బులను మీకు దగ్గరలోని డబ్బుల్లేక కష్టపడే ట్రస్టులు చాలానే ఉన్నాయని,.అలాంటి వారికి సాయం చేయండి అని కోరారు.

# కార్తికేయ పెద్దహిట్ అందుకున్నాడు: శ్రీవిష్ణు

కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈచిత్రానికి క్లాక్స్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం గత వారం విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.. ఈసందర్భంగా చిత్రం యూనిట్ బుధవారం విజయోత్సవ సభను నిర్వహించింది.. యువ హీరో శ్రీవిష్ణు, దర్శకుడు అజయ్ భూపతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఇపుడు కొత్తకథలను




ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్తికేయ కొత్త ప్రాజెక్టులు చేస్తూనే ఉన్నారన్నారు.. ఈచిత్రంతో ఆయన పెద్ద హిట్ అందుకున్నారన్నారు. కార్యక్రమంలో కార్తికేయ, బివిఎస్ రవి, అజయ్ భూపతి, నేహాశెట్టి, తదితరులు మాట్లాడారు.

# ప్రియాంకా అరుళ్‌మోహన్ పోర్షన్ కంప్లీట్



నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాధేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ.. 2023లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930-40ల నేపథ్యంలో తెరకెక్కుతుంది.. ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుణ్‌మోహన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఆమె పోర్షన్ షూటింగ్‌ను పూర్తిచేశారు. ఈసందర్భంగా వర్కింగ్ పోస్టర్‌లో దర్శకుడు పాయింట్ బ్లాంక్‌లో గన్ గురి పెట్టినట్టు కన్పించింది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# 'మా ఊరి పొలిమేర-2' రిలీజ్‌కు రెడీ



శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరి కృష్ణ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర-2. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని నవంబర్ 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడారు.. మా ఊరి పొలిమేర.. మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే అన్నారు. సెకండ్ పార్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయన్నారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పకుండా భారీ బడ్జెట్‌తో చేశామన్నారు.. ఇటీవల మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ చేతులమీదుగా టీజర్ విడుదలై మంచి స్పందన రాబట్టిందన్నారు.. నవంబర్ 2న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# 'రాజా రమ్యం' నుంచి సాంగ్ రిలీజ్



విగ్నేష్‌రెడ్డి గవి, శ్రీ అశ్రిత జంటగా నటిస్తున్న సినిమా రాజా రమ్యం.. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రవీణ్ గౌవరి పాత రూపొందిస్తున్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడి యో స్‌పై కోకొండ జయ చందర్‌రెడ్డి ,సంజయ్ రెడ్డి అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజా గా ఏమి పాపం.. అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు.. సినిమా లో బాధాకరమైన సంరధ్బ ంలో ఈ పాట చిత్రీకరిం చినట్టు తెలు స్తోంది. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నా హాలు చేస్తున్నారు.

# గ్లోబల్ లెవల్‌లోనూ దూసుకెళ్తున్న ఐకాన్‌స్టార్

జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు.. ప్రాంతీయ సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారు.. గంగోత్రి నుంచి పుష్ప వరకు తనదైె నటనతోప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నారు.. పుష్ప ది రైజ్ చిత్రంతో వరల్డ్‌వైడ్‌గా గుర్తింపు అందుకున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అల్లు అర్జున్‌తో ఇన్‌స్టాగ్రామ్ చేసిన ఓస్పెషల్ వీడియో అదుర్స్ అన్పించేలా ఉంది. ఇన్‌స్టాగ్రామ్ టీం ఒక రోజు అంతా ఈ ఐకాన్‌స్టార్‌తోనే ఉంది.. ఫస్ట్‌టైం అమెరికాలోఉన్న ఇన్‌స్టాగ్రామ్ టీం స్వయంగా హైదరాబాద్ వచ్చి ఓరోజంతా అల్లు అర్జున్‌తో గడపటం విశేషం..



ఈ వీడియోలు బన్నీ దినచర్యను వీరు చూపించారు.. ఉదయం లేచినప్పటి నుంచి షూటింగ్ ముగిసేవారకూ తాను ఏయే పనులు చేస్తారో ఈ వీడియోలో వివరించారు.. సెట్స్‌లోకి తీసుకెళ్లే ముందు తన ఇంట్లోనూ అర్జున్ ఓ టూర్ వేసి చూపించారు.. ఇక రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతున్న పుష్ప2 షూటింగ్‌కు తీసుకెళ్లటంతో పాటు అక్కడ మూవీ కోసం వేసిన సెట్స్, తన కాస్ట్యూమ్స్, డైరెక్టర్ సుకుమార్, మూవీ షూటింగ్ .ఇలా ఈ వీడియోలో చూపించారు.. పుష్ప2 సెట్‌కు వెళ్లే ముందు అల్లు అర్జున్ ఉదయాన్నే కాస్త చిల్ అవుతారు.. అంటూ ఈ వీడియోను ఇన్‌స్టా పోస్ట్‌చేసింది.. అంతేకాదు ఈ వీడియోలో బన్నీ చేసిన కామెంట్స్‌ను కూడ క్యాప్షన్ రూపంలో చెప్పింది.. ఇండియాలో అభిమానులు చాలా భిన్నం.. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటిది కన్పించదు.. మీరు చూడాల్సిందే..దీనిని వర్ణించలేం.. అంటూ చెప్పటం అల్లు అర్జున్ గ్లోబల్ లెవల్‌లో ఏ రేంజ్‌లో దూసుకుపోతున్నరో అర్థమవుతుంది.. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ ఇది. ప్రపంచంలోని అతిపెద్ద స్టూడియోల్లో ఇదీ ఒకటి.. పుష్ప2 ది రూల్ షూటింగ్ ఇక్కడే జరుగుతుంది.. అని ఫిల్మ్‌సిటీ గురించి బన్నీ వివరించారు.. అభిమానులే తనకు మోటివేషన్ అని, వాళ్ల ప్రేమే తాను తన సరిహద్దులను చెరిపేస్తూ ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తోందని

# 'సైంధవ్' నుంచి మానస్‌గా ఆర్య పరిచయం



విక్టరీ వెంకటేష్ 75వ మైల్‌స్టోన్ మూవీ సైంధవ్ ను మెమరబుల్‌గా చేయటానికి భారీ తారాగణం., అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. హిట్‌వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటం 'టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటులు చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.. ఇప్పట 'వరకు 7 పాత్రలను పరిచయం చేశారు. బుధవారం సినిమాలోని మరో కీలకపాత్రను పరిచయం చేశారు.. తెలుగుప్రేక్షకులకు సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈచిత్రంలో మరోముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈపాత్రను మానస్‌గా పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఫార్మల్ దుస్తుల్లో స్లిక్, స్టైలిష్ లుక్‌తోచేతిలో మెషీన్ గన్‌తో ఫెరోషియస్‌గా ఆర్య కన్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేకర్స్ నిఫూ లోని ఇతర ప్రధానపాత్రలను పరిచయం చేయటానికి ఒక గ్లింప్స్ విడుదల చేశారు.. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధఖి, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ వీడియోలో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

# శ్రీకాంత్‌చే 'అంతిమ తీర్పు' ట్రైలర్

కబాలి ఫేం సాయిధన్సిక, విమలా రామన, గణేష్ వెంట్రామన్ ముఖ్యపాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం అంతిమ తీర్పు.. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డిరాజేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఎ.అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ తదితర కార్యక్రమాలు




పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమైంది.. అంతిమ తీర్పు సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా సక్సెస్‌కావాలని ఆకాంక్షించారు. నిర్మాత డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ, వినూత్న కథాంశాలతో రూపొందిన చిత్రమన్నారు. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈచిత్రంలో ఉన్నాయన్నారు. సాయిధన్సిక నటన సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందన్నారు. అతి త్వరలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంల నటుడు దీపు, బండి రమేష్ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేసిన శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా పరిటాల రవి జయంతి

## వెంకటాపురంలోని ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో :** దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున రవి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పరిటాల సునీత పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల సునీత చేతుల మీదుగా అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సునీత శ్రీరామ్ మాట్లాడుతూ.. పరిటాల రవి బ్రతికినన్ని రోజులు పేద ప్రజల కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఆయన కొందరు పెత్తందారులు, దౌర్జన్య పరులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత పెనుకొండ రాప్తాడు నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా రైతులు వలసలు వెళ్లకుండా అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో ఎంతో పరితపించారని సునీత అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పరిటాల కుటుంబంతోపాటు అభిమానులంతా ముందుకు నడుస్తారని ఆమె స్పష్టం చేశారు.



# నూతన సాంకేతికతతో మణిపాల్ ఆసుపత్రిలో వెన్నెముక, మెదడు శస్త్ర చికిత్సలు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో:** బెంగుళూరు కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రఖ్యాత మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతికత కూడా వెన్నుముఖ మెదడు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని, ఆ సదరు ఆసుపత్రికి వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, శరత్ రాజమణిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మనిషి శరీరంలో కీలకమైన మెదడు వెన్నెముఖలలో ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలకు మణిపాల్ ఆసుపత్రిలో అత్యాధునికమైన కేంద్ర పరికరాలతో శస్త్రచికిత్సలు విజయవంతంగా తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెదడుకు నిర్వహించేసరికి చాలా ప్రధానంగా మినీ మల్లి ఇన్వాసి టెక్నాలజీని వినియోగిస్తున్నామని దీని ద్వారా పుర్రెకు అతి చిన్న రంధ్రాన్ని చేసి మెదడులోని రక్త కణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పడిన సమస్యలను న్యూరో నావిగేషన్ ప్రక్రియ ద్వారా సమస్య ఖచ్చితత్వాన్ని గుర్తించి శస్త్రచికిత్స నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా మణిపాల్ ఆసుపత్రిలో త్వరలో రోబోటిక్ సర్జరీని ప్రవేశ పెడుతున్నామని తెలిపారు.



# చంద్రబాబునాయుడికి రాఖీ కట్టిన టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత మాజీసిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాష్ట్ర టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు అనితతో కలిసి చంద్రబాబుకు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించి భాతృప్రేమను చూపారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పడేందుకు చంద్రబాబు సిఎం కావాలని ఆకాంక్షించినట్లు సునీత తెలిపారు.

# గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై దాడిని ఖండించిన చంద్రబాబు

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచన

**అమరావతి, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో తెదేపా కార్యకర్తలపై విచక్షణా రహితంగా మారణా యుధాలతో జరిగిన దాడిని పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు.. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రామంలో వైకాపా గూండాలు ఇళ్లపై పడి దాడులు సృష్టిస్తుంటే నివారించలేక పోవటం పోలీసులు వైఫల్యంకాదా అని ప్రశ్నించారు. పల్లెల్లో హింసారాజ కీయాలు చేస్తున్న వైకాపా నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు మండిపడ్డారు.

# రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలి

## పొన్నాల ఇంటికి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. బుధవారం టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య నివాసంకు మర్యాదపూర్వకంగా కలవాడనికి బిసి వర్గాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రానున్న ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా పద్దతిలో సీట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు.కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెలంగాణ అమలు చేయాలని ఆయన కోరారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తే మిగితా పార్టీలు కూడా అదే బాటలలో నడుస్తుందని 130 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బిసిలనువిస్మరించకూడదని కృష్ణయ్య కోరారు.

# ప్రాతఃకాలార్చన ప్రాయశ్చిత విధులతో ఆలయ పవిత్రోత్సవాలు ఆరంభం

## శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

## క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మొదటి రోజు శ్రావణ పౌర్ణమి బుధవారం ఉదయం 3 గంటలకు అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతకాలార్చన, పవిత్రధారణ, ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర స్వామి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం నిర్వహించబడిన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనం లభించింది. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. నిత్య కైంకర్యములను దేవస్థాన అర్చకులు మాత్రమే నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, వైదిక సిబ్బంది, అర్చక, ఆలయాధికార సిబ్బంది పాల్గొన్నారు.

**గురువారం శ్రావణ పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఆహ్వానాలు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలను గురువారం గిరి ప్రదక్షణలో భాగంగా లోక కళ్యాణార్థం నగర వీక్షణకు కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పణ అనంతరం రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణకు అడుగడుగున భక్తులు ఎదుర్కోలుతోవిరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు సాహిత్య అకాడమి (కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ) కార్యదర్శి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు రాగా వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ (కుశలవ గ్రూప్) ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారైన క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్, హైదరాబాద్ కుశలవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబును కలిసి సంస్థకు చెందిన రూ.1లక్షా 10వేల విలువచేసేబిజినెస్" మోడల్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహానాన్ని అమ్మవారి దేవస్థానమునకు విరాళముగా క్వాంటమ్ ఎనర్జీస్ లిమిటెడ్ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్ధ, చుక్కపల్లి సుధ, కమర్షియల్ మేనేజర్ ఎన్.శ్రీనివాస్'లు అందచేశారు. వీరికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.





పవిత్రోత్సవాల్లో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు'లు

# భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదు: లోకేష్

**జంగారెడ్డిగూడెం ఆగస్టు 30 ప్రభాతవార్త :** యువగళం పర్యటనలో భాగంగా నారా లోకేష్ జంగారెడ్డిగూడెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజోపయోగం నిమిత్తం భూములిచ్చిన రైతులకు జగన్ న్యాయం చేయడంలేదని రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందనలేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తామన్నారు. రైతుల పొలాలకు నీరివ్వడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు రైతులు సమస్యలను ఏకరువుపెట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇప్పించాలని లేదా మార్కెట్ ధరలను బట్టి రేటు ఇవ్వాలన్నారు. రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు వేయాలన్నారు. పంటబోదులు, మురుగుకాలువలున్న ప్రాంతంలో రోడ్లు నిర్మించడం వల్ల భూములకు నీరందడంలేదన్నారు. రైతుల అభ్యంతరాలను పెడచెవినపెట్టి రెవెన్యూశాఖను అడ్డుగాచూపించి రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని ఎద్దేవాచేసారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. లోకేష్‌ను కలిసి వినతిపత్రాలిచ్చారు.



# ఆసియాకప్ తొలిమ్యాచ్‌లో పాక్ విక్టరీ

## 238పరుగుల తేడాతో పసికూన నేపాల్ ఓటమి

**ముల్తాన్(పాక్):** ఆసియాకప్‌లో పాకిస్థాన్ బోణీకొట్టింది. పసికూన నేపాల్‌ను గ్రూప్‌ఏ లో జరిగిన మ్యాచ్‌లో 238 పరుగుల తేడాతో భారీ విజయం అందుకుంది. 343 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిననేపాల్ 23.4 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయింది. షాదాబ్‌ఖాన్ 4 వికెట్లతో నేపాల్‌ను తిప్పేసాడు. షాహీన్‌అఫ్రిది, హారీస్ రవూఫ్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. నేపాల్ తరపున సోంపాల్‌కామి 28 పరుగులు చేసి టాప్ పస్కోరర్‌గా నిలిచాడు. ఆరిఫ్‌షేక్ 26 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. వీరిద్దరుమినహా ఇతర ప్లేయర్లుఘోరంగా దెబ్బతిన్నారు. నేపాల్ బ్యాటింగ్‌లో ఏకంగా ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. భారీలక్ష్యంతో బరిలోకి దిగిననేపాల్‌ను పాక్‌బౌలర్లు ఒక ఆట ఆడుకున్నారు. తొలి ఓవర్‌వేసిన షాహీన్‌అఫ్రిది ఆ ఓవర్ చివరి రెండు బంతులకు 8పరుగులకే కుశాల్, పరుగులే లేకుండా రోహిత్‌లను ఔట్‌చేసాడు. ఆసిఫ్‌షేక్‌ను ఐదు పరుగులవద్ద నసీమ్‌షా పెవిలియన్‌కు చేర్చాడు. ఈ సమయంలోక్రీజులో జతకలిసిన ఆరిఫ్, సోంపాల్‌లు జట్టును ఆదుకునే ప్రయత్నంచేసారు. వీరిద్దరు పాక్‌బౌలింగ్‌ను కాసేపు ప్రతిఘటించారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 59 పరుగులుజోడించారు. ఈ దశలో బౌలింగ్‌కు వచ్చిన హ్యారీస్ రవూఫ్‌తన వరుస ఓవర్లలో ఇద్దరినీ ఔట్‌చేసాడు. అనంతరం షాదాబ్‌ఖాన్‌తన స్పిన్ మాయాజాలాన్ని చూపించాడు. దాంతో నేపాల్‌పేకమేడలా కుప్పకూలింది. పాకిస్థాన్ తన తదుపరి మ్యాచ్‌ను సెప్టెంబరు రెండున భారత్‌తో ఆడనునంది. నేపాల్ సెప్టెంబరు 4వ తేదీ టీమిండియాతో ఆడుతుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 50 ఓవర్లలో ఆరువికెట్లకు 343 పరుగుల భారీ స్కోరు సాధించింది. బాబర్ ఆజమ్ 130 బంతుల్లో 151, 14 ఫోర్లు నాలుగు సిక్సర్లతో చెలరేగాడు. ఇఫ్తికర్ అహ్మద్ 71 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆతడు సైతం 11ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. మహ్మద్ రిజ్వాన్ 44 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఫ్లాట్‌పిచ్‌పై పాకిస్థాన్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగాప్రారం భించింది. ఓపెనర్లు ఫకర్‌జమాన్ 14, ఇమామ్‌ఉల్‌హక్ ఐదు పరుగులతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేసారు. వీరిద్దరూ స్వల్పతేడాతో పెవిలియన్‌కు చేరుకున్నారు. దాంతో పాకిస్థాన్ 25 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో క్రీజులో జతకలిసిన బాబర్ ఆజమ్ మహ్మద్ రిజ్వాన్ 44లు జట్టును ఆదుకున్నారు. మొదట నెమ్మదిగా ఆడిన వీరు ఆ తర్వాత వేగంపెంచారు. ఊహించని విధంగా రిజ్వాన్‌రనౌట్ అయ్యాడు. దాంతో 86 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక్కడే ఇఫ్తికర్ అహ్మద్ క్రీజులోకి రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా మారింది. అప్పటివరకూ నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తున్న బాబర్ ఆజమ్ ఒక్కసారిగా రెచ్చిపోయాడు. దాంతో పాకిస్థాన్ స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బాబర్ ఆజమ్ సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న ఇఫ్తికర్ అహ్మద్‌కూడా వేగంగా బ్యాటింగ్‌చేసాడు. దాంతోస్కోరు బోర్డు ర్యాలీ తీసింది. బాబర్, ఇఫ్తికర్‌లు సిక్సర్లమోతమోగించారు. సెంచరీ కాసేపటికే బాబర్ ఆజమ్ 150 మార్కును అందుకున్నాడు. మరో ఎండ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కూడా సెంచరీ చేసాడు. ఇద్దరూ ఐదో వికెట్‌కు 214 పరుగుల భారీ భాగస్వామ్యం సాధించారు. దాంతో పాకిస్థాన్ భారీ స్కోరును అందుకుంది.



# సెప్టెంబరు 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రెండవ స్పెసల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా అర్హులైన వారందరూ ఓటరు నమోదు చేసుకోవడానికి సెప్టెంబరు 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. స్వచ్ఛమైన, పటిష్టమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు లేని వారిలో పాటు అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండబోయే వారు ముందస్తుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. 21.08.2023న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ముందుగా పరిశీలన చేసుకోవాలన్నారు. పేరులో ఏదైనా తప్పుల ఉన్నచో సవరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా మీ బూత్ లెవల్ అధికారి పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చెక్ చేసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ceotelangana.nic.inలో కూడా పరిశీలన చేసుకోవచ్చునన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం.6 ద్వారా ఆధార్ అనుసంధానంను ఫారం.6బి, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, ఓటరు తొలగింపుకు ఫారం.7, మార్పులు చేర్పులకు ఫారం.8 ద్వారా సెప్టెంబరు 19, 2023 వరకు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో మొబైల్ నెంబర్ అప్‌డేషన్, అక్షర దోషాలు, ఇంటి నెంబరు, అడ్రస్ మార్పు, మిస్‌మ్యాచ్ ఫోటోలు, ఫోటో స్థానంలో ఏదైనా ఇతర సర్టిఫికెట్లు మార్పులు, చేర్పులకు ఓటరు నమోదు పాటు ఓటరు జాబితా చెకింగ్ కోసం ఈసిఐ వెబ్‌సైట్, https://voters.eci.gov.in గానీ ఓటరు హెల్ప్‌లైన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సవరణ చేసుకోవాలని తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

# సమ్మక్క, సారక్క జాతరకు జాతీయ పండుగ హోదాకై చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కుంభమేళాగాపేరుగాంచిన తెలంగాణలోని సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జాతీయ హోదా కల్పన, జాతర నిర్వహణకు నిధుల అవసరం వంటి వివరాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జాతర, దాని వైభవం తదితర అంశాలతో పాటు, నిధుల వాటా, ఖర్చు తదితర అంచనా లను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. అలాగే జాతర జరిగే ప్రాంతంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, అందుకు చేపట్టాల్సిన నిర్మాణాల వివరాలను కూడా రూపొందిస్తున్నారు. కాగా సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రాన్ని కోరింది. వీటికి సంబంధించిన లేఖలు సైతం రాసింది.

# నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరి అరెస్టు

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట అటవీ ప్రాంతంలో జంతువుల కొరకు రాత్రి సమయంలో అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణఖేడ్ ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో జంతువులను నాటు తుపాకులతో వేటాడుతున్నట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సమాచారం ఇచ్చారన్నారు.విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకుని నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మెట్టుకుంట తండాకు చెందిన రాములునాయక్, జయదేవునాయక్‌లను అదుపులోకి తీసుకునివారి ఇద్ద ఉన్న నాటు తూపాకీలను స్వాదీనం చేసుకున్నమ న్నారు. లైసెన్సు లేకుండానాటు తూపాకీలు ఉండటం చట్టరిత్యా నేరమన్నారు.

# కన్న తండ్రే కాలయముడు

## కొడుకును హత్య చేసిన కసాయి తండ్రి

## అగస్త్యలింగాయపల్లెలో దారుణం

## కత్తితో కొడుకు గొంతు కోసి హత్య

**కమలాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కడప జిల్లా కమలాపురం మండలం అగస్థ్యలింగాయపల్లె గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కన్న తండ్రి కొడుకును హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని నల్లలింగాయపల్లె అగస్థ్యలింగాయపల్లెకు చెందిన వీరం శివశంకర్‌రెడ్డికి ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన సుజాతతో 2006లో వివాహామైంది. ఆగస్థ్యలింగాయపల్లెలో జీవనం ఉంటున్నారు. శివశంకర్‌రెడ్డి స్థానిక భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. వీరి దాంపత్య జీవితం కొన్ని రోజులు సజావుగా సాగింది. కొన్ని రోజులుగా వీరశంకర్‌రెడ్డి భార్యపై అనుమానం పెంచుకుని తరచూ గొడవపడేవాడు. పిల్లలు ఇద్దరిలో పెద్దకుమారుడు సోమేశ్వర్‌రెడ్డి (11) తనకు పుట్టలేదని అనుమానించాడు. ఎలాగైనా ఆ పిల్లవాన్ని హతమార్చాలని ఆలోచించాడు. మంగళవారం రాత్రి సోమేశ్వర్‌రెడ్డి తండ్రి పక్కనే నిద్రించాడు. ఇదే అదనుగా శివశంకర్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున కుమారుని గొంతు కోశాడు. భయపడి నిద్రమేల్కొన్న సోమేశ్వర్‌రెడ్డి గట్టిగా అరవడంతో పక్కనే నిద్రిస్తున్న సుజాత పరుగున కుమారుని వద్దకు వెళ్లింది. అప్పటికే తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న కుమారున్ని చూసి నిశ్చేష్టురాలయింది. చుట్టుపక్కల వారి సాయంతో సోమేశ్వర్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కన్నకొడుకు మృతిని జీర్ణించుకోలేని సుజాత కన్నీరుమున్నీరుగా విలపించడం చూపరులను కలిచివేసింది. సోమేశ్వర్‌రెడ్డి మరణంతో ఆగస్త్యలింగాయపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న కమలాపురం ఎస్ఐ చిన్న పెద్దయ్య తర పిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కన్నకొడుకునే హత్యమార్చిన శివశంకర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేశాన్ని దోచుకోవడానికే బిఆర్ఎస్‌గా రూపాంతరం

## సిఎం కెసిఆర్‌పై మాజీమంత్రి పుష్పలీల ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కెసిఆర్ దేశాన్ని దోచుకోవడానికె టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా రూపాంతరం చేశారని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ బిజెపి కాళ్ళు పట్టుకోవడం వల్లే లిక్కర్ స్కామ్‌లో నిందితురాలైన కవిత అరెస్టు కాలదేని ఆమె వివరించారు. బిఆర్ఎస్ బిజెపి రెండూ ఒకటేనని ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. కవిత ఒక పిట్ట అని ఆమె మాటలు ఎవరు పెద్దగా పరిగణలోకి తీసుకోరని కాంగ్రెస్ చరిత్ర ముందు ఆమె బ్రతుకెంతా అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ గుంజుకున్న దళితగిరజన వర్గాలభూములు తిరిగి వారికి అప్పగిస్తామని ఆమె తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదు అని ఆమె అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చేసమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌కు కర్ణాటక సిఎం సిద్దరామయ్య రాక

## మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**షాద్‌నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సబండ వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాన్ని ఐక్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు చూడలేకనే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ గతంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చాటిచెపుతామని ఆయన అన్నారు. ఈ బీసీ డిక్లరేషన్ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య వస్తున్నారని, సెప్టెంబర్ మొదటి వారంలో జరుగనున్న ఈ సభకు అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని ఆయన వివరించారు.

**హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు:** షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లెడ్ చౌదరిగూడ మండలానికి చెందిన రావిరాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జగన్, ఎం.డి.యూసుఫ్, మెరుగు రాజు తదితరులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరావు సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# టిఎసి సమాచార మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త :** సమాచార శాఖ మంత్రిగా పి మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్‌రెడ్డి, డైరక్టర్ రాజమౌళి మంత్రికి అభినందనలు తెలిపారు.

## మార్కెట్లో సరికొత్త రాఖీలు

ఏటా రాఖీ పండగొస్తుందనగానే.. కొన్ని వారాల ముందు నుంచే మార్కెట్లో విభిన్న రాఖీలు దర్శనమిస్తుంటాయి. అయితే ఒకప్పుడు రాఖీ అంటే మణికట్టు నిండుగా ఉన్న డిజైన్‌ని ఎంచుకోవడానికే ఆసక్తి చూపేవారు. కానీ ప్రతి అంశంలోనూ వైవిధ్యానికి ప్రాధాన్యమిచ్చే ఈ కాలపు అమ్మాయిల రాఖీల విషయంలోనూ వెరైటీగా ఉండాలనే ఆలోచిస్తున్నారు. అందుకు



అనుగుణంగానే ఏటికేడు సరికొత్త రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇక పర్యావరణ హితాన్ని కోరుకునే వాళ్ల కోసం ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు సైతం మార్కెట్లో కొలువుదీరాయి.




ఈ క్రమంలో వెదురు, ఆవు పేడ, చెక్క.. వంటి వస్తువులు ఉపయోగించి విభిన్న ఆకృతులు, డిజైన్లలో రూపుదిద్దుకున్న రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. ఇక కాస్త ఓపిక ఉన్న గృహిణులైతే.. ఇంట్లో మిగిలిపోయిన రంగు రంగుల కటపీసెస్, కుందన్లు, రాళ్లు, ప్లాస్టిక్ పూలు, రంగురంగుల దారాలతో అల్లిన అందమైన రాఖీలు తయారుచేసి తాము



ఉపయోగించుకోవడం, మార్కెట్లో విక్రయించడం పరిపాటే! ఇలా పెద్దవారికే కాదు.. చిన్న పిల్లల మనసు దోచుకునే బొమ్మల రాఖీలు, చాక్లెట్ రాఖీలు సైతం మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇవన్నీ వద్దు.. మాకంటూ ప్రత్యేకంగా



కావాలనుకుంటే.. వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిరుచుల మేరకు, ఫొటోఫ్రేమ్, పేర్లతోనూ స్పెషల్‌గా రాఖీలు



తయారుచేయించుకోవచ్చు. మరి, ఈ ఏడాది రాఖీ పండక్కి సరికొత్తగా ముస్తాబై మన ముందుకొచ్చిన అలాంటి కొన్ని



రాఖీల్ని ఇక్కడ చూసేయండి. ❑

# సోదర ప్రేమకు ప్రతిరూపం రాఖీ



మన భారతదేశం పండగలకి పుట్టినిల్లు అని చెప్పాలి. మన భారతదేశంలో ఉన్నన్ని పండుగలు మరి ఏ దేశంలోను లేవనే చెప్పాలి. మన సనాతన భారతీయ సంస్కృతి ఎప్పుడు నిత్య నూతనంగా, విజ్ఞానదాయకంగా ఉంటుంది. పండగ చిన్నదైనా, పెద్దదైన కుటుంబ సభ్యులంతా కలిసిమెలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉరకలు వేస్తూ ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. అసలు ఈ పండుగలే మనకి చక్కని ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి.

మనకున్న పండుగలలో రక్షాబంధన్ అంటే రాఖీపూర్ణిమ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. అసలు ఈ పండుగ అంటే చాలు ఒకలాంటి ఉత్సాహం ఉరకలు వేస్తుంది. ఆగస్టు నెల వచ్చిందంటే చాలు ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఉన్న సోదర సోదరీమణులంతా ఎంతో ఆనందోత్సాహాలతో గోదారమ్మ, కృష్ణమ్మల అలల సవ్వడిలా, ప్రకృతిమాత నుంచి వీచే పిల్లగాలుల వింజమరల్లా, తళుకు బెళుకులీనే నక్షత్రాల్లా మెరిసిపోతూ చిరునవ్వుల దరహాసాలు చిందిస్తూ సోదర సోదరీమణులంతా రాఖీ పండగ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారు. రక్తసంబంధం ఉన్నా లేకున్నా అక్కా తమ్ముళ్లుగా, అన్నా చెల్లెళ్లుగా బంధాలని పంచి పెంచే పండుగ ఈ రాఖీపూర్ణిమ. ఇది కులమతాలకతీతంగా చేసుకునే ఏకైక పండుగ. నువ్వే నాకు శ్రీరామరక్ష అంటూ ఎల్లలు ఎరుగని నీ అనురాగం ఆప్యాయత మమకారం వాత్సల్యంతో నేను కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ ప్రతి సోదరీ తన సోదరుడి రక్తసంబంధాన్ని రక్షాబంధనంతో ముడి వేస్తుంది.

ఈ రాఖీ పండుగ ఈనాటిది కాదు. పురాణ ఇతిహాసాల కాలం నుంచి ఆచారంగా, సంప్రదాయరకంగా ఆచరిస్తున్నారు. పురాణాలు ఏమంటున్నాయో చూద్దాం. పూర్వం రాక్షసులకు, దేవతలకు మధ్య 12 సంవత్సరాల పాటు యుద్ధం జరిగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిరాశతో కుటుంబంతో వెళ్లి అమరావతిలో తల దాచుకున్నాడు. రాజు బాధను చూసిన సచీదేవి తరణోపాయం ఆలోచించ సాగింది. ఈలోపు రాక్షసుడు అమరావతిని దిగ్బంధం చేస్తున్నాడని తెలుసుకొని రాజుని ప్రోత్సహించింది యుద్ధంలో తప్పక విజయం సాధిస్తాడని. అదే రోజు శ్రావణ పూర్ణిమ కావడంతో సచీదేవి పార్వతి పరమేశ్వరులకు, లక్ష్మీనారాయణడిని పూజించి ఆశీస్సులు అందుకొని ఒక రక్షణ దేవేంద్రుని చేతికి కట్టింది. ఇది గమనించిన దేవాది దేవతలందరూ కలిసి తాము పూజించిన రక్షను తీసుకొని వెళ్లి ఇంద్రునికి కట్టి సమరానికి పంపుతారు. వీరందరి శుభాశీస్సులతో సమరంలో గెలిచిన ఇంద్రుడు మరల త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు. సచీదేవి ప్రారంభించిన ఈ రక్షాబంధనం ఈ రోజు రాఖీ పండుగగా వినతికెక్కింది.

ఇతిహాసాల ప్రకారం మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేర అతనితో పాటు పాతాళంలోకి వెళ్లిపోతాడు. దాంతో శ్రీ మహాలక్ష్మి రక్షాబంధన్ తీసుకుని వెళ్లి బలి చక్రవర్తికి కట్టి తన భర్తని వైకుంఠానికి తీసుకువెళుతుంది. అందుకే రక్షాబంధన్‌కి అంతటి ప్రాధాన్యత ఉంది. ఈ పండుగని వినాయకుల వారి తనయులు కూడా జరుపుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఒకసారి మానసాదేవి



వినాయకుల వారికి రాఖీ కట్టింది. అది చూసి విగ్నేశ్వరుని పుత్రులు శుభం, లాభం తమకు కూడా రాఖీ కట్టించుకునేందుకు ఓ చెల్లెలు కావాలని అడిగారు. అప్పుడు గణాధిపతి సంతోషి మాతను సృష్టించాడు. వెంటనే గణేశ తనయులిద్దరూ సోదరిచేత రాఖీ కట్టించుకున్నారు.

ఇలా ఈ రక్షాబంధన్ అనేది ఆత్మీయత-అనురాగాలకు ప్రతీక. ప్రేమ, మమతానురాగాలకి నిలువెత్తు నిదర్శనాలైన 'అమ్మ'లో 'అ' 'నాన్న'లో నా తీసుకుంటే అమ్మానాన్నలు కలిపి 'అన్నా' అయ్యాడు. కష్టమొచ్చినా,






బాధ కలిగిన ఆడపిల్లలకి అండగా ఉండేది అన్నా తమ్ముళ్లే. ఈ శ్రావణ పూర్ణిమనే రాఖీ పూర్ణిమని, పూర్ణిమ అని, జంధ్యాల పూర్ణిమ అని, రికరీసాల్నో, సారధి పూర్ణిమ నారికేళ పూర్ణిమ, నార్లి పూర్ణిమ ఇలా వివిధ రాష్ట్రాల్లో అనేక రకాల పేర్లతో పిలుస్తారు. ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గజనీపూర్ణిమ పేరుతో ఈ రోజు గోధుమ నాట్లను వేస్తారు. ఇక మహారాష్ట్ర, కేరళలో అయితే నరాళి పూర్ణిమ పేరుతో సముద్ర దేవతకి పూజలు చేస్తారు. శ్రావణ పూర్ణిమ రోజు మరో మహత్తరమైన పండుగ కూడా ఇమిడి ఉంది. అదే జంధ్యాల పూర్ణిమ. ఈ రోజున పురుషులంతా కొత్త జంధ్యాలని వేసుకుంటారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రాఖీని రాజులు యుద్ధానికి వెళ్లే ముందు ఏదైనా కార్యం తలపెట్టేముందు రక్ష కట్టుకొని ఆ తర్వాత ఏదైనా కార్యాలను మొదలుపెట్టి విజయం సాధించేవారు. అందుకే ఈ రాఖీ పూర్ణిమ రోజున కట్టే రక్షలో అసామాన్యమైన శక్తి ఉంటుందనేది ప్రజల నమ్మకం, విశ్వాసం. కానీ ఏ రాష్ట్రంలో ఎలాంటి ఆదారాలు ఉన్నా దేశమంతా ఉల్లాసంగా. ఉత్సాహంగా ఆత్మీయతనురాల మధ్య జరుపుకొనే గొప్పపండుగ ఈ శ్రావణపూర్ణిమ.

మన భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉదయాన్నే లేచి తలస్నానం చేసి రాఖీని పూజమందిరంలో పెట్టి పూజిస్తారు. ఏదైనా తీపి పదార్థాన్ని నివేదన చేస్తారు. ఆపై సోదరులకు నుదుట తిలకం పెట్టాలి. శ్రావణ పూర్ణిమ రోజున మధ్యాహ్న సమయంలో రాఖీ కడితే చాలామంచిది. మనం చేసే పనులకు కర్మ సాక్షి ఆ సూర్యనారాయణుడు. మధ్యాహ్న సమయంలో సూర్యకిరణాలకే శక్తి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ తేజస్సు, శక్తి రాఖీలో కూడా నిగూఢమై ఉంటుంది. ఆ సమయంలో రాఖీ కడితే ఆ తేజస్సు అంతా కూడా మనలో ప్రవేశిస్తుంది. ఇలా రాఖీ కట్టిన వెంటనే చక్కని తీపి పదార్థాన్ని సోదరుకలు తినిపించాలి. ఆ తర్వాత హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు తమ సోదరి జీవితానికి ఎల్లవేళలా రక్షణగా ఉంటామని మాట ఇచ్చి వారికి మంచి బహుమతులు ఇస్తారు.

మనం రక్షాబంధనం కట్టేటప్పుడు 'యోన బద్ధో బలి రాఖి దానవేంద్రవో మహబలహా/తేనత్యమది బద్నామి రక్షే మా చల మా చల' అని మంత్రం జపిస్తూ రాఖీ కడితే అన్ని శుభాలు కలుగుతాయి. దీని అర్థం ఓ రక్షాబంధమా బలవంతుడు రాక్షస రాజు అయిన బలి చక్రవర్తిని బంధించావు. అదేవిధంగా రక్షని మా అన్నదమ్ములకు కడుతున్నాను. కాపాడుము అని అర్థం. ఇంతటి పవిత్రమైనటువంటి ప్రేమ. అనురాగాలకు సోదర సోదరీమణుల మధ్య ఉన్నటువంటి అవ్యాజమైనటువంటి ఆత్మీయతకు ప్రత్యేకమైన ఈ రక్షాబంధన్ పండుగ అందరికీ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలగజేయాలని కోరుకుంటూ.. సోదర సోదరీమణులందరికీ రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

## ముఖవర్చస్సుకు మీగడ



మీగడ రుచిగా ఉండటమే కాదు, అందానికీ ఆరోగ్యానికీ కూడా మంచిది

- మీగడ రాయడం వల్ల రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, మృతకణాలు తొలగి చర్మం ఆరోగ్యవంతంగా, మృదువుగా తయారవుతుంది.
- మీగడలో ఓట్స్ కానీ బ్రెడ్డు పొడి కానీ కలిపి కాళ్లూ చేతులకు రాసి చల్లటినీళ్లతో కడిగేస్తే మంచి ఫలితాల్నిస్తాయి. మోకాళ్లు, మోచేతులు, మెడ భాగాలు ఛాయ తక్కువగా, బరకగా ఉండటం మామూలే. మీగడ పట్టిస్తే ఆ భాగాలు యికూడా చక్కగా అవుతాయి.
- ఏ కాస్త ఎండ సోకినా ట్యాన్ అయిపోయామంటూ బాధపడతారు కాలేజీ పిల్లలు. అలా చర్మం నల్లబడినా, కమిలినా మీగడతో తగ్గించుకోవచ్చు.
- డ్రై స్కిన్ ఉన్న వారు వారానికి ఓసారి ముఖానికిమీగడ రాసి పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. చర్మం తేజోవంతంగా మారుతుంది.
- మీగడ, శనగపిండి సమపాళ్లలో కలిపి ప్యాక్‌గా వేసుకుంటే ముఖం తేటగా ఉంటుంది. పసుపు కలిపి రాసినా అంతే ప్రయోజనం వారానికి రెండుసార్లు ఇలా చేస్తే ముఖం ప్రకాశవంతమౌతుంది.
- చర్మం ముడతలు పడట, కంటి కింది వలయాలు, జుట్టు రాలడం లాంటి వాటిని మీగడ నివారిస్తుంది. ❑

## బాదం పేడా



**కావలసినవి :** బాదం పప్పు- రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు-కొద్దిగా

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసి కలియతిప్పుతూ దగ్గరపడేలా చేయాలి చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదం పప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. ❑

## ఎత్తుచూసి కొనండి


ఇష్టపడి కొనుకున్న పాద రక్షకులు వేసు కున్నప్పుడు మాత్రం పాదాల నొప్పులను భరించ లేకపోతోంది. ఈ సమస్యను అధిమించాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. మనసుకు నచ్చిన చెప్పులను ధరించి అందంగా అడుగులేయొచ్చు. అవేంటంటే..



- ఎత్తు చెప్పుల్ని కొనే ముందు ఓ సారి వేసుకుని అటూ ఇటూ నడిచి చూడండి. సౌకర్యంగా ఉన్నాయనిపిస్తేనే తీసుకోండి. అలాగే ఫుట్‌వేర్‌ని ఎప్పుడూ సాయంత్రం వేళల్లో కొనడం వల్ల పాదానికి సరిగ్గా సరిపోతాయంటారు ఫ్యాషన్ నిపుణులు.
- పాదం, పరిమాణం ఆకారానికి తగ్గట్లుగా చెప్పుల ఎంపిక ఉండాలి. కొందరి పాదాలు చిన్నగా, మరికొందరివి పెద్దగా ఉంటాయి. అలానే కాలివేళ్లలోనూ తేడాలు కనిపిస్తాయి. సైజు ఒక్కటే అయినా.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పదే. పొడవైన పాదం, వేళ్లూ ఉన్నవారు ముందువైపు మైసి ఉన్నట్లుగా అనిపించే బూట్లను ఎంపిక చేయకూడదు. ఇవి ఇరుగ్గా అనిపిస్తాయి. పాదం చిన్న ఉండే వారికి క్లోజ్డ్ బూట్లు నప్పుతాయి అందుకే కొనేటప్పుడే ఇవన్నీ గమనించుకోవాలి.
- ఎత్తు చెప్పులంటే ఆసక్తి ఉన్నవారు పాయింటెడ్, పెన్సిల్ హీల్స్‌కన్నా, ప్లాట్‌ఫార్మ్స్ వంటి వాటిని ఎంచుకుంటే మంచిది. నడిచేటప్పుడు సౌకర్యంగా ఉంటుంది. ఇక, బయట కెళ్లేటప్పుడు ముందుగా పాదాలను మాయిశ్చరైజర్‌తో మర్దన చేసుకోవాలి. ఇలా చేస్తే ఎత్తు మడమలుండే చెప్పులు వేసుకున్నప్పుడు ఆ ఒత్తడితో వచ్చే అరికాళ్ల మంటలు తగ్గ తాయి. కొత్త చెప్పుల కారణంగా వచ్చే బొబ్బలు రావు.
- ఎత్తు మడమలుండే బూట్లు తీసుకోవాలంటే వాటిలోపలి వైపు మెత్తని కుషన్‌లాంటి అమరిక ఉండేలా ఎంపిక చేసుకోవాలి. అలా కాకుండా షూ లోపలి సోల్ పలుచగా ఉంటే నడిచేటప్పుడు పాదంపై ఒత్తిడి పడే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన పాదాలనొప్పి దారి తీస్తుంది. అలాగే చెప్పులకు అటాచ్‌గా వెనుకవైపు ఉండే స్ట్రాప్ పాదానికి సౌకర్యంగా అనిపించేలా ఉంటే చాలు. చకచకా ముందుకి అడుగులేసేయొచ్చు. ❑

## గులాబీ వన్నె పెదాలిలా!

- కాలం ఏదైనా.. పెదాలు పగలడం, పొడిబారడం సహజం. అలాంటి సమస్యలున్నప్పుడు తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.



- ఎప్పటికప్పుడు పెదాల మీద మృతకణాలను తొలగించు కోవాలి. అప్పుడే అవి తేమగా ఉంటాయి. దీనికోసం చెంచా పెట్రోలియం జెల్లీలో కాస్త చక్కెర కలిపి పెదాలకు రాసుకోవాలి. కాసేపయ్యాక గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకోవాలి. లేదంటే టూత్‌బ్రస్‌పై కొద్దిగా చక్కెర వేసిపెదాలపై రుద్దినా చాలు. ఇలా వారానికోసారి చేస్తే సరి.
- గుప్పెడు గులాబీరేకల్ని మెత్తగా చేసి.. దానికి కాస్త కొబ్బరి కోరు, బాదం నూనె చేర్చి.. పెదాలకు రాయండి. ఆపై మృదువు గా రుద్దండి. పావు గంటాగి చన్నీళ్లతో కడిగేయండి. ఇలా రోజు చేస్తుంటే వారం తిరిగే సరికి పెదాలనై నలుపు దనం పోతుంది.
- చెంచా పంచదారలో కాస్త నిమ్మ రసం, దాల్చినచెక్కపొడి కలిపి పెదాలకు పూత వేయండి. పావుగంటయ్యాక పాలతో తడుపుతూ, మృదువైన బ్రష్‌తో రుద్దుతూ కడగాలి. ఇలా తరచూ చేస్తుంటే మృతకణాలు తొలగి మృదువుగా మారతాయి.
- రెండు చెంచాల గులాబీ రేకల పొడిలో కొద్ది చాక్లెట్ పొడి, చక్కెర, కొబ్బరినూనె కలిపి పూతలా వేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటినీళ్లతో కడిగేసుకుంటే పెదాలు పగలకుండా ఉంటాయి. తాజాగా మారతాయి. ❑

## పరువు కంటే చికిత్స ముఖ్యం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మాకు ఒక్కతే అమ్మాయి కావడంతో అపురూపంగా పెంచాము. కాలు కింద పెట్టికుండా కంటికి రెప్పలా చూసుకున్నాము. మాది సాంప్రదాయ కుటుంబం కావడంతో ఎక్కువ పద్ధతిగా పెంచాము. ఎవరుబడితే వారితో కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. ఇల్లు, స్కూలు, కాలేజీ తప్ప మరొక లోకం లేకుండా చదివించాము. 10వ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించింది. పొరుగు రాష్ట్రంలో పేరున్న ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చేర్పించాము. అయితే ఏడాది తిరక్కుండానే ఆమె ప్రవర్తనలో చాల మార్పు వచ్చింది. చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రారంభించింది. మొదటి ఏడాది రెం డు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. అవి తరువాత పాసయినా, తరువాత సరిగా చదవలేకపోయింది. ఎప్పుడు హాస్టల్లో కూర్చుని పబ్జీ ఆడుకోవడం అలవాటు చేసుకున్నది. తన గదిలో ఉన్న వారితో కూడ మాటలు తగ్గించి వేసింది. సెలవులలో మా ఇంటికి వచ్చినా ఒంటరిగా తనగదిలోనే ఉండేది. మొదట్లో చదువుకోవడంకోసం గదిలో ఉంటున్నదని భావించాము. రాను రాను ఆమె ప్రవర్తనలో తేడాలను గమనించి ఆరా తీశాము. చదువుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గూర్చి ప్రశ్నిస్తే వితండవాదంగా మాట్లాడింది. మాపై తిరగబడి మాట్లాడటంతో మందలించాము. దానితో రెచ్చిపోయింది. తీవ్ర స్థాయిలో గొడవ చేసింది. తన బతుకును తామే నాశనం చేశామని ఆరోపించింది. ఏదో ఒత్తిడిలో ఉందని భావించి ఇక వాదన మంచిది కాదని చాలించాము. నాలుగు రోజుల తరువాత కాలేజికి వెళ్లింది. వారం తరువాత ఒక రోజు తన గదిలో ఒంటరిగా కూర్చుని ఏడుస్తుంటే చూసిన స్నేహితురాలు విషయం వార్డెన్‌కు చెప్పింది. ఆమె పిలిపించి మాట్లాడితే పొంతన లేని మాటలు చెప్పింది. దీనితో ఆమెకు అనుమానం వచ్చి, మమ్మల్ని పిలిపించింది. మా అమ్మాయి మానసిక స్థితి బాగాలేదని సైకియాట్రిస్టుకు చూపమని సలహా ఇచ్చింది. వయసులో ఉన్న బిడ్డను సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లడం ఇష్టంలేక ఇంటికి తీసుకొచ్చాము. పూజలు చేయించాము. పుణ్యక్షేత్రాలు తిప్పించాము. కొంత కుదుటపడిన తరువాత కాలేజికి పంపాము. పదిరోజుల తరువాత ఒక రోజు గదిలో కేకలు పెడుతుంటే సహ విద్యార్థులు భయపడి హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. ఆమె వెళ్లి చూసేటప్పటికి బ్లేడుతో ఎడమ చేయి మణికట్టు వద్ద గాట్లు పెట్టుకుని పెట్టుకుని ఏడుస్తున్నది. వెంటనే వారు ఆమెను బలవంతంగా సైకియాట్రిస్టు వద్దకు తీసుకువెళ్లారు. ఆయన ఆమె పరిస్థితి కొంత తీవ్రంగా ఉందని, వారం రోజులు ఆసుపత్రిలో ఉంచాలని చెప్పారు. ఆమెను ఆసుపత్రిలో ఉంచి మాకు ఫోన్ చేశారు. మేమువెళ్ళి అక్కడే ఉండి వారం తరువాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసుకుని కాలేజికి తీసుకెళ్ళాము. అయితే వారు ఆ స్థితిలో ఆమెను కాలేజిలో పెట్టడం మంచిదికాదని ఇంటికి తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు. కొద్ది రోజులు ఇంటిలో ఉంచుకుని తిరిగి కాలేజికి తీసెళ్ళాము. అయితే వారు హాస్టల్లో ఉంచుకోవడానికి సమ్మతించలేదు. ఆమె ఏదైనా అగాయిత్యం చేసుకుంటే తమకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. దీనితో విధిలేక కాలేజి సమీపంలో అద్దె ఇల్లు తీసుకుని ఆమెతోపాటు నేను కూడ అక్కడే ఉన్నాను. ఏడాదిగా సైకియాట్రిస్టు మందులు వాడుతున్నా ఆమెలో మార్పు రాలేదు. చదువు సరిగా సాగడం లేదు. ఇంటికి తీసుకుని వచ్చేస్తే నలుగురిలో పరువు పోతుంది. అక్కడే ఉంచితే ఖర్చు తప్ప ప్రయోజనం కనిపించడం లేదు. ఈ దశలో మాకు సరైన మార్గం చూపండి.

- ఒక సోదరి చిత్తూరు.



**జవాబు:** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. మీ అమ్మాయి సమస్య వల్ల మీరు కూడ మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. మీరు తొలినుంచి పరువు మర్యాద అంటూ సమస్యను జటిలం చేసుకున్నారు. ఆమె ప్రవర్తనలో తేడా వచ్చినప్పుడే జాగ్రత్త పడి ఉంటే బాగుండేది. ఆమె డిప్రెషన్ లేదా సైకోసిస్‌తో బాధపడుతున్నదని భావించాలి. అయితే సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే కాని సరైన రుగ్మతను గుర్తించలేరు. ఒక సారి చికిత్స చేస్తున్న సైకియాట్రిస్టుతో అన్ని విషయాలు మాట్లాడండి. అయితే మీ అవగాహన కోసం నా అభిప్రాయం రాస్తున్నాను. మీరు అమ్మాయికి ఒంటరిగా, అపురూపంగా పెంచామంటున్నారు. అలాగే ఇల్లు, కాలేజి తప్ప మరొక లోకం తెలియకుండా చదివించారు. దీనివల్ల ఆమెలో ఒత్తిడి పెరిగి ఉంటుంది. అది దీర్ఘకాలం కొనసాగడం వల్ల రుగ్మతలకు దారితీసి ఉంటుంది. అలాగే చదువు ధ్యాసలో పడి నిద్ర లేమికి గురయి ఉంటుందని భావిస్తున్నాను. నిద్రలేమి వల్ల కూడ రుగ్మతలు తలెత్తే అవకాశం ఉంది. బాల్యం, యవ్వనంలో నలుగురితో కలవకుండా ఒంటరి తనం అనుభవించడం వల్ల కూడ మానసిక, సమస్యలు తలెత్తుతాయని సర్వేలలో తేలింది. ఇప్పటికి మీ ఆలోచనాధోరణి మారలేదు. ఇంటికి తీసుకుని వస్తే నలుగురి మధ్య పరువు పోతుందని భావించడం మంచిదికాదు. మానసిక సమస్యలు వచ్చినంత మాత్రాన పరువు పోతుందనే భావన సరికాదు. ఆమె పరిస్థితిని బట్టి, డాక్టర్ సలహా ప్రకారం నిర్ణయం తీసుకోండి. ఏ మాత్రం శ్రద్ధ ఏకాగ్రత చూపలేని ఆమెను కాలేజికి పంపడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇంటికి తీసుకుని వచ్చి క్రమం తప్పకుండా మందులు వాడండి ఒక వేళ చదువు ఒక ఏడాది వృధా అయినా నష్టంలేదు. పరువు పేరుతో మరింత జఠిలం చేసుకోకండి. ❑

వ్యధ



## ప్రజ్ఞానందకు సిఎం స్టాలిన్ రూ.30 లక్షల ప్రోత్సాహకం

**చెన్నై:** ప్రపంచకప్‌లో తన సంచలనప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న భారత గ్రాండ్‌మాస్టర్‌ప్రజ్ఞానందకు చెన్నైలో ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో ప్రజ్ఞానంద అంటూ గట్టిగా అరుస్తూజేజేలు పలికారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్‌ను ఆయన నివాసంలో తన కుటుంబసభ్యులతో కలిసాడు. ప్రజ్ఞానందను సిఎం స్టాలిన్ ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడుతోపాటు యావత్‌భారత్ గర్వించే గొప్పప్రదర్శన చేసాడని అన్నారు. ప్రోత్సాహకంగా రూ.30 లక్షల చెక్కును అందించి మెమోంటోను అందచేసారు. తమిళ నాడు యువజనసంక్షేమం క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కూడా ప్రజ్ఞానందను శాలువాతో సత్కరించారు. ప్రజ్ఞానందను కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గొప్ప విజయం సాధించిన తర్వాత తిరిగి చెన్నైకి వచ్చాడు. ఆతడు సాధించిన విజయాలు తమిళనాడుతోపాటు యావత్‌దేశానికి కీర్తిని తెస్తాయి, మున్ముందుకూడా ఆతడు ఇదే ఆటతీరుతో అద్భుత విజయాలు సాధించాలని సిఎం స్టాలిన్ ట్వీట్‌చేసారు.

## చెస్ లిటిల్‌మాస్టర్ ప్రజ్ఞానందకు మహీంద్ర విద్యుత్ ఎస్‌యువి



**చెన్నై:** ఫిడే వరల్డ్‌కప్‌లో భారతగ్రాండ్ మాస్టర్ 18 ఏళ్లప్రజ్ఞానంద్ అద్భుత ప్రతిభ కనుచూపిన సంగతి తెలిసిందే. ఫైనల్స్‌లో ఓడినా ప్రపంచనంబర్ వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్‌ను ముప్పుతిప్పలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే చదరంగం అభిమానులు పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్ర ఆయన ఉత్పత్తిచేసే థార్ జీప్‌ను బహుమతిగా ఇవ్వాలంటూ విజ్ఞప్తులు పంపించారు. క్రీడల్లో మంచి ట్యాలెంట్ చూపించినవారికి మహీంద్ర స్పెషల్ ఎడిషన్ వాహనాలు ఇవ్వడం ఆనంద్‌కు అలవాటు. ప్రజ్ఞానందను చిన్నప్పటి నుంచి వారి తల్లితండ్రులు చదరంగంలో ఎంతోప్రోత్సహించారని,అందుకు ప్రతిగా మహీంద్ర ఎక్స్‌యువి400 ఈవీ గిఫ్ట్‌గా ఇవ్వాలని భావిస్తున్నట్లు మహీంద్ర ట్వీట్‌చేసారు. తన సూచనను పరిశీలించాలని కంపెనీకి చెందిన రాజేష్‌కు ట్యాగ్‌చేసారు. తక్షణమే స్పందించిన రాజేష్ ప్రజ్ఞానంద తల్లితండ్రులకు ఆల్ ఎలక్ట్రిక్ ఎస్యూవీ ఎక్స్‌యువి400 ప్రత్యేక ఎడిషన్ అందించనున్నట్లు తేలింది. మీరు అమేజింగ్ సార్ అంటూ నెటిజన్లు ఆనంద్‌మహీంద్రను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అలాగే ప్రజ్ఞానంద తల్లితండ్రులు నాగలక్ష్మి, రమేష్‌బాబులను గౌరవిస్తున్నట్లుఆనంద్ మహీంద్ర తెలిపారు. చెస్ ఆడటం వల్ల చిన్నపిల్లల్లో మేధస్సు ఎదుగుదలకు తోడ్పడుతుందని కూడా మహీంద్ర ట్వీట్‌చేసారు.

### ఆసియాకప్ ఆరంభ మ్యాచ్‌కు

## ప్రేక్షకులు కరవు!



**ముల్తాన్(పాక్):** ఆసియాకప్ 2023 ప్రారంభ మ్యాచ్ పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో జరుగుతోంది. పాక్‌నేపాల్‌జట్లమధ్య జరిగే ఈమ్యాచ్ కోసం భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వస్తారని అంచనావేసారు. అయితే ప్రేక్షకులు లేక స్టేడియం వెలవెలబోయిందఇ. బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌అఫ్రిది లాంటి లోకల్‌స్టార్లు ఉన్నా వారిని చూసేందుకు కూడా జనం స్టేడియంకు రాలేదు. 30వేల కెపాసిటీ ఉన్న స్టేడియంలో కేవలం వందలసంఖ్యలోనేప్రేక్షకులు కనిపించారు. మ్యాచ్‌కు భారీగా జనం వస్తారని పిసిబి పలువురు లోకల్ సెలబ్రిటీలతో ఓపెనింగ్ వేడుక కూడా నిర్వహించింది. కనీసం వారిని చూసేందుకుకూడా జనం రాలేదు. మెగా ఈవెంట్ ఆరంభ వేడుకలుకు స్థానిక జాతీయ జట్టు ఆడుతున్న మ్యాచ్‌చూసేందుకు జనం రాకపోవడంతో టోర్నీ నిర్వహించిన పీసిబిపై క్రికెట్‌ఫ్యాన్స్ నిప్పులు చెరిగారు. తమ దేశ స్టార్‌క్రికెటర్లు మ్యాచ్ ఆడుతున్నా జనాలను స్టేడియంకు రప్పించలేకపోయారని పిసిబిని ఛీకొడుతున్నారు. జింబాబ్వే లాంటి చిన్న స్టేడియంలో వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌జరిగితే స్టేడియానికి భారీగా జనం వచ్చాని గుర్తుచేస్తున్నారు. ఆసియాకప్ 2023 పాకిస్థాన్ లెగ్ అట్టర్‌ఫ్లాప్ అని సోషల్‌మీడియాలో నెటిజన్లు తెగ ట్రోల్‌చేసారు.

## గంటలోపే హాట్‌కేకుల్లా అమ్ముడైపోయిన భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు





**న్యూఢిల్లీ:** చిరకాలప్రత్యర్థులుగా క్రికెట్‌లోకొనసాగుతున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.వచ్చే అక్టోబరు 14న అహ్మదాబాద్‌లోజరిగే ప్రపంచకప్ మ్యాచ్ టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి విడతగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన టికెట్లు అన్నీ కూడా గంటలోపే అమ్ముడయిపోయాయి. సాయంత్రం ఆరుగంటలకు బుక్‌మైషో వెబ్‌లో టికెట్ల అమ్మకాలుప్రారంభిస్తే 60 నిమిషాలకే సోల్డ్ ఔట్ అనే సందేశం వచ్చింది. సెప్టెంబరు మూడో తేదీ మరోసారి భారత్ పాక్ మ్యాచ్ టికెట్లను విక్రయిస్తారు. మాస్టర్‌కార్డు, క్రెడిట్, డెబిట్‌కార్డు ఉన్నవారికోసం మాత్రమే తొలివిడత టికెట్లు విక్రయించామని, మనిషికి రెండు టికెట్లే ఇచ్చామని, కానీ అమ్మకం వేగంగా ముగిసిందని, సెప్టెంబరు 3న మరో సేల్ ఉంటుందని బిసిసిఐ అధికారులు తెలిపారు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ పాక్ మ్యాచ్ ఎంతో కీలకంగా మారుతోంది. భారత్‌పాక్ మ్యాచ్‌కు టికెట్‌ధర రూ.2వేలుగా ఉంటే గరిష్టంగా రూ.లక్షవరకూ ఉంది. ఆన్‌లైన్ టికెట్ల అమ్మకం పూర్తికాగానేఆఫ్‌లైన్‌లోకూడా టికెట్లు అమ్మకాలుంటాయి. కానీ ఇవి చాలా తక్కువగా ఉంటాయని వినికిడి. ఇపుడు లక్షరూపాయల టికెట్ అందుబాటులో ఉంది. ప్రెసిడెన్షియల్‌సూట్ లెవల్ ఫోర్ టికెట్లని వీటికి పేరు. ప్రీమియం సూట్స్ అయితే రిలయన్స్‌ఎండ్ బాక్స్ టికెట్‌ధర అయినా 75 వేలు ఉంటుంది.

### ఆసియాకప్ రెండుమ్యాచ్‌లకు

## రాహుల్ దూరం

**బెంగళూరు:** వన్డేప్రపంచకప్‌కు ఎంపికయిన జట్టులో రాహుల్ ఆడే పరిస్థితులు లేవు. ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యలు ఇప్పటికీజట్టును వెంటాడుతున్నాయి. వికెట్‌కీపర్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆసియాకప్‌లో తొలిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని ప్రధానకోచ్ రాహుల్‌రదవిడ్ వెల్లడించడం ఆందోళనను పెంచుతోంది. సెప్టెంబరు ఐదులోపు 15 మంది సభ్యుల ప్రపంచకప్ జట్టునుప్రకటించాలి. సెప్టెంబరు రెండున పాకిస్థాన్, నాలుగు ననేపాల్‌తో జబారత్ తలపడే మ్యాచ్‌లకు ఆతడు అందుబాటులో ఉండే వీలులేదు. సూపర్‌ఫోర్‌దశలోనే జట్టులోకి వస్తాడు. వారం రోజులు రాహుల్ మాతో ఉన్నాడని, బాగా ఆడుతున్నాడని, పురోగతి బాగానే ఉన్నా మొదటిదశ టోర్నీకి రాహుల్ అందుబాటులోకి రాలేదని



ద్రావిడ్‌చెప్పాడు. తొలి రెండుమ్యాచ్‌లు రాహుల్ ఆడబోడన్నాడు. ఎన్సీఏ పర్యవేక్షణలో రాహుల్ ఆటతీరు ఉంటుందన్నాడు. సెప్టెంబరునాలుగున మరోసారి సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సంకేతాలు మాత్రం సానుకూలంగా ఉన్నాయన్నాడు. రాహుల్‌గైర్హాజరీలో ఇషాన్‌కిషన్ వికెట్ కీపింగ్‌చేస్తాడు.సంజుశాంసన్ రిజర్వు ఆటగాడిగా జట్టుతో వెళతాడు. ప్రపంచకప్‌కు పోటీపడే అన్ని టీమ్‌లకు సెప్టెంబరు 27వరకూ జట్టులోమార్పులుచేసుకునే వీలుంది.ఇదిలా ఉంటే ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టులో నాలుగు,ఐదు స్థానాలను 18 నెలలక్రితమే నిర్ణయించామని రాహుల్‌ద్రవిడ్ చెప్పారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్;రిషబ్‌పంత్ ఊహించనివిధంగాజట్టుకు దూరం కావడంతో ఇతర ఆటగాళ్లతోప్రయోగాలుచేయడం అనివార్యమైందన్నాడు. ఎప్పటినుంచో ఆ స్థానాలు రాహుల్; శ్రేయస్, పంత్‌మధ్యనే ఉన్నాయని, వాటిలో ఎలాంటి అనుమానం లేదని ద్రవిడ్‌స్పష్టత ఇచ్చాడు.

## యూఎస్ ఓపెన్‌లో జకోవిచ్ బోణీ



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ బోణీచేసాడు. ఏడాది తర్వాతయు ఎస్ ఓపెన్ బరిలోకి దిగిన రెండోసీడ్ జకోవిచ్ 6-0, 6-2, 6-3తో ఫ్రాన్స్‌కు చెందినముల్లర్‌ను ఓడించాడు. తొలి సెట్లో ఫ్రాన్స్ ఆటగాడికి ఒక్కగేమ్‌కూడా కోల్పోకుండా ఆడిన జకోవిచ్‌కు రెండుమూడు సెట్లలో కాస్తప్రతిఘటన వచ్చింది. అయినా జకోవిచ్ సులువుగా విజయంసాధించాడు. ఈ క్రమంలో జకోవిచ్ ఆరు ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టాడు. ఈ విజయంతో జకోవిచ్ మళ్లీ నంబర్‌వన్ ర్యాంకును కూడా సాధించుకోగలడు. కరోనా వ్యాక్సిన్ వేసుకోనని జకోవిచ్‌ను గత ఏడాది యుఎస్ ఓపెన్‌కు అనుమతించలేదు. ఈసారి ఆనిబంధనలు సడలించడంతో ఛాన్స్ వచ్చింది. రష్యా స్టార్ డానియల్ మెద్వెదేవ్ 6-1, 6-1, 6-0తో హంగేరికి చెందిన బలాజ్స్‌ను ఓడించాడు. ఓడోసీడ్ గ్రీస్ సిట్సిపాస్‌కూడా 6-2, 6-3, 6-4తేడాతో కెనడాకు చెందిన రోనిచ్‌పై విజయం సాధించాడు. నాలుగో సీడ్‌డెన్మార్క్ రూన్‌మాత్రం ఓటమి పాలయ్యాడు.స్పెయిన్‌కు చెందిన కార్‌బెల్లాస్ 6-3, 4-6, 6-3, 6-2తో రూన్‌కు షాకిచ్చాడు. అమెరికాకు చెందిన టియాఫో, ఫ్రాన్స్‌మనారియో, స్పెయిన్ దేవిడోవిచ్, అమెరికాకు చెందిన ఫ్రిట్జ్‌లు కూడా ముందంజలో ఉన్నారు.

మహిళల సింగిల్స్‌లో ట్యూనీసియా స్టార్ ఆన్స్ జాబెర్ బోణీచేసింది. ఐదోసీడ్ జాబెర్ 7-5, 7-6 స్కోరుతో కొలంబియాకు చెందిన కమిలా ఒసోరియోను ఓడించింది. తరమ్యాచ్‌ల్లో బౌల్టర్‌ను 6-4, 6-0 స్కోరుతోఒ ఫ్రాన్స్‌కు చెందిన పారీ ఓటమి పాలయింది. ఆరోసీడ్ అమెరికా క్రీడాకారిణి కోకోగాఫ్ జర్మనీకి చెకందిన సిగ్మాండ్‌పై 3-6, 6-2, 6-4 స్కోకరతో విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో గాఫ్ ఏడు ఏస్‌లు సంధించి 34 విన్నర్లు కొట్టింది. డెన్మార్క్ వోజ్నియాకి, చెక్ క్రీడాకారిణి క్విటోవా, లాత్వియాకు చెందిన ఒస్టాపెంకోలు కూడా మందంజలో ఉన్నారు.

# వాణిజ్యం

## ఆ దేశానికి బియ్యం ఎగుమతులకు కేంద్రం ఓకే

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** భారత్-సింగపూర్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆహార భద్రత అవసరాలను తీర్చేలా భారత్ నుంచి సింగపూర్‌కు బియ్యాన్ని ఎగుమతి చేసుకునేలా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతులు జారీచేసింది. భారత్, సింగపూర్ దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందాలు, ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కొనసాగుతున్న సన్నిహిత సంబంధాల్ని దృష్టిలో పెట్టుకుని, ఆహార భద్రత అవసరాలకు అనుగుణంగా బియ్యం ఎగుమతిని అనుమతించాలని భారత్ నిర్ణయించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఆగస్టు 27న దేశీయంగా బియ్యం ధరల్ని అదుపులో ఉంచేలా ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 25 నుంచే ఈ సుంకం అమల్లోకి రాగా, ఈ యేడాది అక్టోబరు 16వరకు ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. ప్రపంచంలోని బియ్యం ఎగుమతులలో భారత్ వాటా సుమారు 40శాతం. భారత్ నుంచి సుమారు 140దేశాలకు బియ్యం ఎగుమతి అవుతుంది. భారత్ తర్వాత అత్యధికంగా థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా బియ్యం ఎగుమతి చేస్తున్నాయి. అయితే ఉత్తర భారతదేశంలో వరి పండించే రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడం, దేశంలోని మరి కొన్ని రాష్ట్రాల్లో వర్షాభావం



కారణంగా ఈ యేడాది వరి ఉత్పత్తి తగ్గనుందన్న అంచనాలున్నాయి. దాని వల్ల బియ్యం ధరలు పెరగకుండా ఉరుములేని పిడుగులా బాస్మతి బియ్యం మినహా మిగతా రకాల తెల్ల బియ్యం ఎగుమతుల్ని తక్షణమే నిషేధిస్తూ, 'ఆహారం, వినియోగదారుల వ్యవహారాల' మంత్రిత్వ శాఖ జులై 20న ఉత్తర్వులు జారీచేసింది. అమెరికాలో ఆసియా ప్రజల ప్రధాన ఆహారం బియ్యమే. ఎక్కువగా భారత్ నుంచే అక్కడకు ఎగుమతి అవుతుంది. బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆంక్షలతో అమెరికాలోని భారతీయులు అప్రమత్తమయ్యారు. దాంతో కొన్ని సూపర్ మార్కెట్లలో రైస్ బ్యాగ్‌లు కొద్ది నిమిషాలలోనే అమ్ముడు పోవడం, బియ్యం లభ్యం కాక పోవడంతో క్యూ లైన్‌లలో నిలబడి ఎదురుచూపులు చూస్తున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## పాతికేళ్లలో 'రియాల్టీ' భారీ వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రస్తుతం దేశ జిడిపిలో రియల్ ఎస్టేట్ మార్కెట్ 7.3 శాతం వాటా కలిగి ఉండగా, 2047 నాటికి 15.5 శాతానికి చేరుకుంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్లకు అంటే 2047 నాటికి దేశ జిడిపి 33 లక్షల కోట్ల డాలర్ల నుంచి 40 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చుని పేర్కొంది. నివాస గృహాల మార్కెట్ 299 బిలియన్ డాలర్ల నుంచి 3.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని తెలిపింది. ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 40 బిలియన్ డాలర్ల నుంచి 473బిలియన్ డాలర్లకు, వేర్ హౌసింగ్ మార్కెట్ విలువ 2.9 బిలియన్ డాలర్ల నుంచి 34 బిలియన్ డాలర్లకు విస్తరిస్తుందని వెల్లడించింది. 2023 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్లోకి ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు క్రితం



యేడాదితో పోలిస్తే 5శాతం పెరిగి 5.6 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. '2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా విస్తరించడానికి రియల్ ఎస్టేట్ రంగం చేదోడుగా నిలవనుంది. ఆర్థిక వ్యవస్థ ఎన్నోరెట్లు విస్తరించడంతో అది రియల్ ఎస్టేట్‌లోని అన్ని విభాగాల్లోనూ డిమాండ్‌కు ఊతమిస్తుంది. పెరుగు తున్న అవసరాలు, వినియోగానికి అనుగుణంగా ఎన్నో రెట్లు వృద్ధిని చూస్తుంది' అని కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థలో అనుకూల వాతావరణం, మౌలిక రంగ వృద్ధి ప్రణాళికలు ఇవన్నీ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి దోహదపడ తాయని కూడా తెలిపింది. 'వచ్చే 25 యేళ్లలో భారతఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో రూపాంతరం చూడనున్నాం. అధికజనాభా, మెరుగైన వ్యాపారం పెట్టుబడుల వాతావరణం, తయారీ,ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం నుంచి విధానపర మైన మద్దతు అనుకూలతలు అని కూడా తెలిపింది. 'కరోనా తర్వాత హౌసింగ్ రంగం మరింత బలంగా, ఆరోగ్యంగా మారింది. విక్రయాలు బలంగా నమోదవు తున్నాయి. ధరలు పెరగడమే కాకుండా, అదే సమయంలో విక్రయం కానీ యూనిట్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

## టెక్స్‌టైల్ స్టార్టప్‌లకు కేంద్రం రూ.50లక్షల గ్రాంట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రపంచంలో ఇండియాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే మ్యానుఫాక్చరింగ్ ఇండస్ట్రీని డెవలప్ చేసేందుకు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం అమలు చేస్తోంది. తాజాగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ఇన్నొవేషన్, డెవలప్‌మెంట్ లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంది. ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లు, వ్యక్తులకు రూ.50 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ అందించనున్నట్లు పేర్కొంది. ఇందులో గ్రాంట్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అక్రాస్ యాస్పైరింగ్‌ఇన్నొవేటర్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ (జిఆర్ఇఎటి) పేరిట స్టార్టప్ గైడ్‌లైన్స్ పేర్కొంది. టెక్స్‌టైల్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలు, ఉత్పత్తుల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. జిఆర్ఇఎటి ఇనిషియేటివ్‌కి అధికారిక ఆమోదం లభించిందని జౌళి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ వెల్లడించారు. రాయల్టీలు లేదా ఈక్విటీ రిక్వైర్‌మెంట్స్ మాదిరిగా కాకుండా స్టార్టప్స్‌కు పూర్తి మద్దతు అందించడానికి ఈ ఇనిషియేటివ్‌ని రూపొందించినట్లు సక్సేనా చెప్పారు. ఐఐటిలు, ఎన్ఐటిలు టెక్స్‌టైల్స్ రీసెర్చ్ అసోసియేషన్‌లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూషన్‌లు ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేస్తాయి. ఈ ప్రోగ్రామ్‌కి అప్లై చేసుకునేందుకు త్వరలోనే ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. 100-150 స్టార్టప్‌లకు సహాయం చేసే లక్ష్యంతో జిఆర్ఇఎటి పనిచేస్తుంది. స్టార్టప్‌ల నిబద్ధతను నిర్ధారించడానికి, ఇంక్యుబేషన్ స్థాయి నుంచి కనీసం 10 శాతం పెట్టుబడిని తప్పనిసరిగా రెండు సమాన వాయిదాలుగా పెట్టుబి పెట్టాలని కూడా వెల్లడించారు. జిఆర్ఇఎటి పథకం ప్రధాన లక్ష్యం భారతదేశంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడం. ఇది సస్టైనబుల్ టెక్స్‌టైల్స్, అధిక పనితీరు గల ఫైబర్లు, స్మార్ట్ టెక్స్‌టైల్స్ వంటి ఇతర స్పెషలైజ్డ్ సెక్టార్స్‌ను కలిగి ఉంటుంది. సెలక్టెడ్ స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్ల మధ్య కొలాబరేషన్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ద్వారా ఒప్పందం జరుగుతుందని సక్సేనా వివరించారు.

## స్టాక్ సూచీలు చివర్లో లాభాల స్వీకరణ

**ముంబై, ఆగస్టు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు ఆఖరి గంటన్నర వరకు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 11 పాయింట్లు పెరిగి 65,087.25 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 4.80 పాయింట్లు పెరిగి 19,347.45 పాయింట్ల వద్ద నిలిచింది. జియోఫిన్, టాటా స్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. రూ.4వేల కోట్ల నిధు సమీకరణకు డైరెక్టర్ల కమిటీ అనుమతి లభించినట్లు ఇండియన్ బ్యాంకు తెలిపింది. దీంతో ఈ షేరు 2.54శాతం క్షీణించి రూ.381.80వద్ద నిలిచింది. టిటాగఢ్ రైల్‌సిస్టమ్స్ షేరు 1.91శాతం పెరిగి రూ.745.40 వద్ద నిలిచింది. జిఎస్‌టి ఇన్వాయిస్ ఆధారంగా త్వరితగతిన రుణాలు పొందేలా ఎంఎస్ఎంఇల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రత్యేక యాప్‌ను లాంఛ్ చేసింది. బ్యాంకు షేరు ఇంట్రాడేలో ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి రూ.63.30 వద్ద నిలిచింది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 30:** బంగారం రేట్లు విరామం లేకుండా పెరుగుతూ పోతున్నాయి. దీంతో కనీసం కాసు బంగారం కొనుక్కోవాలనే సామాన్యుల కోరికలు ఆవిరైపోతున్నాయి. బుధవారం రిటైల్ మార్కెట్లో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.300 మేర పెరిగింది. దీంతో వివిధ నగరాల్లో మారిన ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 55,300, ముంబైలో రూ.55,000, ఢిల్లీలో రూ.55,150, కోల్‌కతాలో రూ.55,000, బెంగళూరులో రూ.55,000, కేరళలో రూ.55,000, వడోదరలో రూ.55,050, జైపూర్‌లో రూ.55,150, మధురైలో రూ.55,300, సూరత్‌లో రూ.55,050, నాసిక్‌లో రూ.55,030, వెల్లూరులో రూ.55,300గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో బుధవారం 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.330 మేర పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 60,330, ముంబైలో రూ.60,000, ఢిల్లీలో రూ.60,150, కోల్‌కతాలో రూ.60,000, బెంగళూరులో రూ.60,000, కేరళలో రూ.60,000, వడోదరలో రూ.60,050, జైపూర్‌లో రూ.60,150, మధురైలో రూ.60,330, సూరత్‌లో రూ.60,050, నాసిక్‌లో రూ.60,000, వెల్లూరులో రూ.60,300గా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం 10 గ్రాములకు 22 క్యారెట్ల పసిడి రూ.55,000గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేటు ధర రూ.60,000 వద్ద ఉంది. వెండి ధర కిలోకి రూ.500 పెరిగి ఎపి, తెలంగాణలో రూ.80,700గా రిటైల్ విక్రయ ధరలు కొనసాగుతున్నాయి.

## అగ్ర రాజ్యాలతో పోలిస్తే భారత్ భేష్: ఆర్బీఐ రిపోర్టు


**ముంబై, ఆగస్టు 30:** పలు రంగాల్లో దేశం దినదినాభివృద్ధి చెందుతోంది. 77యేళ్ల స్వతంత్ర భారతావనిలో పెను మార్పులు సంభవించాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు టెక్నాలజీ, వైద్యం, ఎలక్ట్రికల్ సహా వివిధ రంగాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. ఆయా రంగాల పనితీరుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల డేటా విడుదల చేసింది. అగ్రరాజ్యాలు పేరుగాంచిన దేశాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ఐటి, వ్యవసాయం సహా వివిధ విభాగాల్లో భారత్ ముందడుగు వేస్తోంది. ఎదురొస్తున్న అడ్డంకులను ధీటుగా ఎదుర్కొంటూ, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఆటోమొబైల్, సెమీకండక్టర్, ఫార్మా, విమానయానం, టెలికం, సోలార్ రంగాల్లో ముందంజలో ఉంది. దేశంలో సుమారు 144 కోట్ల జనాభా ఉండగా, వారిలో 120 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. 114 కోట్ల మందికి సెల్‌ఫోన్స్ ఉన్నాయి. 65 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు. ఈ విభాగాలకు సంబంధించి



గత దశాబ్దకాలంలో వచ్చిన గ్లోబలైజేషన్, కనెక్టివిటీ కారణంగా అంతర్జాతీయ విపణిలో ఇండియా ధీటుగా ముందడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర విషయాలను పరిశీలిస్తే, ఇండియాలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇదే ట్రెండ్ మరో 50 యేళ్లు కొనసాగుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది. 25యేళ్లలోపు వారు 40శాతం పైగా ఉండగా, వృద్ధులు కేవలం 7శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. ఇక యుపిఐ వినియోగదారులు 30కోట్ల మంది ఉన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ యూజర్స్ 51 కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్స్ 3.5 కోట్ల మంది ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది.

## రాబడి వనరులపై యువతకు 5 టిప్స్

**ముంబై, ఆగస్టు 30:** కాలం ఎంతో విలువైనది. సంపద సమకూర్చుకోవడంలో కాలం అన్నింటికంటే ముఖ్యమైనది. ఎందుకంటే ముందుగా పెట్టుబడులు ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అది ఎక్కువ పిల్లలు పెట్టే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. 20ల్లో ప్రారంభిస్తే రెండు నుంచి మూడు దశాబ్దాల పాటు అవి గణనీయంగా వృద్ధి చెందడానికి వీలుంటుంది. ఉద్యోగం/కెరీర్ ఆరంభించిన వెంటనే ఆచరణలో పెట్టాల్సిన ఐదు డబ్బు చిట్కాలను ఎడెల్వీస్ సూచించింది. పెట్టుబడులు ప్రారంభించడమే లక్ష్యం కావాలి కానీ, రాబడులు కాదు. అంటే ఆ పెట్టుబడి ఎంతమేర పెరుగుతుంది, ఎన్ని రెట్లు అవుతుందన్న లెక్కలకు దూరంగా ఉండాలి. ఉద్యోగం మొదలుపెట్టిన రెండేళ్ల తర్వాత పొదుపు, మదుపు ఆరంభించడాన్ని చెడ్డ ఆలోచనగా ఆమె పేర్కొన్నారు. ముందుగా ఆరంభించడం వల్ల తర్వాత కాలంలో బలమైన నిర్ణయాలు తీసుకునే ఆర్థిక స్వేచ్ఛ ఏర్పడుతుంది. ఆలస్యం చేయడం వల్ల ఆ తర్వాత తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. 20యేళ్ల ఆరంభంలో ఉన్న వారు అయినా 100 శాతం పెట్టుబడులు తీసుకెళ్లి ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయడం సరికాదు. అత్యవసరాల కోసం కొంత మొత్తాన్ని డెట్ రూపంలో ఇన్వెస్ట్ చేసుకోవాలి. ఇలా ఒకటికి మించి సాధనాలకు కేటాయింపులు చేయడాన్ని అస్సెట్ అలోకేషన్‌గా చెబుతారు. పెట్టుబడులు అనేవి సరళతరంగా ఉండాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్, మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసుకుంటూ వెళ్లాలి. ముందుగా పెట్టుబడులు ఆరంభించే వారు తమ లక్ష్యాలు, సూత్రాల గురించి పేపర్‌పై రాసుకోవాలి. ఎందులో ఇన్వెస్ట్ చేయాలి? ఎందుకు? అన్నది కూడా రాసుకోవాలి. అలాగే ఎందులో ఇన్వెస్ట్ చేయకూడదు? ఎందుకు అనే వివరాలు కూడా ఉండాలి. చెడు పనితీరు మధ్య తేడా తెలుసుకోవాలి. పొదుపు, మదుపు చేయడం ముఖ్యమే. అలాగే ఆ డబ్బుతో ఆనంధించడం కూడా అవసరమే. నచ్చిన వాటి కోసం ఖర్చు పెట్టడం అవసరమే అంటున్నారు నిపుణులు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.